ప్రజాశక్తి

Vol. 1, no. 353

(Dec. 1, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 353

(Dec. 1, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486 20 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 1-12-46 ఆదివారం [సంచిక 353

ఈ సంచికలో

రాజ్యాంగసభ వాయిదా

వెయ్యము అని నెహ్రూకు అట్లీ హామీ

బ్రిటిష్ ప్రణాళిక వ్యాఖ్యానానికి లండన్ సమావేశమట!

లండన్, నవంబరు 29

లండన్ సమావేశానికిముందు ప్రాథమిక చర్చలు జరపడంకోసం, బ్రిటిష్ ప్రధాని అట్లీ, బ్రిటిష్ రాయబారులుగా భారతదేశం వెళ్ళిన ముగ్గురు మంత్రులను నేడు సమావేశ పరచాడు. ఈ సమావేశ కార్యక్రమం వీరు ముందు నిర్ణయిస్తారు. లండన్ సమావేశం వారంకన్నా ఎక్కువ జరగదు.

పండిత నెహ్రూకు అట్లీ ఒక పెద్ద తంతి వార్త పంపాడు. బ్రిటిష్ ప్రణాళికలోని గ్రూపింగు మొదలైన సూత్రాలను వ్యాఖ్యానించడంలో ఈ సమావేశం తోడ్పడుతుందని ఆ తంతిలో అట్లీ తెలిపాడు. ఈ సంప్రతింపులు చాలరోజులు జరగవని, రాజ్యాంగ నిర్మాణసభను వాయిదావేయడం తమ ఉద్దేశం ఏ మాత్రం కాదనికూడ అట్లీ తెలియజేశాడు. ఈ తంతివెళ్ళిన తర్వాత కాంగ్రెస్ సమావేశానికి అంగీకరించింది.

బ్రిటిష్ లేబరుపార్టీ ప్రధాన కార్యదర్శి మార్గన్ ఫిలిప్సు ఇలా అన్నాడు: "భారత సమస్య పరిష్కరింపబడాలని బ్రిటిషు కార్మికులందరు కోరుతున్నారు. ఈ సమావేశం పరిష్కారానికి తోడ్పడుతుందని భావిస్తున్నాను"

భారత నాయకులు బుధవారం రాజుగారి విందులో పాల్గొంటారట!

లండన్ సమావేశంలో నెహ్రూకుసహాయపడేందుకని కృష్ణమీనన్ అమెరికానుండి లండన్‌కు వెడతాడు.

ఢిల్లీ వార్తలుకూడ అట్లీ హామీ, నెహ్రూ లండన్ ప్రయాణానికి కారణమైందని తెలుపుతున్నాయి. కాంగ్రెస్ కోరిన హామీలను అట్లీ ఇచ్చాడని ఈ వార్తలు తెలుపుతున్నవి. నెహ్రూ కొన్ని కాంగ్రెస్ నిర్ణయాలను దాటి లండన్ సమావేశంలో ఒప్పుకోడానికి వీలులేదని కాంగ్రెస్ వర్గాలలో అనుకుంటున్నారు.

గాంధీజీ సంచారం

మతసామరస్య ప్రయత్నం

చౌముహానీ, నవంబరు 29

గాంధీజీ, తూర్పుబెంగాలులో మతసామరస్యం ఏర్పడేవరకు తాను వెళ్ళనన్నాడు. ఇప్పుడిప్పుడు కొద్దికొద్దిగా కాందిశీకులు తమ స్వగ్రామాలకు వస్తున్నారు.

గాంధీజీ మూడువారాలుగా ఈ జిల్లాలో (నౌఖలీ) సంచారం చేస్తున్నాడు. ఇప్పుడు ఒంటరిగా ఉండి శాంతిస్థాపనచేయాలని నిర్ణయించుకున్న తర్వాత రామగంజ్‌కు మూడు మైళ్ళలో ఉన్న శ్రీరాంపూర్‌లో ఉండి ప్రజలలో సామరస్యానికి పనిచేస్తున్నాడు. ఆయనతోకూడ వచ్చిన వారందరు ఇలాగే ఇంక కొన్ని గ్రామాలకు వెళ్ళి ఎవరింతట వారు పని చేస్తున్నారు.

వాలంటీర్లుగా చేరండి

శరత్‌బోసు విజ్ఞప్తి

ఢక్కా, నవంబరు 29

శరచ్చంద్రబోసు ఒకసభలో ఇలా ఉపన్యసించాడు:

"రౌడీ చర్యలను అణచేందుకై, అన్ని పార్టీలవారు వాలంటీర్లుగా చేరాలి. వారు ద్వేషాలు మాని రౌడీతనాన్ని సర్వవిధాలా అరికట్టాలి. బెంగాలు వినాశంకాకుండా యువకులు ఈప్రమాదాన్ని ఎదుర్కోవాలి.

"ఎన్నాళ్ళనుండో హిందువులు ముస్లిములు బెంగాలులో ఇరుగు పొరుగున నివసిస్తున్నారు. ఇకమీదకూడా నివసించాలి. హిందూ - ముస్లిం దేశభక్తులంతా ఐక్యతతో పనిచేయాలి: అంతఃకలహాలు రాకుండా చూడాలి."

కాందిశీకుల హత్య

ఇక్కడికి అయిదు మైళ్ళలోఉన్న గ్రామానికి, కాందిశీకులు ఆరుగురు తిరిగి వెళ్ళారు. రౌడీలు వారిపై బడి ఇద్దరిని చంపివేశారు. మిగత నలుగురు తిరిగి ఇక్కడకు పారివచ్చారు. పోలీసులతోకలిసి వెళ్ళిచూడగా రక్తం మరకలున్నవిగాని, చంపబడినవారి శవాలు కనిపించలేదు.

మణిపూర్‌లో బార్డొలాయి సంచారం

ప్రజల అపూర్వ చైతన్యం

ఇంఫాల్, నవంబరు 27

అస్సాం కాంగ్రెసు ప్రధాని, బార్డొలాయి మణిపూర్ సంస్థానంలో సంచారం ముగించి ఇక్కడికి వచ్చారు. ఆయన ఇలా ఒక ప్రకటన చేశారు:

"మణిపూర్ సంస్థానంతో బ్రిటిష్ ప్రభుత్వానికి గల సంబంధం తెగిపోయినతర్వాత ఏర్పడే సమస్యలను పరిశీలించే టందుకు, ఇక్కడి ప్రజలవాంఛలను తెలుసుకొనేందుకు నేను ఇక్కడికి వచ్చాను.

"మణిపూర్ సంస్థానంలోను, బయటి ప్రాంతంలోను, ప్రజల రాజకీయ చైతన్యం ఎంతో అభివృద్ధి పొందింది. శ్రీ పురుషులు ప్రతిసమస్యను గూర్చి స్వయంగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక, సాంఘిక, నైతిక, రాజకీయ విషయాలలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నారు. స్వతంత్రంపొందిన లేదా పొందబోవు ప్రజలే యిలా చైతన్యవంతులవుతారు."

సంస్థానాధీశుడు ప్రజల విషయంలో సానుభూతి ప్రకటిస్తాడనే ఆశను బార్డొలాయి వెల్లడించాడు.

ప్రజాసమీకరణతో కటక్ కార్మికుల విజయం

కాంగ్రెసు నాయకుల విచ్ఛిన్నప్రయత్నాలు

[మా విలేఖరి]

కటక్, నవంబరు 23

సంబల్‌పూర్ (ఒరిస్సా) లో బిర్లాకంపెనీ గ్యారేజీలో పని చేస్తున్న డ్రైవర్లు క్లీనర్లు మొత్తం 60 మంది నెలపదిరోజులనుంచి సమ్మె చేస్తున్నారు.

రోజుకి 8 గంటల పని; క్లీనరుకు రూ. 30 లు, డ్రైవరుకు రు. 80 లు జీతం; కరువు భత్యం; ప్రభుత్వం ఇచ్చే సెలవులన్నీ ఇవ్వడం; ఇళ్ళ సౌకర్యాలు కోరుతూ సెప్టెంబరు 24 న వనివారి యూనియను యజమానులను కలుసుకొన్నారు. కాని యజమానులు వాని కంగీకరించక, అక్టోబరు 8 న లాకౌట్ ప్రకటించారు. జిల్లా కాంగ్రెసు కమిటీ మధ్యవర్తిత్వాన్ని సూచించింది, కార్మికులు ఒప్పుకున్నా బిర్లా ఒప్పుకోలేదు. జిల్లాకలెక్టరుకూడా చెప్పినా వినలేదు.

ఈ స్థితిలో కాంగ్రెసు మంత్రివర్గం కార్మికుల అండ నిలబడడం న్యాయం, కాని వారు పికెటింగులు, ఊరేగింపులు నిషేధిస్తూ సె. 144 ప్రకటించారు. బిర్లాకు దొంగ కూలీలను సప్లయిచేయడానికి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షురాలుమాలతిచౌధరి, మరొక కాంగ్రెస్ కార్మిక నాయకుడు బీరేన్‌సర్కార్‌గార్లు పని ప్రారంభించారు. కాంగ్రెసు కార్మిక మంత్రి కానుంగో తన డ్రైవరునే బిర్లాలకు సాయం పంపాడు.

కాని, కార్మికులు పికెటింగు ప్రారంభించారు. నవంబరు 14 వ తేదీన పోలీసులు పికెటింగుచేస్తూన్న కార్మికులను అరెస్టు చేశారు. ఆ వార్త వినగానే సంబల్‌పూర్‌లోని కాలేజీ విద్యార్థులు హర్తాళ్‌చేసి 34 మంది పికెటింగులో అరెస్టయ్యారు. పట్టణమంతా హర్తాల్ జరిగింది. ప్రజలు 5 వేలమంది కార్మికులకు సాయం ప్రకటించారు. పోలీసులు పట్టణ ప్రజలనుకూడా అరెస్టు ప్రారంభించారు. సాయంకాలానికి అరెస్టుల సంఖ్య 75 అయింది.

ఈ ప్రజాసమీకరణతో ప్రభుత్వం దిగివచ్చింది. అరెస్టుచేసిన వారందరినీ జామీను మీదవదలి, వారిమీద కేసులు వదులుకుంటూంది. బిర్లాకూడా దిగివచ్చాడు. మధ్యవర్తిత్వానికి అంగీకరించి, పనులనుంచి తొలగిస్తూఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకున్నారు. యీవేళ విజయవంతంగాముగిసింది. యజమానులు ప్రధాన కోర్కెలం కంగీకరించి, మిగతావాటిని జీతాల కమిషన్‌కి విడిచిపెట్టారు. కార్మికులు యీవేళ పనుల్లో ప్రవేశించారు.

రంగూన్ ట్రాంవే కార్మికుల సమ్మె విజయం

రంగూన్, నవంబరు 29

మూడురోజులక్రితం రంగూన్ ఎలక్ట్రిక్ ట్రాంవే కార్మికులు ప్రారంభించిన సమ్మె

18 మంది కార్మిక నాయకుల అరెస్టు

బొంబాయిప్రభుత్వనిరంకుశత్వం

జల్గాం, నవంబరు 29

లోగడ ప్యాసయిన జిల్లా పోలీసు సవరణ చట్టంక్రింద 5 గురు జల్గాం కార్మికనాయకులను, 13 ముగ్గురు అమల్నేర్ కార్మిక నాయకులను, ఈవేళ పోలీసులు అరెస్టు చేశారు.

వీరందరినీ బయటికి పంపివేయడంకోసం కోర్టులో కేసు జరుగుతుంది. ప్రస్తుతం 6 గురు అమల్నేర్ కార్మికనాయకుల్ని ఈ చట్టం ప్రకారం కోర్టులో విచారణ జరుపుతున్నారు.

★

రష్యా చైనాలకు ఇండియానుండి రోడ్లు

పెషావర్, నవంబరు 28

సరిహద్దురాష్ట్ర ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్ ఇలా రేడియో ఉపన్యాసంలో చెప్పాడు.

"సరిహద్దు రాష్ట్రంనుంచి రష్యాకు, చైనాకు సరాసరి రోడ్డువేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడున్న ఖాగన్‌లోయ రోడును ముందుకు సాగించి పై దేశాలతో సరాసరి సంబంధం ఏర్పరుస్తాము."

ఈ స్కీమును అయిదేళ్ళ ప్రణాళికలో చేర్చామని. అందుతోపాటు రాష్ట్రంలో కూడ గ్రామసీమలకు రోడ్లను వ్యాపింపజేస్తామని ఖాన్‌సాహెబ్ అన్నాడు.

బర్మాలో కమ్యూనిస్టుల ఐక్యత

చర్చలు ఫలించే సూచనలు

రంగూన్, నవంబరు 29

బర్మాలో థాన్-టూన్, థీన్-పేల నాయకత్వం క్రింద ఉన్న కమ్యూనిస్టు గ్రూపులు రెండూ ఒకటిగా పనిచేయడం కోసం కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు ఫలించే సూచన కనబడుతోంది.

ఈ ఐక్య కమ్యూనిస్టుపార్టీ ఫాసిస్టు ప్రతికూల సమితితోను, తదితరప్రజాదళాలతోను ఐక్యసంఘటనకై పాటుబడుతోంది.

'పీపుల్స్ ఏజ్' సంపాదకీయం ★

అంతర్యుద్ధ సన్నాహమా?

మీరట్ కాంగ్రెస్‌లో నాయకుల ధోరణి

కాంగ్రెసును నియంతృత్వ సంస్థగా మార్చడానికి ప్రయత్నాలు

'దెబ్బకు దెబ్బ' అంటూ సర్దార్ పటేల్ చెప్పగానే మీరట్ కాంగ్రెస్ పర్యవసానమేమిటో చెప్పాలి; మిగిలినవిన్యాసాలు పట్టి వాగాడంబరం మాత్రమే. ఇంతకన్న అత్యాహిత్యకరమైన మహోదినాలం వుండబోదు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రణాళిక చాలా నష్టకాల నిస్తుందని కమ్యూనిస్టులు మొదటినుంచీ చెప్తూ వచ్చారు. ఆ విధంగానే నేడు దేశం నాలుగుమూలలా కొట్లాటలు వ్యాపించి మన తల్లుల మానప్రాణాలకు నష్టమౌతున్నాయి. ఒక్క మీరట్ జిల్లాలోనే 50 మందికి పైగా ఈ కలహాలలో చనిపోయారు. (మహాసభలో ఏ.సి.సి. వంతు చెప్పిన మాట.) తాత్కాలిక ప్రభుత్వం లోనే పెద్ద ప్రతిష్టంభనం ఏర్పడబోతుంది. కాంగ్రెసు - లీగుల వైరుధ్యాలను ఉపయోగించుకొని వైస్రాయి మరల ముందుకువచ్చి తన ప్రాధాన్యత నిలుపుకోడానికి చూస్తున్నారు. తాత్కాలిక ప్రభుత్వం లోంచి రెండు మార్లు రాజీనామా పెట్టే పర్యంతం వచ్చిందని పండిట్ నెహ్రూ బహిరంగంగా చెప్పారు. "ప్రభుత్వ వరవకాలను వైస్రాయి ఒక్కొక్కటే ఉపసంహరిస్తున్నా"డని చెప్పారు.

ప్రజాపోరాటాలను బ్రిటిష్ సామ్రాజ్యవాదులమీదికి త్రిప్పవలసిన లేక, అంతరంగిక ప్రతిష్టంభనను తీవ్రతరం చేసుకోవటమా అనేవే మీరటు కాంగ్రెసు ముందున్న సమస్యలు.

ఈ సమయంలో రాజ్యాంగసభను బహిష్కరిస్తామనే ప్రకటనతో జిన్నా సవాలుచేశారు. వెంటనే సర్దార్ పటేల్ నాయకత్వాన కాంగ్రెసులోవున్న మితవాదులు, హిందూ మతోన్మాదులు రంకెలువేశారు.

దేశాన్ని నేడు ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని గుర్తించకపోతే మహాపరాధం చేసినవారు అవుతాం. దేశం లాహోరు చేపెంపాదాల ముందు అంతర్యుద్ధానికి మొగ్గివుంది. "ఈనాడు మనయుద్ధం బ్రిటిష్ ప్రభుత్వంతో కాదు. మన వాళ్ళతోనే మనం యుద్ధం చెయ్యాలి." (అసోసియేటెడ్ ప్రెస్ వార్త, నవంబరు 22) ఈమాటలు ఎవరో అన్నవి కావు. స్వయంగా సర్దార్ పటేల్ చెప్పారు.

లార్డువేవెల మరల బ్రిటిషుమంత్రివర్గం నుంచి సలహాలకోసం ఎదురుచూస్తున్నాడు; నాయకులు మరల ఇంకోమారు ఒకరిపై నొకరు నిప్పులు కుమ్మరించుకుంటారు. మరల బ్రిటిష్ ప్రభుత్వం ఇంకో తీర్పునిస్తుంది. మళ్ళా కలహాలు చెలరేగుతాయి. బ్రిటిష్ ప్రణాళిక ఇవ్వటంలో పుష్కలం నర్తనా ఇదే. ఫలితంగా మన ప్రజలు యమబాధ ననుభవిస్తారు.

"బ్రిటిష్‌వాళ్ళు పోవడానికి సిద్ధమే. మన నుంచి ఒకరినొకరు చంపుకోవద్దు"—అనే మితవాద రాజకీయాలకు ఇదిఫలితం. కాని, మతకలహాలను వుపయోగించుకొని బ్రిటిష్‌వాళ్ళు చిరస్థాయిగా వుండడానికి ఇది తోడ్పడింది. పైగా, భారతీయులు పేచీలు పడకుండా కాపాడవున్న తలన్టుల మాదిరిగా వారు నటిస్తున్నారు.

సర్దార్ పటేల్ ఉపన్యాసానికి జాతీయ ముస్లిములు చాలా కలతచెందారు. ఆయన మతావేశ ధోరణిని వారెవిస్పష్టంగా గుర్తించగలిగారు. మతావేశ విధానాన్ని అవలంబిస్తే "కాంగ్రెసు నిర్వీర్యం అయిపోతుంద"ని మౌలానా ఆజాద్ హెచ్చరించారేగాని, హిందూ - ముస్లిం ఐక్యతకు ఆయన స్పష్టమైనవిధానం ఇవ్వలేక పోయారు. జాతీయ ముస్లిములు చాలానిరుత్సాహం చెందారు; ముస్లిమేతర నాయకులలో ఒక్కరూ పటేల్ విధానాన్ని ఖండించలేదు. లీగు, ముస్లిములు ఒక్కటేననే దృష్టితో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ అతివాదులు మితవాదవిధానం బ్రిటిష్‌వాళ్ళకే లాభిస్తుందని గుర్తించారు. దీనికి కారణం బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించడమేనని కూడా గుర్తించారు. కాని, పటిష్టమైన ప్రత్యామ్నాయ, ఆచరణ యోగ్యమైన మార్గం చూపించలేకపోయారు. లీగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బంటులనే మితవాదుల సిద్ధాంతాన్ని అనుసరించడమే దీనికి కారణం. జాతీయముస్లిములు దేశభక్తికంటే నిస్సహాయులౌతున్నారు. కాంగ్రెసులోని అతివాదులు నిశితంగా విమర్శిస్తున్నారు. ఈ యుద్ధభావనని కాంగ్రెసులో బలపడుతున్న రాజీ ధోరణినీ, మతావేశ ధోరణినీ ఎదుర్కోవాలి. రాజకీయ ప్రతిష్టంభన అంతకంతకీ మీరిపోతున్న ఈ రోజుల్లో మీరట్‌లో తీర్మానాలు చేశారుకదాయని నిరుత్సాహపడరాదు. ఈరోజుల్లో తీర్మానాలు అంతిమ నిర్ణయాలు కాజాలవు.

మహావేషిన సంస్థానాల విషయంలో కూడా మితవాద నాయకుల దివాలాకోరుతనం స్పష్టపడిపోయింది. బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళిపోతున్నారనీ, వారితోపాటు సార్వభౌమాధికారాలు అంతరిస్తాయనీ, అప్పుడు సంస్థానాధీశులు కాంగ్రెసుతో రాజీ చేసుకుంటారనీ పాపం మితవాదుల ఆశ. ఇది పచ్చిభ్రమ అని తేలిపోయింది.

సంస్థానాధీశులు రాజకీయాల మాట వింటున్నారేగానీ, కాంగ్రెస్‌వారి సలహాను ఖాతరు చేయడంలేదు. వారు ప్రవేశపెడుతున్న 'సంస్కరణ'లు బ్రిటిషువాళ్ళు భారతీయులకిచ్చిన స్వాతంత్ర్యంమాదిరిగానే వట్టి బూటకం.

మీరట్ కాంగ్రెసులో సంస్థానాధీశుల నిరంకుశత్వాన్ని ఖండించారు. వెనుకవేపు నుండి బ్రిటిషువాళ్ళు ఆడుతున్న నాటకాన్ని గుర్తించారు. సంస్థాన ప్రజలకు సానుభూతి చూపారు. ఆలస్యంగానైనా ఈ విషయాలను గుర్తించారు. కాని, ఆ విషయంలో తమ మీదనున్న బాధ్యతను వారు గుర్తించలేదు.

మీరటు కాంగ్రెసు సమావేశం కాబోయే ముందు బ్రిటిషు ఐంట్లలో మేటి, నైజాము మార్షల్‌లా ప్రకటించారు. అందుకు కొద్ది కాలంముందే తిరువాంకూరులోకూడా అదే దారి తొక్కారు. మితవాద నాయకులు అడ్డుగట్లువేస్తూనేవున్నా, సంస్థాన ప్రజాఉద్యమం తిరిగి తిరిగి తలయెత్తుతూంది. వారి ఉద్యమం తీవ్రమయి తన కాళ్ళమీద తాను నిలబడుతూంది. సంస్థాన ప్రజలకు సానుభూతిచూపే తీర్మానంతో మార్షల్‌లా ప్రసక్తే లేదు. వారి ఉద్యమాలకు సహాయం చెయ్యాలని అతివాదులు తెచ్చిన తీర్మానాన్ని పండిట్ నెహ్రూయే గెంటివేశారు. ఈ విషయంలో కాంగ్రెసు తన్ను కానట్లుగానే వూహిస్తుంది. సంస్థానాధీశులు ఇంతవన్న ఏంకావాలి? ఈలోపుగా ప్రజల్ని రానివేసి, రాజ్యాంగ సభలో నాయకులలో భేదం అదేబందుకు తయారు కావడానికి వచ్చినంత వ్యవధి దొరికింది.

"రక్తానికి రక్తం కళ్ళనూస్తాం", హిందూ ముస్లిముల మధ్య పర్షన, న్యాయం తప్ప వద్దని బ్రిటిష్‌వాళ్ళకు ప్రార్థన: ఇదీ కాంగ్రెస్ మితవాదుల రాజనీతి విధానం. పోలీసుల, సైన్యం సహాయంతో సంస్థానాధీశులు ప్రజలను కాల్చి చంపుతూంటే, గ్రామాలు తగులబెడుతూంటే, స్త్రీలను చెరుస్తూంటే శాంతం వహించమని ప్రజలకు ఉపదేశాలు చేస్తున్నారు. ఈ విధానం వలన ప్రజలలో వచులటి పోతుందని వారు ఎరుగుదురు. కాని, సంస్థానప్రజల ప్రేమకోర్టీ తమ నాయకత్వానికి అప్పుడే ప్రమాదంకలిగిందనీ వారికి తెలుసును. అందుచేత ముందు జాగ్రత్తతో నియంతృత్వవాదాలేవుకు కాంగ్రెసును లాగివేసే వేట్లుగా నిబంధనావళిలో మార్పులు చేశారు. ఇంక ప్రజాస్వామ్యం వుండదు. ఎలక్టోరల్ కాలేజీలకు కాంగ్రెస్ సేవకులను (నాయకులు అంగీకరించినవారినే) మాత్రమే ఎన్నుకోవలసి యుంటుంది. కాంగ్రెస్ మహాసభలింక జరగవు. ఏటాకోమారు ఎన్నికలుండవు. తీవిరంగా తమ నాయకత్వానికి ప్రమాదం రాకుండా కాచుకుంటారు. కాంగ్రెసు ప్రజాసామాన్యం నోరు నొక్కివేస్తారు. కాంగ్రెసు తమ జేబుసంస్థగా మార్చివేస్తారు. రాజీవిధానం, విధ్వంస విధానం కొనసాగ గలగాలంటే నియంతృత్వ విధానంలో నడిపించదగే సంస్థయే కావలసి వుంటుంది. మితవాదుల రాజకీయాలకు, నియంతృత్వానికి అంత సన్నిహిత సంబంధం వుంది.

కాంగ్రెసులోని అతివాదులు సంశయాలు విడిచి, ధైర్యంగా వ్యవహరించాలి. పోరాటాలను గురించి గాలికబుర్లు చెప్పడంగాక పోరాటాలను బలపరచాలి. లీగును బద్ధశత్రువుగా చూడటం మాని, లీగులోని అతివాదులతో సన్నిహితం ఏర్పరచుకోవాలి. కమ్యూనిస్టు వ్యతిరేకతను కట్టిపెట్టాలి. విప్లవ పదజాలాన్ని ఉపసంహరించటంతో తృప్తిపడక, కమ్యూనిస్టులతో కలిసి హిందూ-ముస్లిం కొట్లాటలను నిలిపివేయాలి. ప్రజాపోరాటాలను బలపరచాలి. బ్రిటిష్ ప్రణాళికను ఖండించాలి. భారతదేశంలోని హిందూ-ముస్లిం ప్రజలందరకు స్వాతంత్ర్యం, సమానత్వం, అభివృద్ధి సాధించేబందుకై బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై పోరాటం సాగించాలని ఎలుగెత్తి చాటాలి.

మతకలహాల పేరుతో ప్రజాపోరాటానికి స్వస్తి

హైద్రాబాద్ కాంగ్రెసు నాయకుల రాజీపంథా

(మా రాజకీయ విలేఖరి)

మీర్జా ఇస్మాయిలు, స్వామిరామానందతీర్థ (స్టేటు కాంగ్రెస్ అధ్యక్షులు), మరి కొంతమంది మితవాద కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ హైకమాండుతో రాజీ సంభాషణలు జరపటానికి నవంబరు మొదటి వారంలో ఢిల్లీకి పోయారు.

మీర్జా ఇస్మాయిలు, నెహ్రూ, ద్వారకనాథ ప్రసాద్‌తో మాట్లాడారు. ఇస్మాయిలు ముందు నెహ్రూ ఈక్రింది ప్రతిపాదనలు పెట్టారు.

(1) ప్రస్తుతసంస్కరణలను రద్దుచేయాలి.

(2) బాధ్యతాయుత ప్రభుత్వం రావాలి ఆశయంగా గుర్తించి, కొత్త సంస్కరణలను తయారు చేయుటకు నిపుణుల కమిటీని వేయాలి.

(3) సంపూర్ణ పౌరసత్వ హక్కులు స్థాపించాలి.

(4) రాజకీయ పక్షాల పైనున్న నిషేధాలను రద్దుచేయాలి.

ఈ సూచనలను ఒప్పుకొన్నచో స్టేటు కాంగ్రెసు రాజీ చేసుకొంటుందని నెహ్రూ మీర్జా యిస్మాయిలుతో చెప్పారు. ఇంతకు ముందు బాధ్యతాయుత ప్రభుత్వం రావాలి అన్న ఆశయంగానైనా గుర్తించాలనేది వదులుకోటానికి గూడ కాంగ్రెసు నాయకులు సిద్ధపడ్డారు. కాని హైదరాబాదు స్టేటు కాంగ్రెస్ ప్రజలలో వచ్చిన తీవ్ర వ్యతిరేకతవల్ల ఇది మార్చుకోవలసి వచ్చింది.

కాని మీర్జా యిస్మాయిలు ఈ సూచనలను అంగీకరించలేదు. ఇందులకు అతను చెప్పిన కారణాలివి: "ఇత్తెహాదుల్ ముస్లిమీన్ వారి అభివృద్ధి నిరోధక సంస్థ. ప్రతి పనికి అటంకంగా తయారయినది. కనుక ఈ పరిస్థితులను చక్కబెట్టుటకు నాకు కొంత వ్యవధి కావాలి. కనుక స్టేటుకాంగ్రెసు పోరాటం ఆపివేసి ప్రస్తుత సంస్కరణలలో పాల్గొన్నచో ఆర్నెల్లకు కొత్త సంస్కరణలను ప్రవేశపెట్టుతాను. ఇందులకు కాంగ్రెస్ నాయకులు నాతో సహకారం చేయాలి."

మీర్జా యిస్మాయిలు ఒకవైపు కాంగ్రెసు అనుకూలుడుగా నటిస్తూ, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌ని అడ్డం పెట్టుకొని మోసం చేయ చూపించాడు. ప్రస్తుతం తన సామ్రాజ్యవాద ఉచ్చులోనికి స్టేటు కాంగ్రెసును లాగాలని చూచాడు.

మితవాదులైన కె. ఎస్. వైద్య, మందుముల నరసింగరావు మొదలగువారు దీన్ని గూడ ఒప్పుకొని, సంస్కరణలలో ప్రవేశించుటకు సిద్ధపడ్డారు.

కాని ఇట్టిరాజీని స్టేటు కాంగ్రెస్ ప్రజలెవరూ అంగీకరించే పరిస్థితులు లేవు. తీవ్ర వ్యతిరేకత ఏర్పడే అవకాశం వుంది. కనుక స్వామీ రామానందతీర్థ మొదలగు జాతీయ వాదులు దీన్ని అంగీకరించలేదు. కాని, వీరు పోరాటానికి కూడా వ్యతిరేకులే.

స్టేటు కాంగ్రెసులో అతివాదుల తరపున గోవిందదాస్ పోరాటం ప్రారంభించాలని వాదించారు. కాని, జవహర్‌లాల్ నెహ్రూ దీన్ని పూర్తిగా వ్యతిరేకించారు. మొదట మతకలహాల సాకు చెప్పారు. కాని, అతివాదులను ఒప్పించలేక పోయారు. తర్వాత 3 నెలలలో పోరాటం వస్తుంది. అది హైదరాబాదులోనే ప్రారంభంకావచ్చు. అందుకు మీ శక్తినంతా కేంద్రీకరించి తయారవమన్నారు. వేరెవిధాతో అనేక విషయాల మీద తీవ్రసంఘర్షణలు వస్తున్నవని, తాము రాజీనామా పెట్టి పోరాటం తీసుకురావచ్చునని గూడా చెప్పారు.

మీర్జా యిస్మాయిలుకోర్కె నెరవేరింది

ఈవిధంగా 3 నెలల తర్వాత పోరాటం ఆశచూపి ప్రస్తుతం ఏమీచేయకుండా కూర్చోమని చెప్పారు.

చివరకు ఏదోవిధంగా మీర్జాయిస్మాయిలు కోరిక నెరవేరింది. సంస్కరణలలో ప్రవేశించక పోయినా స్టేటుకాంగ్రెసు ఏమీ చేయకుండా ఊరుకుంటుంది. ఈలోపల హైద్రాబాదు ప్రజాఉద్యమానికి ప్రధాన ఆధారమైన ఆంధ్రమహాసభను, (మిగతా 3వ పేజీలో)

ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను అణచడానికే తెలంగాణాలో మిలిటరీచే దురంతాలు చేయిస్తున్నారు

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానంద తీర్థ ప్రకటన

హైదరాబాద్, నవంబరు 28

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానందతీర్థ సూర్యాపేట తాలూకాలో సంచారంచేసివచ్చి ఈదిగువ ప్రకటనను పత్రికలకుయిచ్చారు.

"ఒక పెద్ద మిలిటరీ దండు సూర్యాపేటకు వచ్చిందనీ, వారు గ్రామాలలోని రైతులపైనికి కాల్పులు జరిపి హింసించడం వందలకొలది రైతులను అరెస్టు చేయడం మొదలైన దారుణాలు చేస్తున్నారని విని, స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్ళి చూచిరావాలని నిశ్చయించుకున్నాను. 23 వ తేదీని హైదరాబాదు విడిచివెళ్ళాను. నైజాం ఆంధ్ర కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు జమలాపురం కేశవరావు, కార్యదర్శి భాస్కరరావు, నల్లగొండజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు వెంకటరామారావుగార్లుకూడా నాతోవచ్చారు.

1500 సైనికులు

"సూర్యాపేట పట్టణ సమీపంలో పెద్ద మిలిటరీ క్యాంపుకవబడింది. దానిలో 1500 సైనికులున్నారని తెలిసింది. వీరికితోడు మరి కొన్ని వందమందిరిజర్వుపోలీసులుకూడా అక్కడవున్నారు. మిలిటరీ లారీలు జోరుగాతిరుగుతున్నాయి. మర్నాడు ఉదయమే జిల్లాపోలీసు సూపరెంటు, సబ్ కలెక్టరు, మునసబు వీరంతా మిలిటరీలారీ తీసుకొని గ్రామాలమీదికి వెళ్ళినట్లు తెలిసింది. ఆ సాయంకాలానికి కొన్నిలారీలనిండా అరెస్టు చేయబడిన రైతులను సూర్యాపేటకు తీసుకొచ్చారు.

సర్కిల్‌ను శిక్షించాలి

"24 వ తేదీ మధ్యాహ్నంనేనుబాలేముల గ్రామానికివెళ్ళాను. ఆగ్రామ జనాభా 1800. మాకారు గ్రామంలోకి వెళ్ళగానే గ్రామస్థులు మిలిటరీకారు అని భావించారు. మొదటువారు మాతో అన్నివిషయాలు చెప్పడానికిజంకారు. కాని తరువాతనిర్భయంగా జరిగినసంగతులన్నీ చెప్పారు.

"నేను తెలుసుకున్న విషయాలనుబట్టి ఆ గ్రామంలో (25-10-46 తేదీని) సర్కిల్ ఇన్‌స్పెక్టరు రివాల్వరు కాల్చవలసిన ఆగత్యం నాకేమీ కనుపించలేదు. ఆనాడు సర్కిల్‌పై తిరుగుబాటు చేయాలని ఎక్కువమంది ప్రజలెవరూ అక్కడ గుమిగూడలేదు. 6 గురు రైతులు మాత్రమే ఆయన ముందు వున్నారు. సర్కిల్‌కు ప్రాణాపాయం ఏమీరాలేదు. ఆత్మరక్షణకేపతుకాల్పులవలసిన అవసరంలేదు. కాల్పులకు ముందుకూడా ఆ గ్రామస్థులను తొలగిపొమ్మని హెచ్చరిక అయినా చేయలేదు. ఆ గ్రామంలో నలుగురుకంటె ఎక్కువమంది ఒక్క చోటవుండకూడదనే నిషేధాజ్ఞకూడా ఏమీలేదు. ఒకచిన్న పోలీసు అధికారి ఇష్టంవచ్చినట్లు ప్రవర్తించడంవల్ల ఇరువురు నిరపరాధులైన రైతుల ప్రాణాలు హరింపబడ్డాయి. ఈ కాల్పులపై నిష్పాక్షికమైన బహిరంగ విచారణ జరగాలని నేను కోరుతున్నాను.

సర్కిల్ చేసిన తుపాకి కాల్పులు యే మాత్రం సమర్థించదగినవికావు. ఇరువురి ప్రాణాలు తీసిన ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరును కోర్టులో విచారించి శిక్షించాలి. చంపివేయబడిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి.

పాతసూర్యాపేట దుండగాలు

"తరువాత మేము పాతసూర్యాపేట గ్రామానికి వెళ్ళాము. నాకు ఒక ఇంట్లో హృదయవిదారకమైన ఏడుపులు వినిపించాయి. నేను మెల్లగా ఆ యింట్లోకి వెళ్ళాను. ఈ నెల 15 వ తేదీని కాల్చి చంపివేయబడిన ఒక రైతు భార్యదే ఆ ఆర్తనాదం. ఆ గ్రామంలో 170 మందిని మిలిటరీవాళ్ళు అరెస్టుచేసి తీసుకుపోయారు. దొరికిన గ్రామస్థుల నందరినీ లాఠీలతో బాదమోదారు. చాలమంది స్త్రీ, పురుషుల శరీరాలపై గాయాలను నేను చూచాను. మొదట మిలిటరీ ఆ గ్రామాన్నంతటినీ చుట్టుముట్టింది. మరికొందరు సైనికులు ప్రజలనందరినీచుట్టుముట్టిహింసించారు. అప్రజలునాతో చెప్పిన వివరాలన్నీ నేను త్వరలోనే పత్రికలకు ఇస్తాను.

"ఆ గ్రామంలో కొందరు కమ్యూనిస్టులు రహస్యంగా దాగివున్నారనే కారణంతోనే మిలిటరీ ఆ చర్యలన్నీ చేసిందని వంకలు చెప్పబడుతున్నాయి. ఈ సందర్భంలో నేనొక్కమాట చెబుతాను. గడచిన కొలది సంవత్సరాలనుంచి, కమ్యూనిస్టులు ఆ ప్రజలతో కలసివున్నారు. ప్రజల సమస్యలను తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆ విధంగా ప్రజలలో చైతన్యం ఆత్మవిశ్వాసం కలిగించారు. లెవీవసూళ్ళు మొదలయిన పనులలో ప్రభుత్వ అధికార్ల జులుం, రైతుల కోర్కెలను తీర్చకపోవడం, వారికే విధమైన సహాయం లేకపోవడం, ఇవన్నీ రైతులలో ప్రభుత్వం ఏమిచేయదనే నిరాశను కలిగించాయి. ఒక్క గ్రామంలో మిలిటరీవెళ్ళి 170 మంది రైతులను అరెస్టు చేయవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు బోధపడటంలేదు. ఎవరైనా ఒక కమ్యూనిస్టును పట్టుకోదలిస్తే, ఎక్కడ వున్నాడో తెలుసుకుని అరెస్టుచేసుకోవచ్చు. అంతేగాని ఆపేరుతో గ్రామాన్నంతటినీ భీభత్సంచేయడం మిలిటరీ రాజ్యంకాక మరేమీకాదు. మిలిటరీ కృతిమించి దారుణాలుచేసింది. ఈచర్యలన్నీ ప్రజలను భీతావహులనుచేసి స్వాతంత్ర్యేచ్ఛను అణచివేయడానికితప్ప మరెందుకూకాదని నిస్సందేహంగా చెబుతాను.

"మరికొన్ని గ్రామాలనుకూడాచూచాను. అక్కడకూడ ప్రజలు భయభ్రాంతులుగానే వున్నారు. ఇంత పెద్దపెట్టున గ్రామాలు గ్రామాలను రాక్షస చర్యలతో భయపెట్టడం ఎందుకో నాకు అర్థమవడంలేదు.

నిరంకుశాధికార్లు

"ఈ పరిస్థితిని, నిరంకుశ ప్రభుత్వోద్యోగులు ఎలా ఉపయోగించుకొంటున్నారో నాకు ప్రజలు చెప్పారు. తాము సేరాజకీయ పార్టీలోను చేరమని క్షమాపణపత్రాలు వ్రాసివ్వమని ప్రజలను ఒత్తిడి చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో దేశముఖులు కూడ రైతులను సూర్యాపేటకుపోయి తాసిల్దారుకు క్షమాపణ పత్రాలు వ్రాసిఇవ్వమని నిర్బంధిస్తున్నారు.

"నేను చాలమంది ప్రజలతో సమిష్టిగాను ఏకాంతంగానుకూడా సంభాషించాను. వారు చెప్పేవాటిలో అసత్యం వుందని అనుకోడానికి నాకేమీ కారణం కనబడలేదు. ప్రభుత్వం వారి తాబేదారులు ప్రజలను అనేకహింసలకు పెట్టుతూ వచ్చారు. ప్రొక్యూరుమెంటు పేరుచెప్పి పండినదంతా లాగి వారి కడుపులు మాడ్చారు. ఎంతోకాలం ఇవన్నీ సహించి, ప్రజలు నేడు ధైర్యంగా ఎదురు తిరిగి నిలబడుతున్నారు.

మిలిటరీ చర్యలను ఆపాలి

"ప్రభుత్వం ఈ మిలిటరీ చర్యల్ని వెంటనే ఆపి పరిస్థితులను చక్కబరచాలని కోరుతున్నాను. లేకుంటే పరిస్థితులు విషమిస్తాయి. ఇంకా ఎక్కువ చిక్కులు వస్తాయి. తాత్కాలికంగా ప్రజలను అణచగలుగుతున్నామని సంతోషిస్తే సంతోషించవచ్చు. కాని ఇది ఎంతమాత్రం వివేకం కాదు.

పత్రికల అభూత కల్పనలు

"హైదరాబాద్‌లో కొన్ని పత్రికలు పట్టి అభూత కల్పనలను ప్రకటిస్తున్నాయి. గ్రామస్థులే పోలీసులమీద ఎదురుదాడులు చేశారనీ, గ్రామాలలోకి మిలిటరీ కార్లు రాకుండా కందకాలు (గోతులు) త్రవ్వారనీ ఏవేవో వ్రాశాయి. కాని నాకు అలాంటివేవీ ఆ గ్రామాల్లో కనబడలేదు.

కాంగ్రెసువాదులకు హెచ్చరిక

"స్థానిక స్టేట్ కాంగ్రెసువాదులకు కూడా నేను కొన్ని ముక్కలు చెప్పదలచాను. మీమాటలు గ్రామాల్లో ఎక్కడా వినిపించడంలేదు. మీరు ప్రజల మధ్యకువెళ్ళి పని చేయాలి. వారి కష్టాలు తొలగించడానికి పాటుపడాలి. తెలంగాణా రైతు రక్షింపబడాలి. అతడన్నివైపులా దోచుకోబడుతున్నాడు. కాని, నేడు చైతన్యవంతుడై తలఎత్తుతున్నాడు. మనం వానికి చేయూతనివ్వాలి.

"కొందరు జాగీరుదార్లు, జమీందార్లు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు. ఇదితగదు. రైతుల్ని కష్టాలు అనేకంగా వున్నాయి. వాటిని తొలగించడం స్టేటు కాంగ్రెసు వాదుల కర్తవ్యం."

(2వపేజీతరువాయి) కార్మిక-విద్యార్థి ఉద్యమాలను కమ్యూనిస్టుపార్టీని అణచివేయవచ్చు. అతివాదకాంగ్రెస్ వాదులపైగూడ దాడిచేసి స్టేటుకాంగ్రెసును బలహీన పర్చవచ్చును. 3 నెలలకి ఇట్లు పోరాటశక్తులు బలహీనపడి, ఏమీచేయలేకపోతవి. కాంగ్రెస్‌హైకమాండు 3 నెలల తర్వాత పోరాటం చేయాలని పట్టుపట్టదనే సంగతి మీర్జాఇస్మాయిలుకు తెలుసు.

మితవాదుల ద్రోహచర్యలు

కాని ఈపరిస్థితులు మితవాదులైన వైద్యా, నరసింగరావు మొదలగు వారికి తృప్తినివ్వలేదు. సంస్కరణలలో పాల్గొని, కొన్ని మంత్రిపదవులు సంపాదించాలనే వీరి కోరిక భగ్నమవుతున్నది.

అందుచే ఎట్లాగయినా సంస్కరణలలో పాల్గొనునట్లు స్టేటు కాంగ్రెసు విధానాన్ని మార్పించటానికి ప్రయత్నం ప్రారంభించారు.

ఢిల్లీనుంచి తిరిగిరాగానే ఎన్నికలను వాయిదావేయాలని తీవ్రప్రయత్నాలు చేశారు. అట్లు వాయిదావేస్తే ఈ లోపల వర్కింగు కమిటీపై ఒత్తిడితెచ్చి, సంస్కరణలలో నేను సూచించే కొద్దిమార్పులతో పాల్గొనేట్లు చేయాలని వీరి ప్లాను. అది అంగీకరించకపోతే స్టేటుకాంగ్రెస్ స్థాయి సంఘాన్ని సమావేశపరచి, దానిలో తమ పాలసీని అంగీకరింపజేయాలని, అతివాదుల బలాన్ని తగ్గించుటకై, వారిని అరెస్టుచేయుట ద్వారా వ్యతిరేకులను మైనారిటీగా చేయవచ్చుననే ద్రోహచర్యకుగూడ దిగజారారు. నల్లగొండజిల్లాలో ప్రభుత్వ అనుకూలురుగా పనిచేస్తున్న ఈ మితవాదులు తమతోడి కాంగ్రెసువాదులపై ఈ ద్రోహచర్యకు పూనుకొనుటలో ఆశ్చర్యంలేదు.

సామ్రాజ్యవాదులకు స్వేచ్ఛ

మితవాదుల ప్లాను నెగ్గదనీ, అతివాదులను అరెస్టుచేసినా, స్టేటు కాంగ్రెసును ఎన్నికలలో పాల్గొనునట్లుచేయుట కష్టమనీ మీర్జా యిస్మాయిల్‌కు తెలుసు. అందుచే ఎన్నికలు వాయిదా వేయలేదు. డిశంబరు 3 వ వారంలో ఎన్నికలు జరుగనున్నవి.

స్టేటు కాంగ్రెస్‌పట్టుకు మాట్లాడకుండా కూర్చున్నది. మీర్జా యిస్మాయిలు పోరాటశక్తులపై మిలిటరీదాడి చేస్తున్నాడు. ప్రజా ఉద్యమ ప్రధాన శక్తిని అణచివేయ పూనుకున్నారు.

సామ్రాజ్యవాదుల బంట్లయిన ఇస్మాయిల్ గ్రిగ్సన్‌ల కోరిక, నైజాం తాత్కాలికంగా కోరిక ఫలించాయి.

హైద్రాబాద్‌లో 1500 విద్యార్థుల సమ్మె

19-11-46 హైద్రాబాదు ఉస్మానియా యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులు సమ్మె చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఇతర తరగతుల విద్యార్థులకు మాదిరిగా ఉదయం 8.30 నుంచి 12.30 వరకు మాత్రమే కాలేజీ ఉండాలనీ, ఇప్పుడున్న 10.30-4.10 టైము వీలుగాలేదని కోరారు. ఈ మార్పును చేయ అధికారులు నిరాకరించారు. దీనిపై, ఇంటర్ విద్యార్థులు సమ్మె చేశారు. తక్కిన తరగతి విద్యార్థులు పూర్తి సానుభూతి తెలిపారు.

ఈ ఐక్యతను భగ్నం చేయడానికి, యూనివర్సిటీ అధికారులు, ఇతర తరగతి విద్యార్థులకున్న సౌకర్యము కూడ రద్దుచేసి అందరికీ 10-30 నుంచి 4-10 గా కాలేజీ టైమును మార్చివేశారు.

ఈ అక్రమాన్ని చూచి, ఇంతవరకు సమ్మెలో చేరని విద్యార్థులుకూడా సమ్మెలో చేరారు. ఉన్న 1500 మందిలో ఒక్కడుకూడా కాలేజీకి వెళ్ళలేదు.

21-11-46 న విద్యార్థులుసభ జరిపి, తమ కోర్కెను వెంటనే అంగీకరించవలసినదిగా అధికారులకు మెమోరాండం పంపారు. ఈ ఐక్యతనుచూచి అధికారులు వెంటనేదిగి వచ్చారు. ఇంటర్ విద్యార్థుల కోర్కెను ఆలోచిస్తామని తక్కినవారికి మునుపటివలె 8-30 నుంచి 12-30 వరకు కాలేజీ ఉంటుందని తెలియపర్చారు.

శనివారం 23-11-46 విద్యార్థులు తిరిగి కాలేజీకి వెళ్ళారు. ఇంటర్ విద్యార్థుల కోర్కెను త్వరలో నివారించకపోతే మరల సమ్మె పరిస్థితులు ఏర్పడతాయి.

భూమిశిస్తుకు ఆదాయాన్నే ప్రాతిపదికగా తీసుకోవాలి

రు 500 లకు తక్కువ ఆదాయమిచ్చే భూమిపై పన్నుండరాదు

మాదల వీరభద్రరావు

"రెవిన్యూ విధానాన్ని సంస్కరించుట, పన్నుల భారమును తగ్గించుట, లాభమివ్వని భూములపై పన్నులు అసలే రద్దుచేయుట మున్నగు కార్యములు చేయుటకు కాంగ్రెస్ ప్రతినిధులు పూనుకుంటారు"

(1937 కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక)

"భూమి శిస్తు వసూలు పద్ధతులను సంస్కరించవలెను. చిన్న చిన్న రైతులు యిచ్చు భూమి శిస్తును కౌలు మొత్తమును తగ్గించియు, ఒకటి రెండు ఎకరముల వారికి న్యాయముగ, ఉచితమై నంతవరకు, అసలు లేకుండ చేసియు, యిట్టి తగ్గింపువలన నష్టమును ఎస్టేటు దార్ల భూములపైవచ్చు వీశిరాదాయములమీద హెచ్చుతెచ్చు నమున:ంచి పన్నులు పుచ్చుకొనుట మూలంగా కృషీవలులపన్నుల భారాన్నితగ్గించవలయును"

(కరాచీ కాంగ్రెస్ ప్రాథమిక హక్కులు)

మన దేశంలో పన్నుల పద్ధతులు మరె చ్చటాలేదు. పాలుకు 1500 రూపాయలకు పైబడ్డ ఆదాయం 'యిన్‌కం టాక్సు' వేస్తున్నారు. అమ్మకంపన్ను కూడ సాలుకు 10 వేల రూపాయల వ్యాపారం చేస్తేనే వసూలు చేస్తున్నారు. కాని, వ్యవసాయంమీదమాత్రం నెట్టు వున్నా రైతుపై శిస్తు విధిస్తున్నారు. వందల కొలది ఎకరాలున్న భూస్వాములకు యీ ప్రకారమే శిస్తు. 1925 పన్నుల విచారణ కమిటీ రిపోర్టునుబట్టి నూటికి 29 వంతుల పన్ను వేస్తున్నట్లు చెప్పబడుచున్నది.

రీసెటిల్‌మెంటులో యింకా ఎక్కువ చేశారు. భూమి మీద తరంవారీ శిస్తు ఒకటి. రెండవది స్థానిక సంస్థలపన్ను 1354, 55, 56 ఫసలీల్లో యీ సెస్సు రూపాయికి 0–1–6 వుండేది. దీన్ని 1356 ఫసలీకి 0–2–0 చేశారు. మూడవది విద్యా సెస్సు ఇదివరలో 1939 వరకు రూపాయకు 0–0–4 వుండేది. 1946 లో 0–1–1 చేశారు దీనిని 1947 లో 2 దమ్మిడీలు హెచ్చించి మొత్తం 0–1–3 వసూలు చేయుచున్నారు. ఈ విధంగా 6 అణాల భూమి తరమునుబట్టి విధించే పన్ను గాక 1–0–0 కి 0–3–3 హెచ్చుచేశారు. తహశీల్లు చెల్లించటానికి పంట కళ్ళాల్లోనే పైరును అమ్ముతూ, ముందుగా అట్టేకిస్తూ రైతుకుటుంబాలెన్నో నానాటఽ లోటుపడుతున్నై. రైతులనుండి రు 8, 87 51,000 భూమి శిస్తు వసూలుచేస్తూ జమీందార్లనుండి 97 లక్షల 54 వేల రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారు. సాధారణంగా పేదరైతులే హెచ్చు భారాన్ని వహిస్తున్నారు 1941 ల్యాండు రెవిన్యూ సెటిల్‌మెంటు ప్రకారం 5 ఎకరాల లోపు రైతులే 124 లక్షల శిస్తు కడుతున్నారు అందుచే భూమిశిస్తును వెంటనే పునర్నిర్మాణం చేయటం తక్షణ కర్తవ్యం.

(1) కనీస కుటుంబ పోషణకుగాను అవసరమైన (500 లోపుగా ఆదాయమిచ్చే) పొలంపై శిస్తు ఏమీలేకుండా వృద్ధి క్రమానుగతంగా, అంతే అదా పెరిగినకొలదీ హెచ్చు శిస్తు విధించే పద్ధతి (Graded tax) ప్రవేశపెట్టాలి.

మంత్రివర్గ వైఖరి

1938లో బడ్జెటుసమావేశంలోల్యాండు రెవిన్యూవిధానంలో ఎట్టిమార్పుతీసుకురావీలులేదని రాజాజీ అన్నప్పుడు ప్రజలు ప్రకాశంగారు దరిమిలా ఒక సంవత్సరం తర్వాత చెప్పిన సంగతిని ప్రకాశంగారే యిలా అన్నారు. "ఒక్కసారిగా నేను అమలులోవున్న శిస్తు విధానాన్ని తారుమారు చేసినట్లయితే ప్రభుత్వ పరిపాలనా యంత్రాన్ని నడిపించుట చాలా కష్టమైపోతుంది. 71 లక్షల శిస్తు రెమిషన్ యిస్తాం".

ఈ విధంగా అతి వృష్టి అనావృష్టి కాలంలో అప్పుడప్పుడు స్వల్ప రెమిషనులిచ్చి రైతులను సంతృప్తిపరచ చూచారు. మరల యీ బడ్జెటు సమావేశములో పన్నుల విషయంలో చర్చకు సమాధానం చెప్తూ, భూమి పన్ను బిల్లు యింతలో ప్రవేశపెట్టే ఉద్దేశ్యం లేదన్నారు' రెవిన్యూ మంత్రి కళావెంకటరావు గారు. రూపాయిలోపు చెల్లించేవారికి శిస్తు రద్దుచేస్తే రైతులు భూమిపన్ను నుండి తప్పించు కొనటానికి పొలాలను చిన్న ముక్కలుగా (Fragmentations) చేస్తారట. రూపాయిలోపు వారికి రద్దుచేస్తే 9 లక్షల రెవిన్యూ ఆదాయం తగ్గుతుంది. పది రూపాయల లోపు శిస్తు కట్టేవారికి మినహాయిస్తే 1.53 లక్షల నష్ట మొస్తుంది. అందుచే యితర విధాల రెవిన్యూను భర్తీచేసుకుంటేనేగాని ప్రభుత్వానికి వీలుకాదన్నారు రెవిన్యూ మంత్రి. 'ఒక్క గంటలో యిదంతా చెయ్యటానికి అంత తేలిక వ్యవహారంకాదు. యితర పద్ధతుల ఆలోచించాలంటూ, 1950 నుంచి శాశ్వతంగా శిస్తులను ఖాయం చేస్తామన్నారు' ప్రకాశంగారు. ఈ భూమి శిస్తు విధానాన్నిగూర్చి ఒక రావుబహద్దూర్‌ను మాత్రం విచారణకర్తగా నియమించారు.

ఇదైనా పురాతనమై, రైత్వారీ ప్రాంతాల రైతులను పీల్చి పిప్పి చేస్తున్న యీ భూమిశిస్తు విధానాన్ని మార్చేదాకా మంత్రి వైఖరి? కాంగ్రెసు మంత్రులు అధికారంలోకి వచ్చేముందు ప్రైజ్‌పూరులో వ్యవసాయ కార్యక్రమాన్ని సిద్ధ యించింది దీనిని తక్షణం మంత్రివర్గం ఎట్టి పొరపాటులేక అమలుజరపాలి.

ఫైజ్‌పూరు వ్యవసాయ కార్యక్రమం

1. శిస్తు, రెంటు ప్రస్తుత పరిస్థితుల కనుగుణ్యంగా సవరణచేయాలి. రెంటివి స్థూలంగా తగ్గించాలి.

2. ఆదాయం రానిభూములపై శిస్తు మినహాయించాలి.

3. తదితరాదాయములవలె వ్యవసాయాదాయంపై గూడా ఆదాయపు పన్ను మోస్తరు పన్ను విధించాలి. పన్ను విధింపుకు కనీస ప్రమాణం ఏర్పరచాలి.

4. నీటిసెస్సులను బాగా తగ్గించాలి.

5. శిస్తు బకాయీలను మామూలు అప్పుల్లాగా రాబట్టుకోవలెనుగాని అందుకని పొలం నుంచి వెళ్ళగొట్టకూడదు.

విజ్ఞప్తి

రైత్వారీప్రాంతాల రైతు శ్రేయోభిలాషులెల్లరు కాంగ్రెసు ప్రణాళిక సమలు జరుపునట్లు ఆందోళనచేయాలి. ఇదివరలో రీసెటిల్‌మెంటును బ్రహ్మాండమైన డెప్యుటేషన్‌ల ద్వారా ఆపుచేయించుకోగలిగాం. ఈనాడు కాంగ్రెసు మంత్రివర్గం శిస్తువిధానాన్ని పాతల్యంగా మార్పుచేసేందుకు కృషిచేయాలి బీడ పొలాలపై శిస్తు తీసివేస్తే వచ్చేలోటును హెచ్చుఆదాయం పొందే ఎదిక భూస్వాములపై 'వ్యవసాయపు ఆదనపుపన్ను' విధించి భర్తీచేసుకునేటట్లు చేయాలి. సభాసమావేశాల్లో మహాసభల్లో, తీర్మానాలు పంపాం. దీనికై ఆయా నియోజకవర్గాల్లోని శాసనసభాసభ్యులు గూడా పూనుకోవలెను. రాబోవు అసెంబ్లీ సమావేశంలో 'ల్యాండు రెవిన్యూశిల్లు' ప్యాసుఅయ్యేటట్లు సోదర రైతాంగమంతా తీవ్రాందోళన సాగించాలని ఆశిస్తున్నాను.

ఇర్రిగేషన్ స్కీములలో

ఘోరమైన కాలయాపన జరుగుతోంది

రామినేని పిచ్చయ్య

ఆహారసమస్యను పరిష్కరించుటకు 4 సంవత్సరములనాడే పి. డబ్లియు. డి. ఉద్యోగస్తులు కృష్ణాజిల్లాలో క్రొత్తగా 20 వేల ఎకరాలను వెంటనే సాగుచేయాలని, కొన్ని ఇర్రిగేషన్ స్కీములను సూచించారు. కాని యింతవరకు ఈ స్కీములను అమలుజరుపలేదు. ఆఫీసులలో జరిగే కాలయాపన ఘోరంగావుంది. ఈ విషయం నేను అధికారుల దృష్టికి తెచ్చాను ఆగస్టు 27 వ తేదీన ఇర్రిగేషన్ శాఖామంత్రి బెజవాడ వచ్చినప్పుడు అర్జంటు పనులకుకూడ ఆఫీసుల్లో జరిగే ఆలస్యాన్ని గురించి వివరాలతో తెలియచెప్పాం.

ఇప్పుడు ఈ స్కీములను వెంటనే అమలుజరిపించుటకు గుడివాడలో స్పెషల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును ప్రభుత్వం శాంక్షన్ చేసినట్లు తెలుస్తుంది.

ఇకనైనా పనులు తొందరగాజరగాలి. కాని వీటిలో బుద్దాలపాలెంలాంటి కొన్ని స్కీములను ఆర్థికంగా లాభదాయకం కాదని కలెక్టరు త్రోసివేసినట్లు తెలుస్తోంది ఇప్పటికే 16% వడ్డీ గిడుతున్నా కృష్ణాజిల్లాలో ఈ లాభం చాలనట్లుగా వ్యావసాయికృష్టి క్రొత్తభూములకు నీరు యివ్వమనటం దారుణంగా ఉంది.

ఇక లాభించేవావిషయంలో కూడ రైతులలో ఉన్న ఆతురతను పురస్కరించుకొని ఖర్చయ్యే సొమ్మంతా రైతులనే యివ్వమనటం కూడ అధికారులకు పరిపాటి అయింది. ఉదాహరణకు ఒక ప్రత్యేక తూముయిస్తే పెనమకూరు కపిలేశ్వరపురం, అమీనపురాలలో 200 యకరాలు క్రొత్తగా సాగవుతుంది. ఇదివరకే సాగయ్యే 80 యకరాలలో పంట ఎక్కువవుతుంది. సుమారు 1000రూపాయలు అదనంగా ప్రభుత్వానికి పికరాదాయం వస్తుంది. 5, 6 వేల రూపాయల ఖర్చుతో తూము కట్టవచ్చు. అయినా ఈసొమ్ము రైతులే భరించాలని అధికారులు అంటున్నారు. ఇంతకంటే అక్రమమైన ఆధికలాభాలదృష్టి మరేముంటుంది? కాని దీనికయ్యేఖర్చు 5లేక 6 వేల రూపాయలుమాత్రమే. కాంగ్రెసు మంత్రివర్గం వెంటనే దీన్ని ఆరికట్టి ఆదాయంతో నిమిత్తంలేకుండా జిల్లాలో వీలైనచోటల్లా ఇర్రిగేషన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను.

రైతులు సహజంగా తమ స్కీము శాంక్షన్ అవుతుందనే ఆదుర్దాలో కొన్నిచోట్ల పూర్తిఖర్చులు భరించుకుంటామని వ్రాసియిస్తున్నారు. ఈవిధంగా వ్రాసి యివ్వాల్సిన అవసరం ఏమాత్రం లేదని హెచ్చరిస్తున్నాను. కాని స్కీములను అమలుజరిపించుటకు మామూలుగా ఏ ఉద్యోగినో కలుసుకుంటే చాలదు. ఆ స్కీముకు సంబంధించిన గ్రామాలలో రైతులలో ప్రచారంచేసి ప్రభుత్వం చురుకుగా కదిలేటట్లు ఆందోళన చెయ్యాలని రైతుసంఘాలను, కార్యకర్తలను కోరుచున్నాను.

పిత్రార్జితమైన ఆస్తిలో స్త్రీలకు సమానహక్కు కల్గించాలి

విడాకుల చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి

8వ కృష్ణాజిల్లా మహిళాసభలో ప్రసంగాలు

కృష్ణాజిల్లాలోమహిళాసంఘం 1931లో ప్రారంభించబడి క్రమక్రమంగా ఉద్యమం అభివృద్ధిచెందింది. సంఘ సభ్యత్వం పదకొండువేలదాకా పెరిగి జిల్లాలో రెండు వందలపైగా గ్రామాలలో వ్యాప్తిచెందింది. అనేక గ్రామాలలో బహిరంగసభలూ, తరగతులద్వారా సంఘయాజమాన్యమైన సంఘ దురాచారాలకు వ్యతిరేకంగానూ, స్త్రీలకు, సంబంధించిన సమస్యల మీదా, దేశ స్వాతంత్ర్యసాధనకు పురుషులతో స్త్రీలు కూడా పాల్గొనవలసిన ఆవశ్యకతను గురించి తెలియచేస్తూ పెద్దఎత్తున ప్రచారం జరిగింది.

గత సంవత్సరం కాటూరులో జరిగిన జిల్లా మహిళా సభలో వేలకొలది స్త్రీలు పాల్గొని ఆంధ్రమహిళాఉద్యమములో నూతనాధ్యాయం ప్రారంభించారు. అఖిల భారత మహిళాసంఘ స్థాయీసంఘకమిటీ సభ్యురాలు శ్రీమతి హాజరాబీగం మన పల్లెటి గ్రామాల స్త్రీల చైతన్యం, నిర్మాణకౌశల్యంచూసి చాల ఆనందించింది.

ఈ సంవత్సరం దేశంలో ఏర్పడినకరువు మొదలగు క్లిష్టపరిస్థితుల వలన మహాసభగాక ప్రతినిధుల సమావేశము మాత్రమే జరపడానికి సంఘ కార్యకర్తలు నిర్ణయించారు.

వర్షాలవలన ప్రచారంచేయడానికి వీలులేకపోయినా 24 వ తేదీ సాయంకాలానికే జిల్లాలో అన్నితాలూకాలకు చెందిన సుమారు వందగ్రామాలనుండి 300 మంది ప్రతినిధులు ఉప్పలూరు చేరుకున్నారు. మరునాటి ఉదయానికి మరొక వందమంది ప్రతినిధులు వచ్చారు. గ్రామమంతా కోలాహలంతో కళకళలాడింది. ఆహ్వానసంఘ ఏర్పాట్లలో శ్రీమతి అన్నే రామశేషమ్మగారి నాయకత్వాన సమావేశాన్ని జయప్రదంగా జరపడానికి అన్ని ప్రయత్నాలూ చేయబడ్డాయి. తాలూకాలవారిగా ప్రతినిధులకు బసలు ఏర్పాటుచేశారు.

ఉదయం ఎనిమిదిగంటలకు జిల్లామహిళా సంఘ అధ్యక్షురాలు డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారి అధ్యక్షతను ప్రతినిధుల సమావేశం ప్రారంభమయింది.

సమావేశపు హాలు ప్రజా పోరాటాలకు, స్త్రీల హక్కులకు సంబంధించిన పోస్టర్లతో చక్కగా అలంకరించబడింది. హాలు గేటుకు ప్రఖ్యాతి వహించిన భారత నావికుల పోరాటానికి సానుభూతిగా జరిగిన బొంబాయి ప్రజల ప్రదర్శనాలలో పోలీసుల కాల్పులకు గురిఅయి, అమరకీర్తి గడించుకొన్న వీర యువతి శ్రీమతి కమలాదోండే పేరుపెట్టి ఉప్పలూరు మహిళలు తమ వీర జోహారు అర్పించారు.

కార్యదర్శి రిపోర్టు

మొట్టమొదట జిల్లా మహిళా సంఘ కార్యదర్శినిశ్రీమతికొల్లిగడ్డ హనుమాయమ్మ కాటూరు మహాసభ అనంతరం మహిళా సంఘ యాజమాన్యమున జరిగిన నిర్మాణ కార్యక్రమము, కార్యకలాపాలను గురించి రిపోర్టు యిచ్చారు. యుద్ధానంతరం ఏర్పడిన నిత్యావసర వస్తువుల కరువువలన విపరీతమైన బాధలకు గురిఅయిన స్త్రీలలో ఏవిధంగా ఏకీకృతమైన సంచలనం కలిగిందో వివరంగా వర్ణించారు.

గ్రామాలలో మరుగుదొడ్లకొరకు, ప్రసూతి సౌకర్యాలకొరకు జరిపిన ఆందోళనా, స్వయం సహాయంతో చేసుకొన్న కృషీ, స్త్రీలకు ఆస్తి, ఇతర హక్కులు కలుగచేయవలసిందిగా - ప్రభుత్వాన్ని కోరుతూ వివిధ గ్రామాలనుండి వేలకొలది సంతకములతో పంపిన మహజర్లు, మొదలైన విషయాలు తెలియజేశారు.

జిల్లాలో మహిళా ఉద్యమ వ్యాప్తివలన స్త్రీలలో వచ్చిన మార్పులను గురించి శ్రీమతి హనుమాయమ్మగారు తన రిపోర్టులో యీవిధంగా అన్నారు.

"స్త్రీలలో ఎక్కువమంది పత్రికలూ-పుస్తకాలు చదవడం మొదలుపెట్టారు. దేశాన్ని ఎదుర్కొంటూన్న వివిధ సమస్యలను గురించి పురుషులతోపాటు స్త్రీలుకూడా కార్యోన్ముఖులవుతున్నారు. ముఖ్యంగా దేశంలో జరిగిన ఎన్నికల కోలాహలంలో స్త్రీలలో అపూర్వ చైతన్యం కలిగింది. ఊరేగింపులలోనూ, సభలలోనూ వేలకొలది స్త్రీలు పాల్గొంటున్నారు తమ బిడ్డలను చదివించుకోవాలనీ, తమకూ పురుషులతో సమాన హక్కులు సంపాదించుకొని, సమాజ జీవితంలో సమాన బాధ్యతలు నిర్వహించాలనీ, తహతహ స్త్రీలలో ఎక్కువైంది. జమీందారులకు, పెట్టుబడిదారులకూ, బ్రిటిష్ నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలకూ, వ్యతిరేకంగా జరిగే రైతుకూలీ, ఇతర ప్రజా సామాన్యం జరిపే పోరాటాలలో స్త్రీలుకూడా పాల్గొని అన్నివిధాల సాయపడుతున్నారు." అని చెప్పారు.

తరువాత అఖిలభారత మహిళాసంఘం వారితో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించిన్నీ, ఇంత బ్రహ్మాండమైన ఉద్యమాన్ని నిర్మించిన కృష్ణా మహిళాసంఘాన్ని రద్దు చేయించడానికి కొండా పార్వతమ్మ సంకుచిత దృష్టితో జరిపిన తతంగాన్ని తెలియజెప్పి, ప్రస్తుత పరిస్థితులలో స్త్రీలలో వచ్చిన వెల్లువను నిర్మాణయుక్తంగా నడుపవలసిన ఆవశ్యకతను గురించి హెచ్చరించారు.

తీర్మానాలూ - చర్చలూ

దేశాభ్యుదయానికి ఎంతో కృషిచేసిన పండిత మాళవ్యా మరణానికీ, జిల్లా మహిళా సంఘమునకు సహాయకార్యదర్శినిగా పనిచేసి మహిళా ఉద్యమాభివృద్ధికి ఎంతో కృషి చేసిన శ్రీమతి కామినేని శ్రీకృష్ణగారి అకాలమరణానికి సంతాపమును తెలియజేస్తూ తీర్మానం చేశారు.

1937 సంవత్సరంలో కేంద్ర శాసనసభలో ఆమోదించబడిన హిందూ వితంతుల ఆస్తిహక్కు చట్టాన్ని ఆచరణలో యింతవరకు నిరుపయోగం చేసింది ప్రభుత్వం. ఇప్పుడైనా ఆ చట్టాన్ని వ్యవసాయ భూములకు వర్తింపచేసే బిల్లును వెంటనే ప్రవేశపెట్టవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

బహుభార్యాత్వం చట్టరీత్యా నిషేధించి, హిందూ న్యాయశాస్త్రంలో విడాకులహక్కును గుర్తిస్తూ చట్టాన్ని మార్పుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఉపపాదిస్తూ శ్రీమతి నాగెళ్ళ రాజేశ్వరిగారు ఇలా అన్నారు; "ఒక పురుషుడు పలువురు భార్యలతో సంసారంచేయడం అనాగరికం. అనర్థ్యం. సభ్యతా ప్రపంచంలో అన్ని స్వతంత్ర దేశాలలో ఒక పురుషుడూ ఒక స్త్రీ అనే పద్ధతిని చట్టరీత్యా అమలు జరుపుతున్నారు. మన దేశంలో అన్ని ప్రముఖ రాజకీయపార్టీలూ, ప్రముఖ వ్యక్తులూ యీ విషయం ఆమోదించినా, యిప్పటివరకూ బహుభార్యాత్వం నిషేధించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రజామంత్రులు - స్త్రీలయెడా, సమాజముయెడా తమ బాధ్యతను వెంటనే నిర్వహించాలి" అని హెచ్చరించారు.

తరువాత సరిపడని భార్యాభర్తలు నిర్బంధంగా కలసివుండటం వలన కలిగే కష్టనష్టాలు ఉదహరించుతూ, అనేక సంవత్సరాలు ప్రయత్నించినా భార్యాభర్తలుగా కలసి జీవించడానికి వీలుపడనివారికి విడాకులు యిచ్చుకోవడానికి హక్కు యివ్వవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు.

శ్రీమతి వాసిరెడ్డి వీరమల్లేశ్వరిగారు నిత్యజీవితంలో స్త్రీలు ఈ విషయంలో ఎలా బాధలుపడుతూవుంటారో వివరంగా చెప్పి తీర్మానాన్ని బలపరచగా సభవారు ఏకగ్రీవంగా అంగీకరించారు.

పడుపువృత్తిని చట్టరీత్యా నిషేధిస్తూ, అటువంటి అనాథస్త్రీలకు జీవనోపాధి గలుగు వృత్తులను కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ "మానాన్ని అమ్ముకొని జీవించేపద్ధతి మన సమాజంలో ఉండటం మన మహిళాలోకానికి తీరని అవమానకరం. యీ పద్ధతిని రూపుమాపడానికి స్త్రీలు దీక్షతో కృషిచేయాలి" సభ్యుల హృదయాలు కరిగేటట్లు శ్రీమతి కంభంపాటి మాణిక్యాంబగారు ఉపన్యసించారు. తీర్మానాన్ని బలపరచుతూ డాక్టరు అచ్చమాంబగారు వెంటనే పడుపువృత్తినినిర్మూలించి తమబాధ్యతనునిర్వర్తించాలని కాంగ్రెసు మంత్రివర్గాలను కోరారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ ఇనుప సంకెళ్ళలో కలకాలం మన దేశాన్ని ఉంచుకొని మన ప్రజలను దోపిడీ చేయడానికి అనుగుణ్యంగా ఉపయోగపడే బానిస విద్యావిధానం ప్రవేశపెట్టారు. దీనిని వెంటనే నిర్మూలించి సర్వతోముఖ అభివృద్ధికి దారితీసే జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టాలనీ, స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు, స్కూళ్ళు స్థాపించి ప్రత్యేక సౌకర్యాలు కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీమతి చంద్ర సావిత్రిగారు తీర్మానంప్రవేశపెట్టారు.

బెజవాడ విద్యార్థిని శ్రీమతి నార్ల మల్లికాంబ స్త్రీవిద్యార్థుల కష్టాలనువివరించుతూ, కాంగ్రెసు మంత్రివర్గ హయాములోనే విద్యార్థులపై లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండించుతూ పైతీర్మానాన్ని బలపరచారు.

అఖిలభారత మహిళాసంఘంవారు కృష్ణాజిల్లా సంఘం అఫిలియేషను రద్దు చేయడాన్ని విమర్శించుతూ, ఐక్య మహిళాఉద్యమానికి ఏవిధంగానష్టంవాటిల్లుతుందో తెలియచేసి మరల పునర్విచారణచేయవలసిందిగాకోరారు.

ఈ తీర్మానంపై శ్రీమతి సూర్యావతి ఉపన్యసించుతూ మొదటినుండి జిల్లాసంఘ అభివృద్ధికి ఆటంకం కలిగించే కొండాపార్వతమ్మగారి విచ్ఛిన్న పోకడలనూ, సంకుచిత రాజకీయ తత్వాన్ని ఖండించారు. ఏరాజకీయ సిద్ధాంతంనమ్మినా, స్త్రీలందరికీ అవుసరమైన కార్యక్రమముమీద కలిసిపనిచేస్తేనే మహిళా ఉద్యమ ఆశయాలను జయప్రదం చేయగలమని విపులంగా వివరించిచెప్పారు.

పిత్రార్జితంలో స్త్రీ పురుషులకు సమానమయిన హక్కులుండాలనియూ, ఉద్యోగాలలో స్త్రీ పురుషులకు శక్తినిబట్టి మాత్రమే ప్రాతినిధ్యం ఉండాలనియూ, తీర్మానం ఉపపాదిస్తూ కన్నబిడ్డలలో స్త్రీలైనంతమాత్రాన ఆస్తిహక్కు లేకుండా తిండికీ బట్టకూ భర్తను చూసుకోమనడం ఎల్లా విరుద్ధమో తెలియజేశారు.

మన దేశంలో ఎంతో ప్రతిభగల స్త్రీలు సహితం సమాన అవకాశాలులేక, తమకూ సమాజానికి ఉపయోగపడకుండా వ్యర్థులవుతున్నారో ఉదహరణలతో శ్రీమతులు భ్రమరాంబ, పద్మావతిగార్లు తెలియజెప్పారు.

ఇతర తీర్మానాలు

జమీందారీ విధానం వెంటనే రద్దుచేయాలనీ, వ్యవసాయ కూలీలకు, మిల్లు కార్మికులకు రక్షణలు కలుగజేసే చట్టాలు చేయాలనియూ, వయోజన వోటింగుపద్ధతి ప్రవేశపెట్టాలనీ, మిల్లులు విరివిగా స్థాపించి ప్రజలకు చౌకబట్టను అందజేయాలనీ, గ్రామగ్రామాన స్త్రీలకు ప్రసూతి వైద్యశాలలు ఏర్పాటుచేయాలనీకోరుతూ అనేక తీర్మానాలు చేయబడ్డాయి.

తెలంగాణా వీరులకు అభివందనాలు

నైజాం ఆంధ్ర ప్రజలపై జరిపే దారుణ హింసాకాండనుతీవ్రంగాఖండించుతూ సోదర ప్రజల వీరోచితప్రతిఘటనకు అభివందనాలు తెలియజేశారు.

(మిగతా 16వ పేజీలో)



మానికొండ సూర్యావతి

ప్రజాసేవకుల స్వార్థరహితకృషి

మతకలహ జ్వాలలనుండి బీహార్‌ను బయటకు లాగింది

1934 నాటి భూకంపం కూడా బీహార్ పల్లెటి జీవనాన్ని తల్లకిందులు చేయలేకపోయింది. కాని 1946 మతకలహాలు బీహారులోని రాజకీయ, నైతిక, సాంఘిక జీవనాన్ని పూర్తిగా విధ్వంసంచేసివేసినాయి.

ఈ విధ్వంసనానికి కారకులెవరు?

• ఒక జిల్లాలో ప్రజలలో ఉద్రేకాలు ప్రబలుతూన్న సమయంలో కొందరు అక్కడి తెల్లపోలీసు సూపరింటెండెంటు సహాయం కోరారు. "పరిస్థితులు అంతప్రమాదంగా లేవు" అని అతడు శాంతిరక్షణకు నిరాకరించాడు.

• ఇకొనాబాద కల్లోలాలు ప్రారంభమై 160 మందివరకు ప్రాణాలు కోల్పోయి నప్పుడు శాంతిరక్షణకు సమీపంలో వుంచబడిన మిలటరీ సహాయాన్ని కోరారు. మంత్రుల అజ్ఞలు తెలిపారు కాని. ఆ తెల్ల కమాండరు "మీమంత్రులంటే నాకేంలెక్క లేదు. మమ్మల్ని 6 నెలలలో పోవాలంటూ ఇప్పుడు మా అవసరం వచ్చిందేం?" అని గుంతుల వేశారు.

• జమాల్పూరు రైల్వే వర్క్‌షాపు అధికారి ఒక తెల్లవాడు. "1942 విషయాలు మరిచిపోలేదు. నడవండి" అని పనివారికి సాయం నిరాకరించాడు.

ఇల్లాంటి ఘటనలు ఎన్నింటినైనా చెప్పుకు పోవచ్చు. ఒక్క తెల్లవాళ్ళేకాదు. కలహాలను దొంగపత్రికలు, జమీందార్లు, స్వయంగా నడిపించారు.

జమీందార్ల నాయకత్వం

• మసౌర్హిలో మిల్లు సిరీస్ ద్వారా రౌడీలను రప్పించడం మంచించడం ఏర్పాటుచేసి మిల్లు యజమానులు కొట్లాటలు నడిపారు.

• జెహానాబాద్‌లో అక్టోబరు 8 వ తేదీన జమీందార్లు సభను జరుపుకున్నారు. 9 న కొట్లాటలు ప్రారంభమైనాయి.

[illegible]

ఎందుకు?

[illegible]

పోరాడిన వీరగాథలు ఇప్పుడిప్పుడు బయటకు వస్తున్నాయి. అవి విన్నాక మనస్సుకి తృప్తికలుగుతుంది. పశ్చాలేదు. సామ్రాజ్య వ్యతిరేక పోరాటం అంతఃకలహాలలోకి దారి పోకుండా నిలిపేటందుకు ఇంకా అవకాశం వుంది. అనిపిస్తుంది.

రైతునాయకుని విజయం

మాంఘీర్ జిల్లాలో ఒకజమీందారు రెండు మూడు గ్రామాల ప్రజలను పోగుచేసి వారిని రెచ్చగొట్టి కొన్ని ముస్లిములకి దాడి జరుపుటకు దేంతిసాడు. ఈవార్త మాంఘీర్ జిల్లా రైతు సంఘ నాయకుడు లఖన్‌లాల్‌సింగ్ విని అక్కడికి పరుగెత్తాడు. సామ్రాజ్యవాదుల యొక్క రాజనీతి. రైతులను విభజించి తమ జీవనవిధానాన్ని సుస్థిరంగావుంచుకోవాలని ఎత్తులు వేస్తూన్న జమీందార్ల కుట్రలను బయట పెట్టాడు. రైతులు తలలువాల్చి ఇళ్ళకు తిరిగిపోయారు. జమీందారు చల్లగా యింటికి జారిపోయాడు.

అలాగానే అయన శాంతిరక్షణకై రైతు వలంటీర్లను ప్రోపుచేసి ప్రతిగ్రామంలో ప్రచారం ప్రారంభించారు. ఈదళాల నిరంతర కృషికి ఫలితంగా నిజాం గ్రామంలో మతకలహం ప్రారంభంలోనే అణచివేయబడింది. రైతుసేవకులు జాన్వియా ప్రాంతంలో శాంతిని రక్షించుకోగలిగారు. దీనికి కారణం రైతు సంఘానికి ఇక్కడగల పలుకుబడే.

కాంగ్రెస్‌వాదుల సాహసాలు

కాని, బీహార్‌లోని తారాపూర్ ప్రాంతములో (మాంఘీర్‌కు దక్షిణానిది) పుట్టిన కలహాలు జిల్లానంతనూ కదలించాయి. ఈ ప్రదేశంలో [illegible]

[illegible]

కమ్యూనిస్టుల వీరకార్యాలు

[illegible]

నచ్చచెప్పారు. గ్రామస్థులు అంగీకరించారు. పోయి అలీని కుటుంబంతోసహా తీసుకు వచ్చారు.

నేను గుడనింగ్ అలీదు గ్రామంలోని యువకులను జవిచేయ్యకొని ఆ గ్రామాన్ని గూండాల దాడినుండి రక్షించుకుంటున్నారు.

భోలా పట్టుదల

[illegible]

ఎన్నో గ్రామాలు రక్షించబడ్డాయి

[illegible]

• మన్రపళ్ల రైతునాయకుడు, కమ్యూనిస్టునాయకుడు [illegible]

[illegible]

ప్రారంభించారు. ఈ త్యాగపూర్వకమైన స్వార్థరహితమైన కృషికి ఫలితంగా ఆ ప్రాంతాల గ్రామాలు విధ్వంసానికి గురికాకుండా తప్పాయి.

[illegible] త్వరలో గట్టెక్కించగలిగింది. కాని, ఇంకా ప్రజాశక్తులు మూలపడలేదు. దేశభక్తుల ఇంకా ఎన్నో కష్టాల నెమర్కొవలసి వుంటుంది.

విస్లవ కథ ★ ★

తోటకోడళ్లు

వెంకటరెడ్డి

ఆయింది అనుకున్నంత పనీ అయింది. మా అవిడ అంటూనేవుంది. పిల్లలకు ఎప్పుడో ఒకప్పుడు జాట్లా [illegible] తప్పకుండా అవుతాదని అలానేఅయింది. మొన్న శుక్రవారం సాయంత్రం [illegible] కొట్టుకున్నారు. ఆ పోట్లాటలో [illegible] కట్టలూ కత్తిపీటలూ కూడా ఉపయోగించారట. చిన్న కోడలికి చేతిమీద [illegible] పోయిందట. పెద్దావిడకేమో ముఖంమీద గాయం పడిందట.

అసలు యీ అగ్గి చాలా రోజుల్నుంచి రాజుకుంటోంది. ఇంతకాలం ఏదో తిట్టుకోవడం తోనే సరిపెట్టుకునేవారు. నీళ్లాటి రేవుకు పోయినా పేడకంటానికి పోయినా ఒకళ్ళమీద ఒకళ్ళు అక్కడ పోగయిన వాళ్ళతో చాడీలు చెప్పుకునేవారు. వాకిలి తుడిచేటప్పుడయినా, కళ్ళాపి చల్లేటప్పుడయినా ఏదో చిన్న విషయంమీద గిల్లికజ్జా పెట్టుకొని పదివంటల పొద్దెక్కేదాకా కియ్యాన్ని అరిపోనిచ్చేవారు కారు. పొలాన్నుంచి మగవాళ్ళు వస్తారు యింకా వంట కాలేదు అనే దృష్టి లేకుండా తిట్టులాడుతుంటే మగవాళ్ళు రానే వచ్చేవారు. వస్తే మాత్రం ఆడాళ్ళిద్దరూ వాగ్యుద్ధంలో వడి వంపే చెయ్యలేదు. పరే వాళ్ళ వండేవరకు కూర్చుంటే పొలాన్ని ఆరకలు విప్పవచ్చారు అంచేత భోజనంలేకుండానే పొలంపోయి ఆ వేళకి ఉపవాసం చేసేవారు. ఇలా ఒకసారా? రెండుసార్లా? చాలాసార్లు అయింది

[illegible]

చేసుకుంటే [illegible] గంతులేస్తే ప్రయోజనం ఏమిటి?

కోమటి లింగయ్య [illegible]

[illegible]

కుండా ఒకచోట కూర్చొని బాబాయి విడిపోవాలి తప్పదంటే న్యాయంగా ఎవరికి ఎంతరావాలో అంతంతా తీసేసుకుంటే మంచిది. ఆదీగాక

[illegible] లింగయ్య షాహుకారు. వడ్డాణం విడిపించాంగదా అని సంతోషమే కాని ఆ వడ్డాణం తమదో కాదో సరిగా చూచుకోనేలేదు.

హసనాబాద్

ఏల్చూరి సుబ్రహ్మణ్యం

[మతోన్మాదంలో మునిగిపోయిన తూర్పుబెంగాల్లో హసనాబాద్ ఒక గ్రామం. హిందువులూముస్లిములూ సహోదరులవలె కలిసిమెలసి, మతోన్మాద రాక్షసిని వెలివేసిన పవిత్రభూమి ఈ హసనాబాద్ —సం.]

క్రాలుతున్న యీ నందనవనిలో
ఏరుకోను పూలెక్కడ?
మండే యీ ఎడారి ఎండల్లో
నిల్చోటానికి నీడెక్కడ?
[illegible] సోకని యీ కీకారణ్యంలో
వెల్లువలై విరిసిన వెలుగులు ఎక్కడ?
[illegible] పసిపిల్లల రక్తం చిందించిన
కసాయికత్తికి ఎదురెక్కడ? —
— హసనాబాద్!
మా కన్నీళ్ళను తుడుస్తోంది నీఅమృతహస్తం:
ఎన్నికులాలో, ఎన్నిమతాలో నీలో!
నీగుండెలో గుడిలో, పక్షులు
పశువులు... కిలకిలల్లాడే నదులూ
వేదాలు, ఖురాను, బైబులు ఆలాపించవి
మరో 'విముక్తిగీతం' పాడిరి!
బిగించిన పిడికిలి నీది,
పొంగే చైతన్యస్రవంతి నీ జీవితం!

ఈ సంవత్సరం వ్యవసాయంలో [illegible]

[illegible]

మన సినిమా పరిశ్రమ బాగుపడేదెలాగ?

★ కొడవటిగంటి కుటుంబరావు

యుద్ధకాలంలో కాగితం [illegible] చాలా వరకు తగ్గిపోయి సినిమా [illegible] పరి [illegible] విసుమతి పూర్తిగా [illegible] మన దేశంలో సినిమా చిత్రనిర్మాణం చాలా [illegible] పోయింది. [illegible] కొన్ని స్టూడియోలు మూసివేయడం జరిగింది. యుద్ధం అయిపోయి లైసెన్సులు వగైరా పోగానే అనేకమంది కొత్త ప్రొడ్యూసర్లు మళ్లీ సినిమా చిత్రనిర్మాణంలో ప్రవేశించారు. అనేక కొత్తస్టూడియోల నిర్మాణంకూడా ప్రారంభమయింది. 1947 పూర్తి అయ్యేలో పల మద్రాసులో మరొ రెండు మూడు కొత్త స్టూడియోలు తయారవడానికి అవకాశం వుంది. ఏటా విడుదల అయ్యే చిత్రాల సంఖ్య బాగా పెరిగి పోయింది.

ఈ విధమైన సినిమా పరిశ్రమాభివృద్ధి చూసి ఎవరూ సంతోషించవలసిన అవసరం లేదు. ఈ స్టూడియోలన్నీ సక్రమంగా పని చేసి ఈ విడుదల అయ్యే చిత్రాలన్నీ ప్రజాదరణ పొందినప్పుడే ఈ అభివృద్ధి సార్థకమవుతుంది. తీసే చిత్రాలు విజయవంతమై చిత్రనిర్మాతలకు తగిన ప్రోత్సాహంలభిస్తే స్టూడియోలు సక్రమంగా నడవడానికి వీల్యంటూ ఉంటుంది. అందుచేత చిత్రాలు విజయవంతం కావడమే ముఖ్యమైన సంగతి. వేసుకోసం సినిమా కంపెనీ పెట్టి కర్రపెత్తనం చాలకోసం పోట్లాడుకుని డబ్బు దుర్వినియోగం చేసుకొని దివాలా ఎత్తేవాళ్ళను మినహాయిస్తే సినిమా ప్రొడ్యూసర్లంతా లాభాలకోసం చిత్రనిర్మాణం చేసేవాళ్ళే.

చిత్రం విజయవంతం అయేటందుకు సూత్రం ఏమిటా అని ప్రపంచంలో ఉన్న ప్రతి ప్రొడ్యూసరూ ఆలోచిస్తూనే ఉన్నాడు. సంజీవి మూలికలాగా ఇది ఎవరికీ దొరకకుండా ఉంది. విజయం పొందిన హిందీ చిత్రాలను [illegible] తీశారు. ప్రజాదరణ పొందిన హిందీ పాటలమట్లు కాజేశారు, చిత్రాలనిండా తార [illegible] పాత బుర్రకథల్ని తీస్తున్నారు. కాని ప్రొడ్యూసర్లకు సంజీవిమూలిక దొరకనే దొరకలేదు.

ఇంగ్లీషు చిత్రాల్లోనూ, హిందీచిత్రాల్లోనూ కనుమాత్రం వినోదం ఉంటే విజయంలభిస్తుంది. కాని తెలుగు చిత్రాలలో వినోదం చాలదు. పట్టణంలో పట్టణంవాళ్ళూ వినోదం పరమార్థంగా ఎంచుతారుగాని గ్రామీణులకు వినోదం పరమార్థంకాదు. అమృతమైన పాత్రసృష్టి అపూర్వ వస్తువేకాదు వారిని ఆకర్షించవు. అందుచేతనే ప్రఖ్యాత నటులు లేనిదే సినిమా పరిశ్రమలోకి రాలేము. అధిక సంఖ్యాకులైన గ్రామప్రజలకి తమహృదయాలకు తగిలే సన్నివేశాలు కావాలి. అసన్నివేశాలుకూడా వారికి పరిచితమై ఉండాలి. వాటి చిత్రణలో అద్భుతరసం ఉండాలి. చిత్రంలో వారు అవగాహన చేసుకునే జీవిత సత్యంగాని సాంఘిక నీతిగాని ఉండాలి. ఇవి ఉన్నవాటి [illegible] ఉన్న [illegible] కాని వాటిం [illegible] చిత్రాన్ని ఆదరిస్తారు. ఎక్కువ సంస్కారంలేని సామాన్య ప్రజలను "సాంఘికంగా" [illegible] కించపరుస్తారని [illegible] "వ్యక్తి [illegible]" అర్థంచడానికి బూతులూ, అశ్లీలాలూ చిత్రంలో పెట్టవచ్చుకాని ఇది గిట్టుబాటయే పద్ధతికాదు.

ఒక్కమాటలో చెప్పాలంటే, సినిమా చిత్రాలు అభ్యుదయ సూత్రాన్ని ఆమోదించినప్పుడే ఈపరిశ్రమలో కలిగే అభివృద్ధి సార్థకమవుతుంది. సాహిత్యానికి అనుభవమే అయింది. సాహిత్య చరిత్రలో ఇది ప్రజలలోకి పోవడంకాలంలో పత్రికలు పత్రికలు వచ్చి దాని [illegible] తెచ్చినాయి. కాని అభ్యుదయోద్యమంద్వారా ప్రజాసాహిత్యం తన హీనదశను పోగొట్టుకుంది. ప్రజానాట్య మండలి వారు [illegible] పత్రికల ప్రాముఖ్యం పెరిగింది. ఇది గట్టుకున్న [illegible] కూడా అభ్యుదయ సూత్రాన్ని క్రమంగా ఆమోదిస్తున్నాయి.

ప్రజా నాట్యమండలి వారు [illegible] దళాలవారూ అభ్యుదయ సూత్రాన్ని అమలులో పెట్టి విజయం సాధించి చూపారు. "ముందడుగు" నాటకంగాని, "మాభూమి"గాని, "బెంగాలు కరువు" బుర్రకథగాని ప్రజలను మరచిపెట్టి వారిలో సంఘవిద్రోహ భావాలను పెంచలేదు. "సాంఘికంగా" ప్రజలను ఆకర్షించినాయి. ఏనాటకమూ, భాగోతమూ, బుర్రకథా సాధించలేని ప్రజాదరణ సాధించినాయి.

సినిమా రంగంలో పని చేసేవాళ్ళు ఈ ఉద్యమం గురించి ఏమీ ఎరగరు. ఎరగకపోవడానికి కారణం ఉంది. వాళ్ళకి ప్రజాబాహుళ్యంతో పని ఉన్నప్పటికీ ప్రజలమీద అదరంలేదు. ప్రజలమీద ఆదరమూ, ప్రజాహృదయంతో సానుభూతి, ప్రజా సంస్కారం గురించిన జిజ్ఞాసా ప్రజాక్షేమం కొరకు ఆవేదనా ఉన్నట్లయితే, మన ప్రొడ్యూసర్లు ప్రజల అభిరుచులను గురించీ, అవసరాలను గురించీ, విశ్వాసాలను గురించీ ఎనాడో తెలుసుకొని ఉండేవారే. దేశమంతటా ప్రజలు ఏయే కళాస్వరూపాలను మెచ్చుగా ఆదరిస్తున్నారో, ఏ సాంఘిక విషయాలను గురించిన ప్రబోధం కోసం తహతహలాడుతున్నారో అలా తీసి ఉండేవారే. అభ్యుదయోద్యమం గురించి సినిమా ప్రపంచం గ్రహించకపోయినా ఏమంటే బుర్రకథ ప్రజలాదరిస్తున్నారని; ఆ కొన్ని గుణపాఠమైనా వృథాపోలేదు. బాలనాగమ్మ, మాయలోకం, ముగ్గురు మరాఠీల చిత్రాలు విజయవంతమైనాయి. కాని ప్రొడ్యూసర్లు అభ్యుదయోద్యమంనుంచి నేర్చుకోవలసినది ఇంత కన్న పది రెట్లున్నది.

కాని అభ్యుదయోద్యమం నుంచి నేర్చుకోదగినదంతా నేర్చుకుంటే సినిమా ప్రొడ్యూసర్లు కొన్ని చిక్కుల పాలవుతారని నేనే ఒప్పుకుంటాను. బ్రిటిషువారు మనకు నిరాకరించిన స్వాతంత్ర్యాన్ని మనకివ్వడానికి ఉదయించిన కాంగ్రెసు దురదృష్టవశాత్తూ పరిపాలనా విధానాలు బ్రిటిషువారి నగ్గితే అనుసరించడంవల్ల, ఈనాడు కాంగ్రెసు పరిపాలిస్తున్నప్పటికీ ప్రజల స్వాతంత్ర్యం ఏమీ పెరగలేదు. బ్రిటిషు పరిపాలనను విమర్శించేవారు రాజద్రోహులయితే, కాంగ్రెసు పరిపాలనను విమర్శించేవారు దేశద్రోహులవుతున్నారు. తుపాకులు వెనకటి కంటె విరివిగా ఉపయోగించబడుతున్నాయి. [illegible] సమ్మెలు [illegible] దారుణంగా అణచబడుతున్నాయి. సాటిలేని కాంగ్రెసు దేశంలో ఉండగా కాంగ్రెసు విద్రోహం లెవరో కాంగ్రెసు [illegible] అసంఖ్యాకమైన ప్రజలని [illegible] తున్నారనే మిషమీద పోలీసు [illegible] బడుతున్నాయి; రాజకీయరంగంలో నాయకత్వం మరెవ్వరూ లేరని [illegible] వాడే కాంగ్రెసు, పరిపాలనా రంగంలో తనకు ప్రజల ప్రతినిధులున్నట్టూ, ప్రజలు వారిచేతిలో ఉన్నట్టూ ప్రవర్తిస్తున్నది.

కాంగ్రెసుకు అభ్యుదయోద్యమంలో ఎంత విశ్వాసం ఉన్నదో తెలియదు. బ్రిటిషు గవర్నర్లు సర్కారువారు అణచి పెట్టిన "ముందడుగు" నాటకాన్ని ఆడనివ్వాలని ఎన్నిలక్షల ప్రజలు దేశమంతటా తీర్మానాలు చేసినా కాంగ్రెసు ప్రభుత్వం చలించలేదు. ఈనాడు ఏ ప్రొడ్యూసరైనా శ్రామికుల సమస్య యదార్థసమస్య అనిగాని, మద్యనిషేధంవల్ల ప్రజాసామాన్యానికి ఒంగే ఉపకారంకంటె మద్యంమీది పన్నుతీసేసి మద్యం రేషను చెయ్యడంవల్ల ఎక్కువ ఉపకారం జరుగుందనిగాని, లద్దను సృష్టించడంకంటె ప్రజల కంపించడం అనేది తెల్లు కష్టమనిగాని నిరూపిస్తూ చిత్రాలుతీస్తే కాంగ్రెసు ప్రభుత్వం ఆమోదించి చేయనిస్తుందని ఎవరూ విశ్వసించలేరు. విమర్శలో విశ్వాసం ఉన్నవారు అసత్యాన్నయినా ప్రచారం కానివ్వగలరు; ఎందుకంటే అసత్యాన్ని విమర్శించడంద్వారా ప్రజలకధికమైన విజ్ఞానం కలుగుతుంది. అసత్య ప్రచారంద్వారా అధికారం చలాయించే పాలకులు విమర్శకు భయపడవచ్చుగాని సత్యాహింసలద్వారా రామరాజ్యం నెలకొల్పే కాంగ్రెసువారు విమర్శకు భయపడవలసిన అవసరంలేదు. కాని భయపడుతున్నారు. పోలీసులు నాయనాలు జరిపిన చోట విచారణ చేయించడానికూడా కాంగ్రెసు ప్రభుత్వానికి ధైర్యంలేదు. యీ పరిస్థితులలో సినిమా ప్రొడ్యూసర్లు అభ్యుదయోద్యమాన్ని సంపూర్ణంగా స్వీకరించాలని నేను అనను. కాని పూజారి ఆమోదించినంతవరకైనా దేవుణ్ని వరం అడగడంలో తప్పులేదు.

ఇప్పటి ప్రొడ్యూసర్లు తారలమీద పోసే డబ్బుపట్టి చందగ, పల్లెటూళ్ళలో ఉండేవారికి తారలను గురించినచింత ఏమీలేదు. నా మిత్రు లొకరు చెప్పినట్లు తెరమీదచూస్తే కన్నాంబ అయింది కాంచనమాల అయింది తెలుసుకోలేని వారున్నారు. దేశంలో ఉన్న తారలందర్ని పెట్టి తీసిన చిత్రాలకు అద్దుగిట్టక పోవటం చూస్తూకూడా ప్రొడ్యూసర్లు వేత్తుకోకుండా ఉన్నారు. కళలు జాతియ రూపాలకూ, కథలో యదార్థచిత్రణకి ఎంత ఆదరం ఉందో గ్రహించి ప్రజాక్షేమానికి ప్రభుత్వం నిర్ణయించే సరిహద్దులకు తల ఒగ్గినా అభ్యుదయ సూత్రాలను అమలులో పెట్టేఅవకాశం చాలావుంది. ఈఅవకాశాన్ని మన ప్రొడ్యూసర్లు వినియోగించు కుంటారు గాక!

ఆపండి! ఆపండి!

కుందుర్తి ఆంజనేయులు

ఆపండి! ఆపండి! మీ
కోపాలూ, తాపాలూ, ఆపండి!
మతసర్పం కాటేస్తే
మతులు చెడ్డ మనుషులార!
పొరుగింటి సహోదరుణ్ణి
పొడిచిచంపే చైత్యులార!
ఆపండి! ఆపండి!
మీ కవాలతో దేశం
నాశనమై పోతోన్నది
నాగరిక జగత్తు సకలం
నవ్వుతోంది మీ పిచ్చికి!
పట్టపగలు బందిపోటు
కంసుడిలా శిశుహత్యలు
మతంపేర దేశంలో
మృత కళేబరాలెందుకు?
నీకూ, నాకూ, అందరికీ
నిత్యజీవనం భయానకంగా
మతం మూఢ విశ్వాసానికి
వేల ప్రజల బలియెందుకు?
నిరవధిక కిరాయిల
కుటిల రాజనీతి ఫలం!
చీలించి పాలించేందుకు
చేస్తోన్న మహాకుట్ర!
ఒక మతాన్ని మరో మతం
ఒక జాతిని మరో జాతి
నరుక్కొని చచ్చేందుకు
తమ పాలన సాగేందుకు
చిరకాలపు శత్రువు లెవరో
యెవరో చేస్తు న్నారిది!
పరస్పరం ద్వేషాలూ,
పగలూ, వగలూ రగిల్చి
దేశాన్ని చీల్చం దెవరో
మోసం చేసిం దెవరో
శతాబ్దాల మన చరిత్ర
చాటు తోంది ఘట ఘటలో!
మతాలనీ, వ్రతాలనీ,
గత కాలపు మనతంనీ,
ఆవేశపు టవధుల్లో
తిరిగే అమాయకు లార!
ఒక మనిషిని మరో మనిషి
నరకమనీ, కొరకమని
మన మతాలు చెప్పలేదు
మన శాస్త్రం చెప్పలేదు.
మతంపేరు చెప్పుకొని
బ్రతికే కొందరి లాగా
మధ్య యుగాలకు మరలకండి!
మనుషులమని మరవకండి!
పొరుగు సోదరుడూ నువ్వూ
పొడుచుకునే దానికి ముందు
మీ యిద్దరి చేతుల ఉండే
సంకెళ్లను తెంచు కోండి!
మనం మనం బాగానే
ఘనంగా కొట్టు కోగలం
కాని మిలటరీ రాగానే
కలకాలపు శత్రువుకే బలం!
పరపాలనలో నలిగే
బానిసలకు మత మేమిటి?
కార్మికులకు మత మేమిటి?
కర్షకులకు మత మేమిటి?
జగచ్చక్ర గమనంలో
రకరకాల పీడితులకు
అణగారిన కోటి కోట్ల
మానవులకు మత మేమిటి?
దినం దినం పొలాలలో
గని గర్భం లోతుల్లో
గడిపే శ్రామికులార!
ధనిక నాయకులు చెప్పే
ఈ మతాలు మీకు లేవు
శ్రమజీవుల మతం మీది!
నిరు పేదల మతం మీది!
మెట్టవేలకు వంటకాల్వలు
పూరిగుడిసెకు విద్యుత్తూ
వివేకానికి విశ్రాంతీ
కావాలని కోరండి!
శ్రామికులను దోచుకునే
సంపన్నత పోవాలని
సమాజంలో రివల్యూషన్
రావాలని పోరండి!
మతోద్రేక కలహగాథ
చరిత్రకే బరువైంది.
మీరు కాని నాయకులని
చరిత్రలో రుజువైంది.
ఆపండి! ఆపండి! మీ
కోపాలూ, తాపాలూ, ఆపండి!!

తెలంగాణా ప్రజాశక్తి సప్లిమెంటు

ధర్మాపురం రైతుల ధైర్యసాహసాలు

60 మంది మిలిటరీ సైనికులను తిప్పికొట్టారు

దేవరుప్పులపై దాడినిగూర్చి మరికొన్ని విశేషాలు

17వ తేదీ తెల్లవారు ఝామున 3 గంటలకు, 500 మిలిటరీ దేవరుప్పుల గ్రామాన్ని ముట్టడించి దాడి సల్పిన సంగతి, తుపాకులు కాల్చి, గోలి పాపిరెడ్డి, మందడి సోమిరెడ్డిగార్లను చంపి 400 మందిని అరెస్టు చేసిన సంగతి "ప్రజాశక్తి" పాఠకులకు తెలిసిన విషయమే. దేవరుప్పుల గ్రామ ప్రజలకు సహాయం చేయడానికి చుట్టుపక్కల గ్రామాలవారిని రాకుండా అన్నిదిక్కులా మిలిటరీ కావలాకాసి వచ్చేవారిపై తుపాకులు కాల్చారనికూడా అప్పుడుతెల్పాను.

ధర్మాపురం రైతుల పోరాటం

దేవరుప్పులకు ఉత్తరపు దిక్కున 60 మంది సాయుధ మిలిటరీ సైనికులు కావలా వుంచబడ్డారు. వారిలో 10-15 మంది బ్రిటిషు సైనికులుకూడావున్నారు. ధర్మాపురం, కడివెండి గ్రామాలనుంచి వచ్చేవారు ఆ దిక్కునుండే రావాలి.

దాడివార్త తెలియగానే ధర్మాపురం నుంచి 150 మంది రైతులు దేవరుప్పులకు బయలుదేరారు. ఊరి పొలిమేరకు రాగానే మిలిటరీ వారిని ఎదుర్కొంది. తమ సోదర గ్రామస్థులపై అత్యాచారాలు చేస్తూ, వారి [illegible] పోకుండా తమను ప్రతిఘటించే [illegible] మిలిటరీ సైనికులకు ధర్మాపురం రైతులు బుద్ధి చెప్పాలనుకున్నారు. [illegible] కుండా దూరంగా పోయి వడిసెలలతో రాళ్ళవర్షం కురిపించారు. [illegible] మిలిటరీ ఆగలేకపోయింది. వడిసెల రాళ్ళ దెబ్బలకు ఒక బ్రిటిష్ సైనికుని చేతిలోని తుపాకి పూర్తి క్రిందపడింది. మరొకని ఫుక్కుటోపి ఎగిరి 3 గజాల దూరంలో పడింది. మరొకడు దెబ్బ తట్టుకోలేక క్రిందపడ్డాడు. ఇదిచూచి మిగిలినవారు రైతులకు చేతులెత్తి దణ్ణాలుపెడుతూ, వడిసెల రాళ్ళు విసరవద్దని మొరపెట్టుకున్నారు. మరోప్రక్క కొందరు బ్రిటిష్ సైనికులు చెట్లచాటున దాగి రైతులపై తుపాకులు కాల్చారు. కాని ధర్మాపురం రైతులు భయపడలేదు. తుపాకిగుండ్లకు అందకుండా, ఎదిరించి పోరాడారు. వారి ముందు ఆ 60 మంది "సుశిక్షిత" మిలిటరీ సైనికులు నిలబడలేకపోయారు. తోక ముడిచి గ్రామంలోకి పారిపోయారు.

కడివెండి వీరుడు మందడి సోమిరెడ్డి

ధర్మాపురం రైతులు అక్కడికి రాకపూర్వం కడివెండి నుంచి 300 మంది ప్రజలు వచ్చారు. వారిని దేవరుప్పుల గ్రామంలోకి రాకుండా మిలిటరీ సైనికులు తుపాకులతో బెదిరించి వెనక్కి తరిమి కొట్టారు. కాని కొండలరెడ్డి నాయకత్వాన 30 మంది యువకులు మిలిటరీని ధిక్కరించి నిలబడ్డారు. ఆ 30 మందినీ వారు బలవంతాన అరెస్టు చేసి తీసుకుపోయారు.

వీరుడైన మందడి సోమిరెడ్డి న్యాయం కోసం పోరాడే తనపక్షానికి ఓటమిని అంగీకరించ దలచుకోలేదు. ఇద్దరకు తిరుగుమొగం పట్టిన ప్రజలనందరినీ ఉత్తేజపరిచాడు. వారికి నాయకత్వం వహించి సోదర దేవరుప్పుల ప్రజలకు సహాయంచేయడానికి ముందుకు నడిచాడు. మిలిటరీ మూకల తలపడింది. ఆ పోరాటంలో చెట్టుచాటున దాగి, ఒక బ్రిటిష్ సైనికుడు సోమిరెడ్డిని దొంగ చాటుగా కాల్చాడు. సోమిరెడ్డి పొట్టలో తుపాకిగుండు దూరింది. ఇంతలో ధర్మాపురం రైతులు వచ్చి మిలిటరీని తరిమికొట్టారు. వీరుడు సోమిరెడ్డి సూర్యాపేట ఆస్పత్రిలో మరణించాడు. కామారెడ్డిగూడెం వాలంటీరు కమాండరైన గోలి పాపిరెడ్డి కూడా సూర్యాపేట ఆస్పత్రిలోనే మరణించాడు.

భువనగిరి నుంచి 3 వేల మంది ఊరేగింపు

ఈ వార్తలన్నీ జనగామతాలూకాను ఆనుకొని వున్న భువనగిరి తాలూకా ప్రజలలో సంచలనాన్ని కలుగజేశాయి. నిరంకుశ నైజాం ప్రభుత్వపు మిలిటరీ చేసిన దురంతాలకు ప్రతిక్రియగా తాము సోదర జనగాము తాలూకా ప్రజలకు అండగా వున్నామని, తమ ఐక్యతా శక్తిని ప్రదర్శించాలని నిశ్చయించుకున్నారు. భువనగిరి, నర్మెట, మరిపడిగె మొదలైన గ్రామాలనుండి దాదాపు 3 వేల మంది రైతులు బ్రహ్మాండమైన ఊరేగింపుగా బయలుదేరి దేవరుప్పుల, కామారెడ్డిగూడెం ప్రాంతాలన్నీ తిరిగి ప్రదర్శనాలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా సోదరప్రజలకు తాము అండగా నిలుస్తామని ప్రకటించారు.

ఖబడ్దార్

సోమసుందర్

ఖబడ్దార్! ఖబడ్దార్!
నైజామ్ పాదుషాహో!
దానిసత్వ విముక్తికై
రాక్షసత్వ నాశముకై
హిందూ-ముస్లిం పీడిత
శ్రామికులు ఏకమైరి.
[illegible] స్వారీచేసే
దేశముఖుల ప్రతిఘటించి
ప్రజాకోటి పోరుతోంది!
ఒక పిడికిటి మరణిస్తే-
వేలకొలది ప్రభవింతురు!
ఒకనెత్తురు బొట్టులోనె
ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు!
ఖబడ్దార్! ఖబడ్దార్!!
సూర్యపేట, జాలేముల
వీరుల కాలే హృదయపు
ఆకలి కాంతించుతాయ్:
అమరుడు-మాకొమరయ్య
అనంతయ్య అనంతుడే.
అజేయులై ప్రకీర్తులై
చిరస్థాయి నిలుస్తారు!
చరిత్రలో చరిత్రలో
చిరస్థాయి వసిస్తారు!!
ఖబడ్దార్! ఖబడ్దార్!!
నైజామ్ కీచకుడా!
నీపీచమడింప ప్రజలంతా
ఒక పిడికిట, ఒక గొంతుక
ఒక మోతై ధ్వనిస్తారు!
ఒక శక్తయి జ్వలిస్తారు!!
మృతవీరుల స్మరిస్తారు!
నవయోధుల సృజిస్తారు!!
బానిస జన శల్యములను
పేర్చి కూర్చి నిర్మించిన
నీరాక్షస సింహాసన
మది గో గో కదులుతోంది!
మెషిన్‌గన్‌లు, మరఫిరంగి,
తుపాకులూ, విషవాయువు
ప్రజాశక్తి నాపలేవు!
ఖబడ్దార్? ఖబడ్దార్!!
తెల్ల పంది పేనలతో
ఆకిన్‌లెక్కు- పందికొక్కు-
త్రవ్విపెట్టు గోరీల్లో:
నిరవధికం, నిరంకుశం,
సహింపనీ, భరింపనీ,
ధీర ప్రజాకోటి కొరకు
త్రవ్వించే గోరీల్లో
నీ నిరంకుశత్వాన్నే
నీ అమానుషత్వాన్నే
పాతేస్తాం! పాతేస్తాం!!
పాతేస్తాం! ఖబడ్దార్!!
విశాలాంధ్ర ప్రజాస్వామ్య
మమరుస్తాం! ఖబడ్దార్!!

రషీద్ మియాను శిక్షించాలి

గార్ల జాగీరు ఆంధ్రమహాసభ కార్యదర్శి పి. సీతారామరాజుగారిలా వ్రాస్తున్నారు:

గార్ల జాగీరులో తహశీల్దారు తమ్ముడు రషీదుమియా అనే రౌడీ నిరంకుశత్వం ఎక్కువైనది. 6-10-46 తారీఖున చిలుకూరి శ్రీరాములుగారి భార్యను మానభంగముచేసి ఆమెయొక్క ప్రాణాలు తీసినసంగతి అందరకు తెలిసిన విషయమే. ఈకేసును స్థానిక పోలీసు న్యాయశాఖవారు విచారణచేసి, సాక్ష్యాలు తీసుకున్నారు. తర్వాత జాగీర్దారు గారు హైదరాబాదునుంచి వచ్చి స్వయంగా కేసు విచారణచేసి సరియైన సాక్ష్యాలు తీసుకున్నారు. తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు వచ్చి కేసును విచారణచేసినారు. నైజాం మంత్రిగారికి కేసునుగురించి తెలియజేయబడింది. కాని ఎన్ని జరిగినప్పటికీ ఇంతవరకు రౌడీపైన ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొనలేదు. పైగా కేసును మధ్యపడవేస్తోంది.

ఈ రౌడీ యింకా పెచ్చుమీరిపోయి 17-11-46 తారీఖున గార్లలో ఒక చాకలివానిని పిలిపించి మీ చాకలిపేటలో ఒక అందమైన యువతిని తీసుకరమ్మని నిర్బంధించాడు. ఆ చాకలివాడు "నాకు తెలియదుబాబు, నాకు ఈ పని చెప్పవద్ద"ని బ్రతిమిలాడితే, తీసుకురాలేదనిఇంటితలుపులు వేసి వానిని బాగా కొట్టాడు. ఇందువల్ల తెల్లవారి చాకలివాళ్ళు బట్టలు ఉతకకుండా సమ్మెచేశారు. తాసీల్దారే స్వయంగా వెళ్ళి తమ్ముని యొక్క తప్పు మధ్యపడుస్తూ "మీకు నేను తండ్రివంటివాణ్ని, అని, వాళ్ళకు బూటకపు మాటలుచెప్పి వాళ్ళతో రాజీచేసుకున్నాడు. కాని రౌడీ ఇప్పుడుకూడా కత్తిపట్టుకొని కొంతమంది గూండాలతో వీధులలో నిర్భయంగా తిరుగుతున్నాడు.

కాబట్టి యీ రౌడీపైన చర్య తీసుకొనేటట్లు, ఇకముందు ఇటువంటి దుర్మార్గాలు జరుగకుండా ఉండేటట్లు ప్రజలు ప్రభుత్వంపై వత్తిడి తీసికొనివచ్చి అందోళన చేయాలి.

మిలిటరీని వెంటనే తొలగించాలి - అత్యా

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు, 31

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు నైజాం ప్రభుత్వపు నిరంకుశ విధానాన్ని నిరసిస్తూ క్రిందిప్రకటన యిచ్చారు.

"హైద్రాబాద్ సంస్థానంలో ప్రజలమీద అధికారులు చేసే దుష్కృత్యాలను గూర్చి కొన్ని రోజులుగా నేనువార్తలు వింటున్నాను. సంస్థాన ప్రభుత్వోద్యోగులు, చిన్నవాళ్ళు, పెద్దవాళ్ళు, అదిపే దుండగాలను ప్రజలు ఎదిరించుకొంటున్నారు. బెజవాడనుండి ప్రచురింపబడే "ప్రజాశక్తి" పత్రిక తారీఖు, స్థలం, వ్యక్తుల పేర్లు మొదలయిన వివరాలతో నైజాం అధికారుల దుండగాలను గూర్చి అనేక వార్తలు ప్రకటిస్తోంది. వాటివల్ల స్పష్టంగా తెలిసేదేమంటే—

పచ్చులవిడిగా హత్యలు, దుండగాలు

"అకునూరు, మాచిరెడ్డిపల్లి మొదలగుల తరువాత నైజాంలో యూనియన్ దౌర్జన్యాలు మితిమీరుతున్నాయి. చట్టసమ్మతమైన - చట్ట వ్యతిరేకమైన హత్యలు, ఇండ్లు తగులబెట్టడం, దుండగాలు చేయించడం విచ్చలవిడిగా సాగుతున్నాయి, ఇప్పుడు నాకు చేరిన వార్తలనుబట్టి పాత సూర్యాపేట గ్రామంమీద(నల్లగొండజిల్లా) 500 మంది మిలిటరీ దాడిచేసి, గ్రామస్థుల్ని పశువుల మాదిరిగా హింసించారు. గ్రామస్తులలో ఒకరైన ఎస్. నరసయ్యను తుపాకులతో కాల్చిచంపారు. మిలిటరీ 150 లారీలతో, మర ఫిరంగులతో, జనగామ - సూర్యాపేట రోడ్డు మీద క్యాంపుచేసింది.

బాలేముల కాల్పులు

"తోగడ బాలేముల గ్రామంలో రిజర్వు పోలీసులు తుపాకులు కాల్చి, అనంతయ్య, మల్లయ్య అనే వారిని చంపిన వార్త విని, చాలా బాధపడ్డాను.

"హైద్రాబాద్ సంస్థానంలో ఆంధ్రమహాసభ పర్యాటకులైన, యితర రాజకీయపార్టీ నాయకులైన అనేక గ్రామాలలో పోలీసులు పేటాన్ని ప్రారంభించారు. ఆ సంస్థానంలో నేడు పౌరసత్వ హక్కులనేవి లేవు.

ప్రజానాయకులు కండ్లు తెరవాలి

"ప్రజాసంస్థలకుచెందిన నాయకులు, పత్రికల కండ్లు తెరవవలసిన సమయం వచ్చింది, సంస్థానానికి బయటవున్న న్యాయశాస్త్ర నిపుణులతో నైజాంప్రభుత్వం, ఒక ఉపసంఘాన్ని ఏర్పరచి, "ప్రజాశక్తి" పత్రిక ప్రచురించిన వార్తలపై విచారణజరపమని ఆందోళన చేయవలసియుంది అక్కడి ప్రజలు అనుభవించే బాధలను తొలగించడానికి, యదార్థపరిస్థితిని బయటి ప్రపంచానికి చెప్పడానికి యిదొక్కటే మార్గం.

మద్రాసు పత్రికలు
తగినంత శ్రద్ధ చూపడంలేదు

"ఈ దారుణ పరిస్థితినిగూర్చి మద్రాసులోని జాతీయ పత్రికలు తగినంత శ్రద్ధతో వార్తలను ప్రచురించకపోవడం విషాదకరమైన విషయం. "ప్రజాశక్తి" కమ్యూనిస్టు పత్రిక గనుక ఈ వ్యవహారమంతా కమ్యూనిస్టులకూ - నైజాం ప్రభుత్వానికి సంబంధించిన విషయమని భావించుట తగదు. నైజాం ప్రజలంతా ఒక్కసారి కమ్యూనిస్టులు అయిపోయారని నేనొక్కనాటికి నమ్మను. నైజాం ప్రభుత్వపు దమననీతికి గురి అవుతూన్న వారిలో కమ్యూనిస్టులు కానివారు నిరపరాధులైన ప్రజాసామాన్యం, వేలకొద్దీ ఉండి ఉంటారు.

విచారణకు ఉపసంఘం ఏర్పడాలి

"విచారణకు నైజాం ప్రభుత్వమే పర్యాటనను కానివనరకు మనం వేచియుండరాదు. ప్రజాశ్రేయస్సును కోరే కాంగ్రెసు, ముస్లింలీగు, ఆంధ్రమహాసభ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ మొదలైన సంస్థలవారంతా కలిసి, ఒక రాయబార కమిటీని నియమించవలసియుంది. ఆ కమిటీ నైజాం దురంతాలపై విచారణ జరిపి, ప్రజలకు తెలియజేయవలసి యుంది."

నైజాంసర్కారురా!

తిరునగరి రామాంజనేయులు

నైజాము సర్కారురా ఓరన్న
నాజీల మించిందిరా!
ప్రజారాజ్యానికై పోరాడు ప్రజలపై
రాక్షస వ్యక్తులు విడిచి పెట్టెనె
పోలీసు లారీలు పల్లెలే తిరిగాయి
యే యింట చూచినా ఏడుపుగోలలే
నాయకుల చూపుమంటూ ప్రజలను
నలిపివేగ కొడుతుండెరా!
చెంబులనుపట్టుకొని స్త్రీలపోతుంటే
చెంబులాగుకొని చీరె కొంగులుపట్టి
లాఠీలతో బాదెరా వీపులు
లావు సొమ్ములను ముడిచెరా
గ్రామనాయకులకై గడపగడపా వెదకి
ఇండ్లల్లో దొరబడియు యిష్టముగ
శోధించి
సొమ్ములను దోచారురా నాయకుల
చూపుమని కొట్టారురా
కిరోసినుయిండ్లల్లొ గాలించి తెప్పించి
కచ్చేరీవాకిట కుప్పవిప్పిగ పేర్చి
వాటికొచ్చారంటురా ప్రజలపై
దొంగ కేసులు పెట్టెరా
చేతిలో చిక్కినా రైతులందరి పట్టి
చేతివ్రేళ్ళలోన సూదులనుదిగగొట్టి
కాళ్ళ చెట్లకు గట్టిరా వూపుతూ
కటికి చెర్పులు కొట్టిరా
ఆడమొగయనుభేధ మావంతయును లేక
ముసలి పసిపాపలని యినుమంత
యును లేక
చిత్రవధ చేశారురా రాక్షసులు
మాత్రమే తాపారురా
యీచిత్రవధలకే విసిగి రక్షణలేక
ఏకమై ప్రజలంత యెదిరిపోరాడారురా
వీరతే చాటారురా తెలంగాణ
పేరు నిలబెట్టారురా
పర్కిటుల పై వాళ్ళ కాంతిరక్షణయందు
కాల్పులను చేస్తుంటె కాసింత భయపడక
కర్రలతో పోరాడిరా
కాల్పులకుగాయపడి వరిగారురా
తమ బాధ్యతమతీర్చి అమరదీక్షకరిగారు
మార్గదర్శకులోయి
మన కోర్కె నవలతకు
వారి ఆశయసిద్ధికై పోరాడ
ఏకమై రారండిరా!

తెలంగాణా ప్రజల స్వతంత్ర్య పోరాటానికి సర్కారు ఆంధ్రుల సానుభూతి

ప్రతినిధులను పంపడానికి నిర్ణయం

బందరు, నవంబరు, 25

తెలంగాణా ప్రజలపై జరుపు మిలిటరీ క్రూర హింసాకాండను ఖండించుచూ 24-11-48 న బందరు టౌనుహాలులో శ్రీ ఉమ్మెత్తల రామారావు (బి. ఏ. బి. ఎల్.)గారి అధ్యక్షతను సభ జరిగింది. సభలో కొల్లి రామకోటేశ్వరరావు (జిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి) యం. శ్రీహరిరావు (కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టుపార్టీ) గార్లు ఉపన్యసించారు.

నైజాంలో మన తెలుగుప్రజలమీద జరుగు అత్యాచారాలను చూచి వచ్చేటందుకై బందరు నుండి ఒక రాయబారవర్గమును పంపుటకు నిశ్చయించడమైంది. రాయబారవర్గమును పంపుటకు దానికి అవసరమైన ధనము వసూలు చేయుటకు ప్రస్తుతము ఒక అడ్ హాక్ కమిటీ యేర్పడింది అడ్ హాక్ కమిటీ యీ క్రింది వారున్నారు. 1. కాపూరి మద్దిరామయ్య (అడ్వకేటు) 2. దాశ యం. రామలింగేశ్వరరావు(యం.బి. బి.యస్.) 3. ఉమ్మెత్తల రామారావు (బి. ఏ. బి. ఎల్.) 4. పినపాల నాగభూషణం 5. శ్రీహరిరావు (కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టుపార్టీ) 6. జి. జగన్నాధరెడ్డి (జిల్లా విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి) 7. కొల్లి రామకోటేశ్వరరావు (జిల్లా విద్యార్థిఫెడరేషన్ సహాయ కార్యదర్శి) 8. పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి (ఎడిటర్ - ఆంధ్రకేసరి) 9. పేరయ్యశాస్త్రి (లా. విద్యార్థి) 10. బి. రామారావు (కార్యదర్శి ట్రేడు యూనియన్ కౌన్సిల్).

ఒరిస్సా ఆంధ్రనాయకుని విజ్ఞప్తి

బెజవాడ, నవంబరు 24

బెజవాడకు ఒరిస్సా ఆంధ్రసభ కార్యదర్శి శ్రీ వామనమూర్తి బి. ఎ. బి. యల్. గారు వచ్చిన సందర్భంలో ఆంధ్రస్వరాజ్యపార్టీ అధ్యక్షులు గుమ్మిడిదల సుబ్బారావుగారు అల్పాహార విందు చేశారు. సభకు పాటిబండ అప్పారావు గారు అధ్యక్షత వహించారు.

ఆ సందర్భంలో శ్రీవామనమూర్తిగారుయిలా మాట్లాడారు. "ఇతర రాష్ట్రాలలో తోటిఆంధ్రులు పడుతున్న బాధలు మీరు గ్రహించాలి. మా బలంపై మేము ఆధారపడి సర్వసాధారణ పౌరసత్వహక్కులు పొందగలం కాని మీరు కనీసం మాపోరాటాలకు సానుభూతిచూపాలి.

"నైజాంలోని ఆంధ్రులు ఘోరదురంతాలకు గురిఅవుతున్నారు. స్త్రీల సవమానపడుతున్నారు. పౌరసత్వ హక్కులులేవు. తెలంగాణా ఆంధ్రులకు సాయంచేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అక్కడి దారుణ పరిస్థితులను ఆంధ్రప్రజానీకానికి తెలియ చేయటానికి రాయబారలను పంపటం అవసరం. ఖరగ్‌పూర్‌లో జరుగనున్న రాష్ట్రేతరాంధ్ర మహాసభ యీపని చేస్తుంది" అన్నారు.

లక్నో ఆంధ్రుల నిరసన

లక్నో ఆంధ్రమహాసభ 10 వ తేదీ సాయంకాలం జరిపిన సమావేశంలో హైదరాబాద్ సంస్థానంలోని ఆంధ్రులపై జరుగుతున్న అమానుష నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ ఆ వార్తలను పత్రికలు సరిగా ప్రకటించకపోవుట విచారకరమని తీర్మానించారు.

నిరసన సభలు

బెజవాడ

24 వ తేదీని బెజవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ, కార్మికసంఘం, విద్యార్థి, యువజన సంఘము. పట్టణ మహిళాసంఘముయొక్క సంయుక్త యాజమాన్యమున గాంధీపార్కులో బహిరంగసభ జరిగింది.

సభకు ఆంధ్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు సి. వి. కె. రావుగారు అధ్యక్షత వహించారు.

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (ఎం. ఎల్. ఎ) గారు ఉపన్యసించుతూ, నైజాం నిరంకుశ ప్రభువు అండతో వేంకొంది ఎకరాలుగల దేశముఖులు, జాగీర్దారులు, రైతుకూలీలను క్రూర నిర్బంధ విధానంతో ఎలా కోసుకుంటూ ఉన్నదీ వర్ణించారు. నైజాం మిలిటరీ సూర్యాపేట మొదలగు ప్రాంతాలలో జరిపిన హత్యాకాండను తెలియచేస్తూ పోరాడ ప్రజల వీరోచిత ప్రతిఘటనకు జోహారు లర్పించారు.

తెలంగాణా ప్రజల పోరాటానికి అన్ని విధాల సహాయము చేయవలసిన ఆవశ్యకతను గురించి సభికులకు హెచ్చరించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణాలో ఇటువంటి దారుణహత్యాకాండ జరుగుతుంటే కాంగ్రెసు నాయకులు, తెలుగు దినపత్రికలు నోరు మెదపకుండుటను ఖండించి యికనైనా సోదర ఆంధ్రుల పోరాటానికి అన్ని విధాల సాయపడి విశాలాంధ్ర నిర్మాణానికి తోడ్పడ మివ్వవలసిందిగా కోరారు.

తరువాత, పట్టణ కార్మికనాయకులు మాలెంపాటి భాస్కరరావు నైజాం ప్రజల పోరాటానికి ఆర్థికంగా సాయపడవలసినదని తీర్మానం ఉపపాదించగా సభవారు ఏకగ్రీవంగాఆమోదించారు.

మరొక బహిరంగసభ

22 వ తేదీని బెజవాడ అన్సారీ పార్కులో వెల్లంకి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. కృష్ణాజిల్లా రైతుసంఘాధ్యక్షులు అనుమర్లపూడి సీతారామారావుగారు ఉపన్యసించారు. తెలంగాణా ఆంధ్రులపై నైజాం జరిపే రాక్షసకృత్యాలను ఖండించుచూ, మిలిటరీని ఉపయోగించకుండా అపవలసిందని తాత్కాలిక ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం గావించబడింది.

కాల్పులపై బహిరంగ విచారణ జరపాలి

నైజాం గ్రామాలపైకి పంపిన సైన్యాలను వెంటనేఉపసంహరించాలని, బాలేముల, సూర్యాపేట, దేవరుప్పుల కాల్పులపై బహిరంగ విచారణ జరపాలని ఈనెల 21 వ తేదీన నందిగామ తాలూకా కమ్యూనిస్టుపార్టీ, తాలూకా రైతుసంఘం, తాలూకా యువజన సంఘం తరఫున మద్రాసు ప్రధానికి, తాత్కాలిక ప్రభుత్వ అధ్యక్షునికి, మీర్జా యిస్మాయిల్‌కు టెలిగ్రాములు పంపబడ్డాయి.

బందరు విద్యార్థుల నిరసన

నైజాం, తిరువాన్కూరులలో హింసాకాండకు, కొచ్చిను విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జికి వ్యతిరేకంగా బందరు పట్టణ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన 19 వ తేదీన టౌనుహాలులో కె. వరోజనిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో జి. జగన్నాధరెడ్డి, కె. రామకోటేశ్వరరావు, కె. ఆర్. శేషగిరిరావుగార్లు మాట్లాడారు. తదనంతరము నైజాం, తిరువాన్కూరు ప్రజల పోరాటాన్ని బలపరుస్తూనూ, వారిపై జరుపు హింసాకాండకు తీవ్ర అసమ్మతి తెలుపుతూను, తీర్మానించారు.

పాలకొల్లు

18వ తేదీని పాలకొల్లు విద్యార్థి మహాసభలో నైజాం దురంతాలను నిరసిస్తూ తీర్మానించారు.

...చారాలపై బహిరంగవిచారణ జరగాలి

చీరాలలో బహిరంగసభ

తెలంగాణా ఆంధ్రులపై జరుగుచున్న దారుణ హింసాకాండను ఖండించడానికి, 20 వ తేదీని చీరాల విద్యార్థులు బహిరంగసభ జరిపారు. గండి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షతవహించారు. కె. గురవయ్యగారు నైజాం దురంతాలను వివరిస్తూ ఉపన్యసించారు. పోలీసు కిరాతక ఎత్తులపై బహిరంగ విచారణ జరగాలనీ, మిలటరీని తొలగించాలనీ కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి. తమ న్యాయమైన హక్కుల కోసం తుపాకుల నెదిరించి పోరాడుతూన్న తెలంగాణా ఆంధ్రులను అభినందించారు. కాల్పులకు గురియై వీరమరణం చెందినవారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

చెర్వుకొమ్ముపాలెం

21 వ తేదీని నందిగామ తాలూకా చెర్వుకొమ్ముపాలెంలో గుణ్ణం రామిరెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగింది. నైజాం గ్రామాల్లో వున్న మిలిటరీని వెంటనే తొలగించవలసినదిగా నైజాం నవాబుకు, కేంద్ర ప్రభుత్వంలో నెహ్రూకు తంతివార్తలు పంపారు. తెలంగాణా సహాయనిధికి 1 రూ. వాగ్దానాలు వచ్చాయి.

యంగ్రాయి

23 వ తేదీని గుంటూరుతాలూకా యంగ్రాయి గ్రామంలో నండూరు ఆంజనేయ రాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. బెల్లం కొండ వీరయ్యగారుపన్యసిస్తూ నైజాం తిరువాంకూరులలో జరిగే పోలీసు దౌర్జన్యాలను ఖండించారు. సంస్థాన ప్రజలకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఉప్పుగుండూరు

22 వ తేదీని జరిగిన గ్రామ యువజనసంఘ సర్వసభ్య సమావేశంలో నైజాం, తిరువాంకూరు సంస్థానాలలో ప్రజలపై జరిగే దారుణ చర్యలను ఖండిస్తూ పోరాటాలను బలపరుస్తూ తీర్మానించబడింది.

చుక్కపల్లివారిపాలెం

24 వ తేదీ సాయంత్రం కదియాల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను సభ జరిగింది. నైజాం నిరంకుశవిధానాన్ని ఖండిస్తూ తీర్మానం చేశారు.

ఆత్మకూరు

ఈనెల 16 వ తేదీనుండి 23 వ తేదీలోపల నెల్లూరుజిల్లా ఆత్మకూరు, వాసిలి, అప్పారావుపాలెం గ్రామాలలో బహిరంగసభలు జరిగాయి. జి. సి. కొండయ్యగారు ఉపన్యసిస్తూ హైద్రాబాద్ ప్రజాపుద్యమంపై జరిగే దాడిని ఖండించారు. ఈ సభలకు 2 వేలకుపైగా ప్రజలువచ్చారు.

పోడూరు

19 వ తేదీని జరిగిన నర్సాపురం తాలూకా పోడూరు గ్రామ మహిళాసంఘ సమావేశంలో నైజాం ప్రజలపైన, స్త్రీలపైన జరిగే అత్యాచారాలను ఖండిస్తూ తీర్మానించారు.

ఆచంట

16 వ తేదీని ఆచంట గ్రామంలోను, 17 వ తేదీని వేమవరం శివారు పశ్చమటపాలెంలోను, 18 వ తేదీని మినిమించిలిపాడు హరిజనపేటలోను బహిరంగసభలు జరిగాయి. ఈ సభలన్నిటిలోను నైజాంలో జరిగే దురంతాలను ఖండిస్తూ తీర్మానాలు గావించబడ్డాయి.

వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రకటన

సత్తెనపల్లి, నవంబరు 27

మనం మూడుకోట్ల ఆంధ్రులం. మనలో 90 లక్షలు నైజాంలోని తెలంగాణాలో యున్నారు. అచట వారు తెలుగులో విద్యలేక, పౌరశాలలు లేక వాటిని స్వేచ్ఛగా నిర్వహించుకునే హక్కులేక నైజాం నిరంకుశత్వంక్రింద బంధాల సంకెళ్ళలాలుగా నలిగి నడచిపోతున్నారు.

1930 లో నైజాం ఆంధ్రమహాసభను ప్రారంభించుకొని తెలంగాణా ఆంధ్రులు విద్యా, విజ్ఞానలకై కృషిసాగించారు. ఆంధ్ర పేరు సహించజాలనని ఆనాడే నైజాం నిరంకుశమంత్రి కర్నల్ ట్రెంచి హెచ్చరించారు. తెలంగాణాలోని ఆంధ్రులు గ్రంథాలయాలద్వారా, ఆంధ్రమహాసభద్వారా చైతన్యవంతులైనారు. పోలీసు, జాగీర్దారుల నిరంకుశత్వను సహించలేక పోయినారు. ఆర్థిక దోపిడీనుండి, రాజకీయ దాస్యంనుండి బైటపడుటకు ఆంధ్రమహాసభ ద్వారా ఉద్యమం-ఆందోళన సాగించారు. ఆంధ్ర మహాసభను శక్తివంతమైన 80 వేల సభ్యత్వంగల సంస్థను చేశారు. ఊహార కార్యకర్తలు వెలిశారు.

నైజాం ప్రభుత్వం రాజ్యాంగ సంస్కరణలు అమలు జరుపుతామని పెద్ద ప్రకటనలు ప్రారంభించింది. ఈ సంస్కరణలల్లో యేమీలేదని, పట్టి బూటకమని స్టేటు కాంగ్రెస్, ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలు బహిష్కరించినవి. సంస్కరణలను బహిష్కరిస్తే నిర్బంధాలు అమలుజరుపుట ప్రభుత్వపు దమననీతి యనేది మాంటాగ్యూ సంస్కరణలను బహిష్కరించినందుకు 1920 - 23 ల్లోను, రౌండు టేబుల్ సభను బహిష్కరించినందుకు, 1930 - 33 ల్లోను బ్రిటిషు సామ్రాజ్యవాదుల నిర్బంధాలకు గురియైన మనకు తెలియనిదికాదు. ఆనాటికన్నా ప్రజావెల్లువలు, జాతీయ చైతన్యం, స్వాతంత్ర్య కాంక్ష, త్యాగదీక్ష, విప్లవజ్వాలలు పెరిగిపోతున్నవి. వీటితోబాటు నిరంకుశుల నిర్బంధాలు మితిమీరుతున్నవి. 1919 లో ఒక్క జలియన్ వాలాబాగ్ చూచాం. ఈనాడి నైజాంలో గ్రామగ్రామాన జలియన్‌వాలాబాగ్‌లు కనిపిస్తున్నవి. గ్రామాల్లో మిలిటరీవారులు, పోలీసుల అత్యాచారాలు దుండగాలు మితిమీరినవి. తుపాకుల కాల్పులు, లాఠీచార్జీలు, అరెస్టులు, గ్రామదహనకాండ, నిత్యకృత్యాలు అయిపోయినాయి.

ఆమాయకులమీద సరే (ఆంధ్ర మహాసభ కార్యకర్తలను చూపండి' అని, (ఆంధ్రమహాసభ పడలండి' అని బాలలను మరపించే దుర్మాలు జరుపుతున్నారు. ఆంధ్ర మహాసభ రక్షణకై బందగీ సాహెబ్, కొమరయ్య, మల్లయ్య, అనంతయ్య, నరసయ్య, సోమిరెడ్డి గార్లు తమ ప్రాణాలను తుపాకీగుండ్లకు బలి యిచ్చారు. వేలకొలదిగా ఆంధ్ర ప్రజానీకం చుట్టుప్రక్కల గ్రామాలనుండి వచ్చి పోలీసు, మిలిటరీదారులనుండి ఒక్కొక్క గ్రామాన్ని కాపాడుకుంటున్నారు.

ఇది ఆంధ్రులకు జీవన్మరణ సమస్య. ఆంధ్రాభిమానానికి అగ్ని పరీక్ష. సామ్రాజ్యవాదులు నైజాంక్రింద కొంత, తమక్రిందకొంతగా మన ఆంధ్రులను విభజించారు ఈ దోపిడీని సహించలేక బ్రిటిషాంధ్రులం స్వేయరాష్ట్రానికి, స్వాతంత్ర్యానికి పోరుతున్నాం. 90 లక్షలమంది తెలంగాణాలో నైజాం నిరంకుశత్వంనుండి బయటపడి మూడుకోట్ల ఆంధ్రులుగా మనివలెనని విశాలాంధ్రలో బ్రతుకవలెనని ప్రజాస్వామిక హక్కులకై పోరుతున్నారు. ఇది మూడుకోట్ల ఆంధ్రుల పోరాటం. భారతస్వాతంత్ర్య సిద్ధికి ఆడ్డంకియైన నైజాం సంస్థానాధిపతితో ఆంధ్రులు పోరుతున్న స్వాతంత్ర్య పోరాటం.

ఆనాడు రాయలసీమలో కరువువస్తే, ఉత్తర విశాలలో 30 వేలమంది తిండిలేక చస్తుంటే ఆంధ్రజాతి నశించి పోతున్నదేయని అందరం కలిసి రక్షించుకున్నాం. ఈనాడు మానభంగాలతో, మిలిటరీ తుపాకుల కాల్పులతో పోలీసు నిరంకుశత్వంతో ఆహుతి అయిపోతున్న 90 లక్షల ఆంధ్రులను రక్షించుకోవడం మన విధి.

(మిగతా 12 వ పేజీలో)

నైజాంలో స్త్రీలపై జరిగే నీచకృత్యాలు

ప్రభుత్వమే ప్రోత్సహించుతోంది

మహిళాసంఘాలన్నీ ఐక్యాందోళన లేవదీయాలి.

సూర్యాపేట, నవంబరు 2౦

నల్లగొండజిల్లా మహిళాసంఘ అర్గనైజర్లు శ్రీమతి డి. ప్రియంవద, డి. శశిరేఖ, బి. స్వరాజ్యంగార్లు ఈక్రింది ప్రకటనచేస్తున్నారు.

నైజాంలో ప్రజలు తమ హక్కులకై చేస్తున్న పోరాటంలో స్త్రీలుకూడ ప్రధానపాత్ర వహిస్తున్నారు. దేశముఖులు, మరి స్థానిక పెత్తనదార్లు - స్త్రీలపై జరిపే నీచకృత్యాలు అవమానాలు మితిమీరిపోతున్నాయి. తమ కుటుంబాలు జమీందారి దోపిడీకి గురియై నాశనమై పోతున్నవని తెలుసుకున్నారు. అందుచే దైన్యస్థితికి కారకులైన జమీందార్లను అంతమొందించుటకు నడుముకట్టి ముందుకు అడుగు వేస్తున్నారు.

ప్రభుత్వం ప్రజలవైపు కన్నుతెరచి చూడ లేదు. అకునూరు మాచిరెడ్డిపల్లెల్లో స్త్రీలను బహిరంగా చెరచిన పోలీసులను శిక్షించలేదు. పైగా అవి యదార్థవిషయాలు కావంటూ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నది. దినదినము ప్రభుత్వపాలన నాజీలకన్న మించిపోవుచున్నది. స్త్రీల ధన మాన ప్రాణాలకే రక్షణలేకుండా పోవుచున్నది. స్త్రీలకు జరిగే అవమానాలను చూస్తే ప్రత్యక్షంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టపడుతున్నది. ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్న జమీందార్లను కూడకట్టుకొని మిలిటరీని గ్రామాలపై తోలి దాడిచేస్తూ ప్రజలను అడవులపాలు చేస్తున్నది. అకస్మాత్తుగా ఇట్లు మిలిటరీలారీలు గ్రామాల్లోకి వస్తుంటే యాన్ని స్త్రీలు తమ చంటిబిడ్డలను చంకబెట్టుకొని అర్ధరాత్రివేళ అడవులు పడుతున్నారు. ఈ సందర్భమున శింగారం నివాసియగు ఒక యువతి గర్భిణిస్త్రీ అడవిలో ప్రసూతి అయినది. ఆమెకు యేవిధమైన సహాయం లేక ఎంత బాధపడినదో వూహించలేము.

పాత సూర్యాపేటలో స్త్రీలకు నన్నీ పోట్లు

15 వ తేదీ ఉదయం 500 వందల మిలిటరీ పాత సూర్యాపేటను చుట్టుముట్టి ప్రజలపై ఘోరముగా లాఠీచార్జీ కాల్పులను జరిపినారు. కాల్పులకు ముగ్గురు పురుషులు గురియైనారు. ఒకరు చనిపోయినారు. 175 మందిని అరెస్టు చేసి తీసుకపోతుండగా - స్త్రీలు తమ పురుషులను నాజీల చేతులనుండి విడిపించుకొనుటకై పోరాటంలో పాల్గొన్నారు. స్త్రీలను భయపెట్టుటకు అరెస్టు చేసిన పురుషులను క్రింద వడవైచి పశువులను హింసించినట్లు హింసించినారు. కాని అయినప్పటికి స్త్రీలు మిలటరీని ఎదుర్కొనపోయినారు. ప్రాణమున్నంతవరకు పురుషులను పోనివ్వమని గట్టిగా నిలబడి ఎదిరించారు. మిలిటరీ స్త్రీలపై లాఠీచార్జి చేసింది. క్రిందపడిన పురుషులపై స్త్రీలను పడవేసి చావ మోదారు.

ఈ లాఠీచార్జీలో 30 మంది స్త్రీలకు గాయాలు తగిలినవి. 16 మంది స్త్రీల పిరుదులపై తీవ్రముగా కొట్టారు. 17 మంది స్త్రీలకు తలలు పగిలినవి. కొందరు స్త్రీలను కొట్టితే గాజులు పగిలి రక్తాలు కారినవి. తుపాకుల మడిమతో బాదితే స్త్రీల కాళ్ళు చేతులు వాచినవి సామ లచ్చమ్మ 9 మాసముల గర్భిణి స్త్రీ. ఆమెను నడుముపై కొట్టితే ఇంతవరకు నడవటంలేదు. సామ వెంకమ్మను కత్తితోతలపై పొడిచారు. గౌరమ్మ అనే కోమటి స్త్రీని వీపుపై పొడిచారు. మిలిటరీ అరెస్టు చేసిన పురుషులను కొట్టుచుండగా పురుషులకు దెబ్బలు తగులకుండా స్త్రీలు చంటి పిల్లలను వాళ్ళకు రక్షణగా ఎగుర వేశారు.

స్టేటు మహిళా నాయకురాండ్రు ఏమి చేస్తున్నారు?

సోదరీమణులు నైజాం నాజీ హింసలకు గురి అవుతుంటే స్టేటు ఆంధ్రమహిళాసభ నాయకురాండ్రు ఏమి చేస్తున్నారు? వినోదాలలో మునిగి నవాబుల భార్యలతో విందులు కుడుస్తు కబుర్లతో కాలం వెళ్ళబుచ్చుటమేనా వీరి కార్యక్రమం?

ఈనాడు ప్రభుత్వ నిర్బంధ విధానంవల్ల స్త్రీలు యేవిధంగా బాధపడుతున్నారో ఒకసారి ఆలోచించాలి. సంవత్సరమునకు ఒకసారి మహిళాసభ జరిపి కొన్ని సమస్యలు చర్చించినంతమాత్రాన మన ఆశయము నెరవేరదు. స్టేటు మహిళాసభ ఆశయము నెరవేరాలంటే వేటికైనా అందరము కదలి మనతోడి సోదరీమణులపై జరిగే దురంతాలను ఖండిస్తు ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా మహిళా సంస్థలన్నీ ఐక్య ఆందోళన లేవదీయ్యాలి.

ప్రభుత్వానికి హెచ్చరిక

ఈనాడు మిలిటరీ గ్రామాలలో పడి పోలీసురాజ్యాన్ని స్థాపించి స్త్రీల ధన, మాన, ప్రాణాలకే ప్రమాద పరిస్థితులు కల్పిస్తున్నవి. ఏ దేశములో లేనంతగా నైజాం పరిపాలనలో స్త్రీలు కష్టాలు అనుభవిస్తున్నారు. ఇకముందైనా ప్రభుత్వం జాగ్రత పడకపోతే పరిస్థితులు విషమిస్తాయి. స్త్రీలుకూడా ప్రజా పోరాటాలలో పాల్గొని ప్రాణాలను సహితము ఎదురొడ్డి తమ పరువు ప్రతిష్ఠలను కాపాడుకోగలరు.

నిర్బంధాలు ప్రజలశక్తిని నిరోధించలేవు

సూర్యాపేట తాలూకాలో ప్రజలు ముందుకు సాగిపోతున్నారు

తెలంగాణా ప్రజలలో వస్తున్న నూతన చైతన్యాన్ని, తమ హక్కుల కోసం వారు సాగించే పోరాటశక్తిని, ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి నైజాం ప్రభుత్వం మిలిటరీ దాష్టీకాన్ని నెలకొల్పింది. ముఖ్యంగా సూర్యాపేట జనగామ తాలూకాలపై కేంద్రీకరించి రైతులపై అనేక దారుణ కృత్యాలు చేస్తోంది. అయినా ప్రజలు భయపడటంలేదు. తమ సంఘాలను రక్షించుకుంటూ, గ్రామాలలో తమ హక్కులకోసం పోరాటాలు సాగిస్తూనే వున్నారు. విజయాలు సాధిస్తున్నారు. ముందుకు వెళ్తున్నారు.

ఇటీవలంగా సూర్యాపేట తాలూకాలో పెద్ద జమీందారు జన్నారెడ్డి, ప్రతాపరెడ్డి, పారిజాతరావులకు చెందిన గ్రామాల్లో ప్రజల విజయాలు కొన్ని ఈ క్రింద ఇస్తున్నాం. ఇవన్నీ దాదాపు ఒక నెల కాలంలో జరిగిన సంఘటనలే.

★

...ప్రతాపరెడ్డి పొగాకు పంట ... ప్రతి సంవత్సరము రైతులను ... ప్రకారం అమ్మించేవాడు. ... బెల్లం కొట్టి ... పొగాకు ... 24 గంటలు ... సాంప్రదాయాలు కొన్ని సంవత్సరాలనుంచి నడుస్తున్నవి. కాని ఇప్పుడు ప్రజలు ఆంధ్ర మహాసభ ద్వారా గ్రామసంఘం స్థాపించుకొని ఎర్రజెండా క్రింద ... పోరాడుతున్నారు. ... పూర్తిగా నశించిపోయినవి.

నూతనకల్లు

నూతనకల్లు గ్రామంలోనూ ప్రజలు ఆంధ్ర మహాసభ ద్వారా వెట్టిచాకిరి పూర్తిగా మానివేశారు. ఎర్రజెండా క్రింద నిలబడి ...

జమీన్‌దారు జారుకున్నాడు

వెలువడింది "ఇండొనేషియా"

పట్వారీ ఆటలు సాగడంలేదు

భువనగిరి తాలూకా ప్రజలలో చైతన్యం

సాలీలను బెదరించాడు

మంచినీళ్ళ బావిని పూడ్పించాడు

ఉద్యోగులకు లంచాలు

కౌలుదార్లపై దాడి

ప్రజలకు విజ్ఞప్తి

యావిటీ కేఫ్

నిరంకుశ విద్యాలయాధికారుల కుట్రలు

భగ్నం చేయుటకు విద్యార్థులందరూ ఐక్యమవుదాం

యస్. వి. నరసయ్య
అ॥ భా॥ విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి

డిటెన్షను వ్యతిరేకంగా రాష్ట్రంలోని విద్యార్థులందరూ కార్యాచరణకు దిగారు. ఈ పరీక్షల విధానం అంతంచేయబడు వరకు తమకు విశ్రాంతి లేదని ప్రతిజ్ఞపూనారు. అక్టోబరు 18 న "డిటెన్షన్ వ్యతిరేకదినం" క్రింద రాష్ట్రమంతటా సభలు, సమ్మెలు, ప్రదర్శనలు జరుపబడినవి. ఈ సమస్యలపై విద్యార్థులనునిర్బంధించిన గుంటూరు ఏ. సి. కాలేజి ప్రిన్సిపాలుకు, బందరు హిందూ కాలేజి ప్రిన్సిపాలుకు, ఏలూరు హైస్కూలు హెడ్‌మాష్టరుకు పాఠం నేర్పారు. కాని యింత ఆందోళన జరిగినా, విద్యావిధానం నుండి డిటెన్షన్లు ఎత్తివేయబడలేదు. ఈ ఆందోళన ఫలితంగా, వెనుక డిటెన్షన్లుండవలయునన్న విద్యాశాఖామంత్రి గూడ ఒక మెట్టు దిగవలసివచ్చింది. నవంబరు మొదటి వారంలో మద్రాసులో విద్యా మహాసభలో ఉపన్యసించుతూ, యిందులో కొన్ని లోట్లున్నవనీ విద్యార్థులచేయు ఆందోళనను శ్రద్ధగ ఆలోచించవలయుననీ, ఆయన అంగీకరించుట జరిగింది.

మాత్రమే ఉంటుందనీ ఉపాధ్యాయుడు ప్రకటించాడు. ఈసంగతి ప్రిన్సిపాలుకు తెలిసింది. ఇట్లయితే హెచ్చుమంది తప్పేదెలా, అందుకని మధునటరోజు ఉపాధ్యాయునితో చర్చించి నోటీసు పంపాడు పరీక్షలకొక "వెలుపలు" పోర్షనుమాత్రమేగాక, మొత్తం 1½ సం॥ లో పూర్తిచేయబడిన పోర్షనంతా పరీక్షకుంటుందని తెలియజేశాడు. పూర్తి అయిన విభాగములో "వేదిమి" కూడా ఉన్నది. దీన్ని విద్యార్థులు బాగా చదివారు. ...

వార్నింగు ఇవ్వమని ఒక సర్క్యులరు పంపాలి."

ప్రిన్సిపాళ్ళకింకా యీ క్రింది సలహాలివ్వాలి

"విద్యార్థులకు విధించు శిక్షలు యూనివర్సిటీ కాలేజీలలోని విద్యార్థులను శిక్షించుటకుపయోగించు ఆర్డినెన్సుల (రూల్సు) ప్రకారము ఉండాలి."

యే చిన్న కారణము చూపియైనా విద్యార్థిని వెళ్ళగొట్టవచ్చును. విద్యార్థి బయట వున్న యే విద్యార్థి సంఘంలో చేరినప్పటికీ యెట్టి హెచ్చరిక లేకుండానే ఆ విద్యార్థిని ప్రిన్సిపాలు కాలేజీనుండి వెళ్ళగొట్టవచ్చును యూనివర్సిటీ ఆర్డినెన్సులు విద్యార్థులకిచ్చు బహుమతి యిదే.

రూల్సు ప్రకారం "సమ్మె నాయకులకు వారి అనుచరులకు కఠినమైన శిక్షలు విధించాలి. సమ్మెకాలంలో కాలేజీకి రాని విద్యార్థుల ...

... కాని యిప్పుడో, మనం డిటెన్షన్ విధానమును రద్దు చేయువరకు సిండికేటు ఈసామ్రాజ్యవాద భావముతో కూడుకొనిన తీర్మానమును రద్దు చేయువరకు నిద్ర పోరాదు. కలసి పోరాడాలి. కాని ఇందరులో జరుగుతున్నదేమిటి? ప్రిన్సిపాలు దయ్యంవలె ఎదురుగా కప్పించు చున్నాడు. విద్యార్థి కాంగ్రెసు నాయకులు ఐక్యతతో పోరాడిన సమ్మెకమిటీని రద్దు చేయుటకు పూనుకున్నారు. అధమం డిటెన్షన్ సమస్య తేలేవరకైనా సమ్మెకమిటీ నుంచుదామని సూచించిన విద్యార్థి ఫెడరేషన్ వర్కర్ల సూచనలను ప్రక్కకు నెట్టారు. ఇందరు ప్రిన్సిపాలు కింతకంటె సంతోషకరమైన వార్తయున్నదా? విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు—సమ్మెకమిటీలో సభ్యులుగాయున్న విద్యార్థికాంగ్రెసువారిని వ్యక్తిగతంగా కలుసుకొని చర్చించగా, సమ్మెకమిటీని రద్దుచేయరాదనీ, మరియొక పోరాటమునకు సిద్ధపడవలయుననీ, అందరంగీకరించారు. ...

బందరు ప్రిన్సిపాలు చర్యలు

సిండికేటు నిరంకుశ తీర్మానం

కొన్ని మచ్చుతునకలు

'కార్మికతగాదాల బిల్లు' శాసనం కారాదు!

సమ్మెహక్కును నిషేధిస్తుంది
పెట్టుబడిదార్లను బలపరుస్తుంది

సి. వి. కె. రావు
(ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు)

సెంట్రలు ఎసెంబ్లీ సమావేశములో కార్మికతగాదాబిల్లు నొకటి తాత్కాలిక ప్రభుత్వపు లేబరు మెంబరగు శ్రీ జగజీవన్‌రామ్ ప్రవేశపెట్టారు. వర్ఫం తదనంతరం సెలక్టు కమిటీ విచారణకు పిమ్మట 1,1947 వరకు గడువుయిస్తూ బిల్లును మెజారిటీ ఆమోదించింది. ఎసెంబ్లీలోని కార్మికసభ్యులందరూ (కాంగ్రెసు, లీగు మినహాయించి) యీ బిల్లును ఎదుర్కొన్నారు.

వైస్రాయి కోరినబిల్లే యిది

అసలు ఈ తగాదాబిల్లు కాంగ్రెసు-లీగుల తాత్కాలిక ప్రభుత్వములోకి రాకపూర్వము, వైస్రాయి కార్యనిర్వాహక సభ్యులు తల పెట్టిన శాసనమే. కార్మికసంస్థలకు వ్యతిరేకంగా దీనిని శాసనము చేయాలని తలపెట్టడం చాల శోచనీయమైన విషయము. జగజీవనరామ్ సహితము, యీ బిల్లులోని సూత్రాలు కొత్తవేమీ కావని ఒప్పుకున్నారు. యుద్ధసమయాల్లో వైస్రాయి ప్రత్యేక ప్రాయాన్ని కాలదన్ని, నిరంకుశంగా అమలు పెట్టిన "దేశరక్షణ చట్టము"లోని 81 ఎ. రూలు ముఖ్యసూత్రాన్ని తీసుకొన్నామన్నారు. కార్మికసంస్థల తలపై పెట్టుటకు, వైస్రాయి ఆయుధాన్ని యింకా పదునుచేయుటకు ఒకటి రెండు కొత్త సూచనలు, ఈబిల్లులో పెట్టబడ్డాయి.

సమ్మెలను నిషేధిస్తుంది

ఈబిల్లు ఉద్దేశమేమిటి? పైకిమాత్రము బిల్లు "సదుద్దేశాలు" కలిగిన శాసనముగనే కనిపిస్తుంది. పారిశ్రామిక తగాదాలను "పరిశోధించుటకు, పరిష్కరించుటకు" ఉపయోగపడేటట్లు ఉద్దేశము తెలుపబడింది. ఈ "పరిశోధన, పరిష్కారము" కార్మికసంఘాలపైన గొడ్డలిపెట్టు అవుతుంది. సమ్మెహక్కును యీబిల్లు పూర్తిగా నిషేధిస్తుంది. అవసరపు పనులకు సంబంధించిన వృత్తులలో (Utility Services) సమ్మెలను మొదట నిషేధిస్తుంది. అంటే రైల్వేలు, పోస్టు, టెలిగ్రాఫులు, మున్సిపలు, ఎలక్ట్రిక్, నీటిసప్లయి, రవాణాలు వగైరా పనుల్లో సమ్మెలను నిషేధిస్తుంది. యింక సెంట్రలు ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టే ఏ యితర వృత్తులైనా అవసరపనులను కలంపోటుతో నిర్ణయించి, సమ్మెలపై నిషేధాజ్ఞ జారీచేస్తుంది.

యింతకుముందే నిరంకుశ బ్రిటిష్ పరిపాలకులు సమ్మె హక్కును తృణీకరించాలని చూచారు. యుద్ధానికి పూర్వము ట్రేడ్ డిస్పూటు చట్టాన్ని (1927) పెట్టి కొన్ని పరిశ్రమల్లోని సమ్మెలే లేకుండా, సానుభూతి సమ్మెలు, రాజకీయ సమ్మెలంటూ తరగతులు చేసి సమ్మెలపై దాడిచేసే శాసనాన్ని అమలు పెట్టారు. కాని అది యిప్పటికి బుట్టదాఖలై కూర్చుంది. తరువాత యుద్ధపు రోజుల్లో వైస్రాయి నిరంకుశ రూలు తెచ్చి సమ్మెలను నిషేధించారు. ఇది బ్రిటిష్ పరిపాలకుల సాంప్రదాయము. కాని కాంగ్రెసు లీగు తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు తిరిగి తియ్యని మాటల్లో కార్మిక ఉద్యమాన్ని నాశనము చేయడానికి తెల్ల ప్రభువుల సాంప్రదాయాన్ని పునరుద్ధరిస్తున్నారంటే. యిది ప్రజాఉద్యమాల సాంప్రదాయానికే విరుద్ధం. ఢిల్లీలో అధికారాన్ని కాంగ్రెసు-లీగ్‌లను తమతో భాగస్వాములను చేస్తున్న బ్రిటిష్ లేబరు ప్రభుత్వము సహితము, తమ దేశములో ట్రేడ్ యూనియన్ ఉద్యమము యొక్క ఆందోళన మూలంగా ట్రేడ్ డిస్పూటు ఆక్టుయొక్క అనహ్యాకరమైన యీ భాగ్యము మార్చివేస్తున్నారు. ఇప్పుడున్న సాంఘిక, ఆర్థిక పరిస్థితిలో, పెట్టుబడిదారునికి పూర్తి స్వేచ్ఛ నిచ్చి, అధిక లాభాలుచేకూర్చి, కష్టజీవుల జీవితము దుర్భరము చేస్తున్న సమయములో, సమ్మెహక్కుకే కార్మికుని హక్కుల గురించి బేరమాడే ఆయుధమైంది. అంతర్జాతీయ కార్మిక ఉద్యమము సహితము, యీ సమ్మెహక్కును ప్రభుత్వము త్రుంచటానికి వీలులేకుండా వీరోచిత పోరాటాలు చేసింది. అదికాక, మన కాంగ్రెసు లేబరు మంత్రులు సమ్మెకు కార్మికుల బాధ్యతలేదన్న విషయము గ్రహించలేకపోవడము కార్మిక సమస్యపై పూర్తి అజ్ఞానమనే చెప్పాలి. సమ్మెను బహిష్కరించడం మంచే పెట్టుబడిదారుని సంతృప్తిపరచడమన్న మాట.

బలవంతపు తీర్పు

బిల్లులోని 2 వ భాగము మధ్యవర్తి తీర్పును బలవంతముగా కార్మికులపై రుద్దుతుంది. ఒక హైకోర్టు జడ్జీని మధ్యవర్తిగా నియమించి, తీర్పు యిప్పించి దాన్ని కార్మికులపై శాసనబద్ధము చేస్తారన్నమాట. ఇప్పటి తీర్పుల "నిష్పక్ష దృష్టి" కార్మిక సంఘాలకు పూర్తిగా విశదమైందే. ఇప్పటి అనుభవము తగాదాకు కారణమైన ముఖ్యవిషయము మినహాయించి చిల్లరవిషయాలపై తీర్పు నిచ్చి, కార్మిక పోరాటాన్ని దెబ్బతీయుటకు యీ మధ్యవర్తి కోర్టులు ఉపయోగపడుతున్నవి. తీర్పులు సహితము పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటున్నాయి. ఈ ప్రభుత్వ కోర్టులు శ్రమజీవుల యొక్క జీవితపరిస్థితి, హక్కులను అర్థము చేసుకొనేవికావు. "తీర్పు" పేరుతో కార్మిక హక్కులను, ఉద్యమాన్ని దెబ్బతీయుటకు నిరంకుశ అధికారము, కోర్టులు, ప్రభుత్వము తీసుకోవడము కార్మికఉద్యమము సహించదు.

జగజీవన్‌రామ్ తన అసెంబ్లీ ఉపన్యాసములో "కార్మికులకు యజమానులకుసరియైన వాతావరణం ఏర్పర్చ"డానికి ఈ పద్ధతులు అవలంబిస్తున్నానన్నారు. ఇదే నిజమైతే యిప్పటి కోర్టుల "నిష్పక్షదృష్టి" తెలిసిన ఏ వ్యక్తి అయినా తీర్పును కార్మికులపై బలవంతముగా రుద్దుటకు అంగీకరిస్తారా? ఈ కోర్టులలో వృధా కాలయాపన చేస్తూ, ముఖ్య సమస్యలనువిడచి, పెట్టుబడిదారుల కోరికె. అనుకూలంగా తీర్పులు ఇవ్వబడుతున్నవి. ఇటువంటి తీర్పు కోర్టులను, పెట్టుబడిదారులు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తారు. కార్మిక ఉద్యమము మాత్రము బలవంత తీర్పులను ఏపరిస్థితుల్లోనూ అంగీకరించదు.

వర్క్సు కమిటీ

బిల్లులోని మూడవ ఆంశము పరిశ్రమలోని కార్మికులకు వర్క్సు కమిటీలను నియమించడమన్నమాట. ఈ కమిటీల్లో కార్మిక ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు ఉంటారట. ఈ వర్క్సు కమిటీల ద్వారా కార్మికుల ప్రతినిధి సంస్థయగు ట్రేడ్‌యూనియనులను దెబ్బతీయుటకు చక్కని అవకాశము. కాంగ్రెసు లేబరుమెంబరు పెట్టుబడిదారులకు శాసనరూపాన ప్రసాదిస్తున్నాడు. ట్రేడ్‌యూనియనులకు వ్యతిరేకంగా వర్క్సు కమిటీలపై పారిశ్రామిక గుత్తదారులు చాలకాలమునుండి కలలుగంటున్నారు. ట్రేడ్‌యూనియనుల మాత్రము యీ మోసపుమార్గానికి అవకాశమివ్వలేదు.

కార్మికుల జీవితహక్కులగురించి లేదు

ఈపైబిల్లునుబట్టి, కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వములోకి పోయినతోడనే కార్మికుల హక్కులగురించి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలు మరచినట్లుంది. ఈబిల్లు కార్మిక ఉద్యమానికి, కార్మిక హక్కులకు గొడ్డలిపెట్టు. దీన్ని భారతకార్మికవర్గమంతా వ్యతిరేకిస్తుంది. ఉద్యమాన్ని ఒక 20 సంవత్సరాల వెనకకు తీసుకుపోడానికి ఈబిల్లు ప్రయత్నిస్తుంది. కార్మికుల శ్రేయస్సు కోరేటట్లయితే కార్మికులయొక్క జీతాలు, కరువుభత్యాలు, జీవిత సౌకర్యాలను కాపాడేశాసనము తక్షణమే తీసుకురావాలి. సమ్మెలను నిషేధించరాదు. తీర్పులు శాసనబద్ధము కారాదు. పరిష్కారానికి తీర్పులుకావలసివస్తే కాని తీర్పు కోర్టులు నియమించే టప్పుడు, వాట్లముందు నిర్ణయించే సమస్యలు వచ్చినప్పుడు, కార్మిక సంఘాలయొక్క పూర్తి ఆమోదానికి అవకాశముండాలి. సమ్మెను నిషేధించి తీర్పుచెప్పడము సంకెళ్ళువేసి తైళ్ళతో ఒర్పుండించడమే అవుతుంది.

కార్మిక ద్రోహపుబిల్లును ఆపండి

నేడు కార్మిక ఉద్యమ ఉనికికే భంగకరమగు క్లిష్టపరిస్థితి అన్నిమూలలనుండి వ్యాపిస్తుంది. కార్మికులను అణగద్రొక్కే యిటువంటి బిల్లులు శాసనము కాకుండా ప్రజాఉద్యమాలన్నీ ఏకమై ఆందోళన చేయడమే కాకుండా, దేశస్వాతంత్ర్యం కాంక్షించే వ్యక్తులందరి సహాకారముతో పనిచేయాలి. ప్రతి కార్మికుడు యీబిల్లును ఎదుర్కోవాలి. ప్రతి ట్రేడ్‌యూనియన్ యీబిల్లు శాసనము కాకుండా తీవ్రమైన ఆందోళన సాగించాలి.

నిరంకుశ తిరువాంకూరు ప్రభుత్వానికి ప్రకాశం మంత్రివర్గ మద్దతు

కమ్యూనిస్టు శాసనసభ్యుని ఖండన

నవంబరు 21 వ తేదీనుంచి, మలబారు జిల్లాలో "సంస్థాన రక్షణచట్టాన్ని" అమలుజరుపుతూ మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వం చేసినప్రకటనపై మద్రాసు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారీ క్రిందిప్రకటనచేస్తున్నారు.

"ప్రభుత్వ ప్రకటన ప్రకారం తిరువాన్కూరు ప్రజా పోరాటానికి సహాయం చేయడానికి ఎవరూ సంస్థానంలోకి పోకూడదని, సభలు ప్రదర్శనాలు జరపకూడదని నిషేధించబడింది.

"దీనినిబట్టి మనకు ఒక విషయం స్పష్టమవుతుంది. తిరువాన్కూరు దయ్యాలు సర్ సి. పి. కి ప్రకాశం మంత్రివర్గం సహాయం చేస్తోంది. సర్ సి. పి. సంస్థాన ప్రజలపై అతి క్రూరమైన హింసావిధానం అమలు జరుపుతున్నాడు. అయినా ఆలుకు ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని అణచలేక పోతున్నాడు. ఈ ముష్కర పరిపాలనను వ్యతిరేకించి ప్రజలు పోరాడుతున్నారు. మన బ్రిటిష్ ఇండియాలోని ప్రజల సహాయాన్ని వారపేక్షిస్తున్నారు. కాని మన కాంగ్రెసు మంత్రివర్గం తిరువాన్కూరు ప్రజలకు సాయం చేయకపోయే, ప్రజలను అణచుచున్న సంస్థానాధీశులకు మద్దతునిస్తోంది.

"ఈపని చేసినందుకు. సర్. సి. పి. తిరువాన్కూరు ప్రభువు మన ప్రకాశంగారికి పొగడ్తలు కురిపించవచ్చు. కాని మన ఆంధ్రకేసరి చేసినదానికి ప్రజలు మాత్రం సంతసించరు. నిరసిస్తారు.

"మీరట్ కాంగ్రెసు మహాసభ సంస్థాన ప్రజాపోరాటాలవట్ల సానుభూతి తెల్పుతూ తీర్మానించింది. ఆ "సానుభూతిని" మన మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గం ఈవిధంగా సంస్థాన ప్రభువులకు రక్షణనిచ్చే చట్టాలను అమలు జరపడంద్వారా చూపుతోంది.

అసెంబ్లీకి తీర్మానం

మద్రాసుఅసెంబ్లీలో యీక్రింది తీర్మానం ప్రతిపాదించుటకు కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నోటీసిచ్చారు:

"ఈ రాష్ట్రంనుంచి రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నుకోబడిన ప్రతినిధులను సామ్రాజ్యవాదుల ప్లానుకు వ్యతిరేకంగా తీవ్రంగా కొనసాగింపు పోరాటం సాగించమనీ, దీనికోసం రాజ్యాంగ నిర్మాణసభలో ఈక్రింది తీర్మానాన్ని ఉపపాదించవలసిందిగా మద్రాసు అసెంబ్లీ కోరుతూఉంది.

(1) భాషా సంస్కృతుల ననుసరించి ఏర్పాటుచేయబడిన రాష్ట్రాలతోనే భావిభారత రాజ్యాంగాన్ని ఏర్పరచాలి. దీనికోసం రాజ్యాంగ నిర్మాణసభ ప్రారంభంలోనే ప్రస్తుత మున్న రాష్ట్రాల సరిహద్దులను భాష, సంస్కృతిని అనుసరించి పునర్నిర్మాణం చేసేందుకుగాను సరిహద్దు నిర్ణయ సంఘాన్ని వెంటనే ఏర్పరచాలి.

(2) సంస్థానాలలో వయోజనులందరికి ఓటింగుహక్కు ఇచ్చి దామాషా వోటింగు పద్ధతిపైన వెంటనే ఎన్నికలుజరిపి ప్రజాప్రతినిధిపరిషత్తు నేర్పరచాలి. ఈ ప్రజా పరిషత్తులకు సంస్థానాధీశులను తొలగించడానికిగాని, ఉంచడానికిగాని సంపూర్ణ అధికారముంటుంది. సంస్థానాలలోని వివిధభాషలు, సంస్కృతులు కలిగిన ప్రజలు, విడిపోయి సంస్థానాలకు బయటనున్న తమ స్వజాతీయులతో కలిసి తమ మాతృభూమిని ఐక్యపర్చుకోడానికిగాని, లేక ప్రత్యేక సంస్థానాలగానే ఉండిపోవడానికి నిర్ణయించే అధికారం కూడ ఈ ప్రజా పరిషత్తులకు వుంటుంది. ఈ ప్రజా పరిషత్తులచే ఎన్నుకోబడిన ప్రతినిధులే సంస్థానాల తరఫున రాజ్యాంగ నిర్మాణసభలో పాల్గొనాలి. సంస్థాన ప్రతినిధివర్గాలలో సంస్థానాధీశులచే నామినేటుచేయబడినవారు ఉండకూడదు.

"పైవన్నీ నెరవేర్చినపుడే బ్రిటిషుసామ్రాజ్యవాదులు మన ప్రజలను తమ దాసత్వంక్రింద అణచి ఉంచడానికి నిరంకుశత్వంగా చేసిన ఈ విభజనను రద్దుచేయడం సాధ్యమవుతుంది. అప్పుడే ప్రత్యేకభాష - సంస్కృతి కలిగిన ఆంధ్రులు, మళయాళీలు, తమిళులు, కన్నడులు, మహారాష్ట్రులవంటి వివిధప్రజలు తమ మాతృభూములను ఐక్యపర్చి, స్వతంత్ర భారతయూనియనులో అంతర్భాగంగా తమ తమ స్వతంత్ర రాష్ట్రాలను నిర్మించుకోగల్గుతారు. తమ తమ రాష్ట్రాలలో స్వేచ్ఛా ప్రజాతంత్ర జీవితాన్ని నిర్మించుకో గలుగుతారు."

గుంటూరు కార్మికులు శాంతిని కాపాడుతున్నారు

మతకలహాలను రెచ్చగొట్టాలనే స్వార్థపరుల ఆటలు సాగడంలేదు

నవంబరు 2 వ వారంలో గుంటూరులో మతకలహాల వాతావరణం ఏర్పడింది. నవంబరు 8 నుంచి 12 తేదీ వరకు ప్రజలంతా మత ద్వేషాలతో ఉద్రిక్తులయ్యారు. పాతగుంటూరువద్ద బయలుదేరిన గలాటా పట్టణ నలుమూలలకూ వ్యాపించింది. హిందూ - ముస్లిం పేటలు యుద్ధక్యాంపులుగా తయారయ్యాయి.

ఈ నాలుగు రోజుల్లో మతకలహాల మూలంగా ఒక కార్మికుడు చనిపోయాడు. దాదాపు 30 మంది అమాయక బీదప్రజలకు దెబ్బలు తగిలాయి. అందులో పది మంది బలమైన కత్తిపోట్లకు గురి అయ్యారు. అగ్రహారంలో 3 టైలరింగు షాపులు పగులగొట్టి రౌడీలు 5 మెషిన్లు ఎత్తుకపోయ్యారు హిందూపేటలకు మహమ్మదీయులు, మహమ్మదీయ పేటలకు హిందువులు వెళ్ళటానికి భయపడ్డారు. ఈ నాల్గురోజులూ అన్ని షాపులు, ఫ్యాక్టరీలు, మూతబడ్డాయి. ప్రజలు ప్రాణాల్ని అరిచేతుల్లో పెట్టుకొని, తిరగాల్సివచ్చింది. కార్మికులు రేషను, పనిలేక అవస్థపడవలసి వచ్చింది. ఈ అలజడిని అవకాశంగా తీసుకొని షావుకార్లు కార్మిక సంఘాల్ని విచ్ఛిన్నం చేయబూనారు. పుగాకు షావుకార్లు ముస్లిం కార్మిక స్త్రీలను పనిలోనుంచి వెళ్ళగొట్ట ప్రయత్నించారు. ఏకాంబరేశ్వరులు (కాంగ్రెసువాది) రెండురోజులు ముస్లిం స్త్రీలను పనిలోకి రానివ్వలేదు. ఈమతకలహాల మూలంగా ముఖ్యంగా బీద ప్రజలు ఎలా నష్టపడతారో కార్మికులు తెలుసుకో గలిగారు.

గుంటూరులో మతకలహాలకు కారణం

కలకత్తా, నౌఖలీ, బీహారు దురంతాలు ప్రజల్లో తీవ్ర అలజడిని కలిగించిన మాట వాస్తవమే. కాని దీన్ని అవకాశంగా తీసుకొని పుద్యోగస్తుల్లోకూడా మతద్వేషాలు ప్రబలాయని మతచాందస్తులు కొందరు పుకార్లు లేవదీశారు. "నేను వున్నంతకాలం మీకేమి పర్వాలేదు, దమ్ముంటే చూడండని" తప్పలసుబ్బారావు డి. యస్. పి పూచీ ఇచ్చాడని పుకారు పట్టణమంతావ్యాపించింది. ఈ అదను కనిపెట్టి డబ్బుకోసం కొందరూ, కార్మికసంఘాల్ని విచ్ఛిన్నం చేయటానికి కొందరూ, పడిపోతున్న నాయకత్వాన్ని నిలబెట్టుకోటానికి కొందరు స్వలాభపరులు హిందువుల కోపాగ్నిని మతద్వేషాలుగా మార్చి తమ స్వప్రయోజనాలకోసం అటూ, ఇటూ ప్రజల్ని రెచ్చగొట్టారు. దీని మూలంగానే పట్టణంలో అశాంతి ప్రబలింది.

స్వలాభపరులు మతద్వేషాన్ని రెచ్చగొట్టారు

రెండు నెలలనాడే పాతగుంటూరులో శివాజీ బుర్రకథలు, మీటింగులు పెట్టి ప్రజల్ని వుద్రేకపూరితుల్ని చేశారు. కొంతమంది పేటపేటకూ తిరిగి మీటింగులు మతకలహాల కోసమని డబ్బు వసూలుచేయ మొదలెట్టారు. కొంతమంది పెద్ద షావుకార్లు ఎంత డబ్బైనా ఇస్తామని హామీపడినట్లు తెలుస్తుంది. "ముస్లిం గూండాలు జాగ్రత్త; నౌఖలీ మరచిపోము" అని ద్వేషాలు రెచ్చగొట్టు పోస్టర్లు అక్కడక్కడ అంటించారు. 'మహమ్మదీయుల రక్షణ' అనే నినాదంతో రెండు నెలలనుంచి మహమ్మదీయులుగూడా ఉద్రిక్తులవుతున్నారు. ఈ వాతావరణం రౌడీజం వ్యాపించటానికి, హిందూ — ముస్లిం క్యాంపులలో రౌడీల ప్రాబల్యానికి అవకాశం ఇచ్చింది. ఆర్. యస్. యస్. నాయకులచే రెచ్చగొట్టబడ్డ అమాయక కుర్రాళ్ళు కొంతమంది, పనిపాటలు లేని బ్రాకెటుకంపెనీ కుర్రాళ్ళు కొంతమంది, కొట్లాట పుకార్లతోనూ, రాత్రి గస్తీలతోనూ, ప్రజల్ని ఉద్రిక్తుల్ని చేశారు.

కార్మికుల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు

కార్మికసంఘాల్ని, సమ్మెలను విచ్ఛిన్నము చేయడానికి లోగడ ప్రయత్నించినవారే ఈరోజు కార్మికులమీద అవ్యాజప్రేమ చూపిస్తున్నట్లు నటించి కార్మికుల్ని మతోద్రేకుల్ని చేయటానికి ప్రయత్నించారు. వారి మీటింగులకుగూడా ఆహ్వానించారు. "మహమ్మదీయ పేటలలో వున్నారు; మీకు రక్షణవుండాలి; క్షేమం మీకు ఏ సహాయం కావాలన్నా చేస్తాం. కాంగ్రెసు ఏమిటి? కమ్యూనిస్టు ఏమిటి? మీకోసంగూడా లీగును ఖండించాడు; లీగు డైరక్టు యాక్షనుతో సంబంధం లేదన్నాడు; హిందువులన్న తర్వాత అందరూ ఒకటే. ఇప్పుడు మతాలకి పోట్లాట వచ్చింది;" అని చెప్పుచూ కార్మికుల్ని మోసగింప చూచారు. కూలి ఎక్కువ అడిగితే తుపాకులు చూపించినవారిప్పుడు కార్మిక రక్షణకు పూనుకున్నారు. వుద్రేకపూరితమైన కొంతమంది ముస్లిం యువకుల మాటల్ని, చేష్టల్ని చూపుతూ కార్మికుల్లో మతపిచ్చను రెచ్చగొట్టచూచారు. కార్మికుల బలమైన కేంద్రంగావున్న సంగడిగుంటలోనే మతకలహాలను తీసుకరావటానికి కుట్రలు పన్నుతున్నారు.

మతకలహాలకు వ్యతిరేకంగా కార్మికుల కృషి

ఆగస్టు ఆఖరి వారంలోనే మతకలహాల వాతావరణం ఏర్పడినప్పుడు కేంద్ర కార్మికసంఘం "మతకలహాల్లో కార్మికులెవ్వరూ పాల్గొనగూడదని, వీటిని అరికట్టాలని" కరపత్రం వేసి ఆందోళన జేసింది. పాత గుంటూరువద్ద చిన్న ఘర్షణ జరగడంతోనే అబ్దుల్ సలాం ఎం. ఎల్. ఏ. గారిని కలుసుకొని శాంతి స్థాపనకు పూనుకున్నారు. టౌన్‌హాల్లో కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షత క్రింద అందరూ సమావేశమయ్యారు. కాని కాంగ్రెసునాయకుల్లో ఒకరిమీద ఒకరికున్న వైషమ్యాల మూలంగా శాంతికమిటీ ఏర్పడలేదు. కాని అబ్దుల్ సలాం, కొండా వెంకటప్పయ్య పంతులుగార్లను ప్రతి పేటకు వెళ్ళి శాంతికమిటీల నేర్పాటు చెయ్యమన్నారు. కాని తర్వాత పనిఏమీ జరగలేదు.

ప్రభుత్వం కూడా మత ద్వేషాలు రగులుతున్నంత కాలం కళ్ళుమూసుకొని వాటిని అరికట్టుటకు ఏ ప్రయత్నం చేయకుండా, శాంతి పరిస్థితులు ఏర్పడేటప్పుడు 144 సెక్షన్ ఇచ్చి నెలరోజులు పౌరసత్వహక్కులు అరికట్టారు.

అక్టోబరు 3 వ వారంలో మరల అశాంతి పరిస్థితులేర్పడ్డప్పుడు కార్మిక సంఘ విచ్ఛిన్నకారులు సంగడిగుంటలోనే తగాదాలు తీసుకరావటానికి ప్రయత్నించారు. కాని వెంటనే ఆపేటలోని కార్మికులు, మహమ్మదీయులు కలసి, ఇంటింటికి ప్రచారంచేసి పేటశాంతికమిటీని ఏర్పరచారు. అందువల్లనే దీపావళి అమావాశ్య రోజు బజార్లో ఒక చిన్న గలాటా జరిగినా అది పట్టణమంతా వ్యాపించలేదు.

నవంబరువారంలో "మతకలహాలకు కారణం-బ్రిటిషు ప్రభుత్వం, బానిస రాజ్యాంగచట్టం" "సరిహద్దుగాంధీస్టేటుమెంటు చదవండి", "మతకలహాలు తెచ్చే బానిసరాజ్యాంగ చట్టంనశించాలి", అనే నినాదాలతో కార్మికులు కమ్యూనిస్టులు పట్టణమంతా మారు మ్రోగించారు. వూరేగింపులు, మీటింగులద్వారా బ్రిటిషు కుట్రలను బట్టబయలు చేశారు. కార్మికులెవ్వరూ మతకలహాల్లో పాల్గొనరని ప్రజలకు స్పష్టపరచారు.

ఐక్యశాంతి సమావేశాల ఏర్పాటు

మరల నవంబరు 8 వ తేది నుండి మతకలహాలు రేగినప్పుడు కార్మిక ప్రతినిధులు వెంటనే కొండా వెంకటప్పయ్యగార్ని కలుసుకొని శాంతికి పూనుకున్నారు. ఆరోజే కలెక్టరు అన్ని పార్టీల సమావేశాన్ని జరిపి ప్రతిపేటకూ శాంతి కమిటీలను ఏర్పరచారు. ఈ కమిటీలు కలవకుండా చేయడానికి, ప్రచారం చేయకుండా చెడగొట్టడానికి కొందరు స్వలాభపరులు పూనుకున్నా, ఈకమిటీలలో వున్న కార్మికప్రతినిధులు, కమ్యూనిస్టులు శాంతినికోరే కొంతమంది కొత్తపేట, తదితరపేట పెద్దల సహకారంతో కమిటీలు కదలి పనిచేయటానికి, జాయింటు సమావేశాలకోసం కృషిజేశారు. 11 వ తేదీ గాకపోయినా, 12 వ తేదీఅయినా కొత్తపేట, పొత్తూరివారితోట కమిటీలు కలిసాయి. 13 వ తేదీన అన్ని కమిటీల జాయింటుసమావేశంవేస్తే, సంపత్ కుమారాచారి మొదలగు పెద్దలు రానందున 14వ తేదీకి వాయిదాపడింది. చాలా మందివచ్చారు. కాని కామేశ్వర్రావుగారు వచ్చి "ఎవరిని అడిగివేశారు ఈసమావేశాన్ని, మాంఛ్యాజీగారు మరణించినందున, ఈసమావేశాన్ని రేపటికి వాయిదా వెయ్యండని" అంటేవాయిదావేశారు. కాని 15 వతేదీన కామేశ్వర్రావుగారి, సంపత్ కుమారాచారి మొదలగు పెద్దలుగాని రాలేదు. సమావేశం వాయిదా పడింది. ఈ వాయిదాలు, నాయకుల దోరణి ఈ వచ్చిన ప్రజలకు వింత గొల్పింది. నిజంగా వీరు శాంతికోసం పాటుబడుతున్నారా అనే అనుమానాల్ని అక్కడికి వచ్చిన ప్రజలు వెల్లడించారు. కాని కార్మిక ప్రతినిధులు కమ్యూనిస్టులు, శాంతినికోరే ఇతర పెద్దలసహకారంతో ఈశాంతికమిటీల జాయింటు సమావేశానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

అనుకున్నట్లు శాంతికమిటీల సమావేశాలు జరుగనందున, నాయకులమధ్య రాజీకుదరలేదనే పొరపాటు అభిప్రాయాలు, పుకార్లు తిరిగి ప్రజల్లో వ్యాపిస్తున్నాయి.

కాని పాతగుంటూరు, అగ్రహారం, సంగడిగుంట, ఇతర పేటల్లోని కార్మికులు ఈఅభిప్రాయాల్ని తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. పుకార్లలోని అసత్యాలన్నీ బయటపడుతున్న కొలదీ ప్రజలు, పెద్దలు, ఆర్. ఎస్. ఎస్. కుర్రాళ్ళ ప్రచారాన్ని అసహ్యించుకుంటున్నారు. అందువల్లనే తాత్కాలికంగా పట్టణంలో శాంతిపరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రభుత్వపు నిరంకుశ ధోరణి

కాని పోలీసు వుద్యోగస్తులకుయిదంతా గిట్టినట్లులేదు. శాంతిప్రచారానికి కార్మిక ప్రతినిధులకు మైకుకు పర్మిషను ఇవ్వ నిరాకరించారు. పైగా నవంబరు 8 వ తేదీన ప్రచారం చేసినందుకు ఆక్టులోవున్న పురాతన సెక్షన్లుతీసి న్యూసెన్సు కేసు బనాయించారు.

ఇంతేగాదు. రోజురోజుకూ ప్రభుత్వ నిర్బంధవిధానం ఎక్కువౌతూవుంది. మతకలహాన్ని రెచ్చగొట్టుండేవారిని అరెస్టు చెయ్యాల్సిందే. సెక్యూరిటీ బాండులు తీసుకోవాల్సిందే. కాని ఆ మిషతో విచక్షణా రహితంగా అరెస్టులు చెయ్యటం, అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లే అవుతుంది. విచక్షణా రహితంగా నిర్బంధవిధానాన్ని వుపయోగించటంవల్ల శాంతికాక ప్రజల్ని అణచటమే పోలీసు అధికార్ల విధానం అయినట్లు కనబడుతూంది.

శాంతి కోసం, ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఎదుర్కొంటానికి శాంతి కమిటీలకదిలిపనిచెయ్యాలి. దీనికి కాంగ్రెసు-లీగు నాయకులు, ప్రజలు పూనుకోవాలి.

—యం. వెంకటేశ్వరరావు
కార్యదర్శి, గుంటూరు సిటీ ట్రేడ్‌యూనియన్

ఉత్తర సర్కారులలో అధికవర్షాలవల్ల పంటల నష్టం

కొన్ని పైర్లు వర్షాలు లేక ఎండిపోతుంటే, మరికొన్ని పైరులు అధిక వర్షాలతో నష్టమవుతున్నాయి. కొన్ని భూములు నీటి వసతిలేక బంజర్లుగా ఉండిపోతుంటే, మరికొన్ని భూములు నీటివసతి ఉండీ మురుగు సౌకర్యాలు లేక మునిగిపోతున్నాయి. ఇది నేటి వ్యవసాయం స్థితి:

వేలకొలది యకరాల వరిపైరు నష్టం

గత నెలాఖరునుండి కురిసిన అధికవర్షాలవల్ల డెల్టాప్రాంతాలలోను, మెట్టప్రాంతాలలోను కూడ నోటికందిన పంటలు దక్కకుండా పోయినై. చిన్నలు పెద్దలుగాదున్న వట్టని పైరులు పత్రమూలిస్తున్నాయి. బాపట్ల తాలూకాలో కొండేరు ముంపుతో 10 వేల యకరాలకు పైగా వరిపైరు మునిగిపోయింది ఒక్క వేటపాలెంలోనే 600 యకరాలపైరు నష్టమైంది. తూర్పుగోదావరిలోని రాజోలు తాలూకాలో లక్షలకొలది రూపాయల పంట నష్టమయింది, పశ్చిమ గోదావరిలో ఒక్క మొగల్తూరు ఫిర్కాలోనే 10 వేల యకరాల పంట నీటిమీద తేలుతోంది. కొల్లేటిప్రాంతాలలో నష్టం అపారంగా ఉంది. కృష్ణాజిల్లాలో కైకలూరు, బందరుతాలూకాలలో లక్ష ఎకరాలపైగా పంట నీటిపాలయింది. కొన్ని భూములలో 4, 5 అడుగుల వరకు నీరు నిలిచి ఉంది. ఇక మురుగు దారిలేని గ్రామాలలోకూడ వరిపైరు ఈని పాలుపోసుకొనే లప్పుడు, పండి కోతకు సిద్ధమైనాక దెబ్బతినడం జరిగింది, సగానికి సగం పంట నష్టమైంది.

మెట్టపైరుల నష్టం

మెట్టపైరుల స్థితిఇంత కంటె తక్కువగా లేదు. కృష్ణలంకలో వేసిన పొలంకరి పైరులు మొక్కజొన్న, నువ్వు వగైరా పంటకొచ్చే ముందు కృష్ణ వరదలవల్ల కుళ్ళిపోయాయి. మళ్ళా దుక్కులు దున్ని మిర్చి, పొగాకు వగైరా తోటలు వేశారు. వువ్వు, పింజె, కాయలతో అనూహ్యంగా ఉన్న మిర్చి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పొగతోటలు చచ్చిపోయాయి. జొన్న మొదలైనపైరులు ఎర్రబడి కొనఊపిరితో ఉన్నాయి. పల్నాడు, వినుకొండ మొదలైన మెట్ట తాలూకాలలో పొంకరి వర్షాలు లేక మొదటి పంటలో $\frac{1}{4}$ పంట మాత్రం పండింది. ఇప్పుడు తిరిగి వరిగె, జొన్న, కొర్ర, మిర్చి, ధనియాలు మొదలైన పైరు పంటలు వేశారు. ఈ వర్షాలతో అవన్నీ దుంపనాశనమైనాయి. ఈ సంవత్సరానికి పైరులు వచ్చు. గతసంవత్సరమంతా అర్ధాకలితో అలమటించిన పేదరైతులు, కూలీలు ముందు సంవత్సరంకూడ తిండి కరువుకు గురిఅవుతామని భయపడుతున్నారు.

గడ్డికూడ కుళ్ళిపోయింది

జొన్నలు మనుష్యులకే చాలటంలేదు. తవుడుకూడ పోయిందని మనుషులే తింటున్నారు. ఊలవలు, పత్తిగింజలు దొంగ వ్యాపారుల గాదుల్లో దాక్కొన్నాయి. సామాన్య రైతుల పశువులకు అందుబాటులో లేవు. ఇపుడు అధికవర్షాలలో మెట్ట ప్రాంతాలలో పచ్చిగడ్డి, మాగాణ ప్రాంతాలలో వరిగడ్డి చాలభాగం కుళ్ళిపోయింది. అంతా ఫీకట్లంగాఉంది. పేదరైతు తన ఆలు బిడ్డలను పోషించుకోవడానికి గింజలు, అన్నమిచ్చే పశువులను పోషించడానికి గడ్డి కరువై అల్లాడిపోయే స్థితిలో ఉన్నారు.

మురుగు కాల్వల మరమ్మతు

ఇంతనష్టానికి కారణమేమిటి? ఇదంతా మన దురదృష్టం మాత్రమేనా? ఈ నష్టాన్ని నివారించడానికి మార్గాంతరాలు లేవా?

ఎంతనష్టము కలిగినా, ముఖ్యమైన మురుగు

మురుగుకాల్వలపట్ల అధికారుల అశ్రద్ధ

రైతులకు శిస్తులు రిమిషన్ యివ్వాలి

(వల్లమూడి సత్యనారాయణ)

వనరులుఉంటే ఇంతనష్టం సంభవించకుండా చూచుకోవచ్చు. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొల్లేటి పరిసర ప్రాంతాలలోను, గుంటూరు జిల్లాలో కొండేరు ప్రాంతాలలోను ప్రతి సంవత్సరం కొంత పైరుముంపు పాలౌతోంది రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ ముంపును పోగొట్టడానికి స్కీములు తయారయ్యే ఉన్నాయి. కాని అమలులోకి తేవడంలేదు. ఈమురుగునీరంతా సముద్రంలోకి ధారాళంగా పోయే వీలున్నా అధికారులు శ్రద్ధవహించడంలేదు. ఆస్కీములు వెంటనే అమలులో పెట్టాలి.

బుడమేరు ప్రాజక్టు నిర్మాణం కూడ కొల్లేటిముంపు నివారణకు ముఖ్యమైన సాధనం. అదనంగా పంటలుకూడ పండుతాయి.

ఇక పశ్చిమగోదావరి జిల్లాలోని యనమదుర్రు, గొంతేరు, మొగల్తూరు మురుగు కాల్వలు, గుంటూరుజిల్లాలోని కట్టిప్రోలు, రేపల్లె, వగయిరా మురుగుకాల్వలు, కృష్ణాజిల్లాలోని క్యాంప్‌బెల్, పల్లమన్నారు, పల్లె దొంద వగైరా మురుగుకాల్వలు సంవత్సరాల తరబడి మరమ్మతులేక మురుగులాగడములేదు ఇరిగేషన్ శాఖలో రైతుసంఘ ప్రతినిధులు వీటి విషయమై ప్రస్తావించినా అధికారులు చాలుల వేసుకుపోతున్నారేకాని శ్రద్ధవహించడం లేదు.

మురుగు వసతులులేని నీటివసతులు నిష్ప్రయోజనం

పెద్ద పెద్ద పట్టణాలలో మురుగు సౌకర్యాలు లేకపోతే ప్రజల ఆరోగ్యం చెడి అంటువ్యాధులు వ్యాపించి మరణానికి పాల్పడవలసివస్తుంది. నీటివసతి ఎంతవున్నా పొలాలకు మురుగు వసతులుకూడ సరిగా లేకపోతే ఇప్పటివలెనే పంటలు నష్టమౌతాయి. అందుచేత మురుగుకాల్వలన్నీ సరియైన స్థితిలో ప్రభుత్వము ఉంచాలి వాటి మరమ్మతులభారం రైతులమీద వేయడం ఉచితంకాదు. గ్రామాలలో వ్యక్తులు ఆక్రమించుకొన్న మురుగు బోదెలన్నీ ఆలస్యం లేకుండా అధికారులు స్వాధీనం చేసుకోవాలి.

చిన్నపనులు వెనక బెట్టకండి

ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి రామపాద సాగరం నిర్మిస్తామని, తుంగభద్రకు అడ్డుకడతామనీ, చెబుతోంది. తీరా కట్ట వచ్చేవరకి తుంగభద్రా ప్రాజెక్టు నంబంధించి పై పోయింది; రామపాద సాగరం ఎలావుండబోయినా ఇంతకీ ఎప్పుడో పెద్ద పెద్ద ఆశలు చూపి రైతులను మభ్యపెట్టడానికన్నా చిన్న చిన్న పనులు వెంటనే ప్రారంభించవలెను. ప్రత్యేకించి యిప్పుడు నీటి వనరులుండీ మురుగు వసతులు లేనందుకు కలిగే నష్టాన్ని తక్షణం నిరోధించాలి. చిన్న చిన్న వాగులు పంట పొలాలను ముంచెత్తకుండా చూడాలి.

ప్రజా ప్రభుత్వాలు వచ్చినప్పటికీ మన నాయకులు స్వీయోత్కర్షను ప్రకటించుకోవడంలో చూపే తహతహ, ప్రత్యర్థులపై పగ సాధించడంలో చూపే పట్టుదల, ప్రజావసరాలను గమనించడంలో చూపటంలేదు;

రైతుల నిస్సహాయ స్థితి

యుద్ధకాలంలో బయటి దేశాలనుండి ధాన్యాలు రాకపోయేసరికి మన ప్రజలులక్షలకొలది తిండి కరువుకు బలిఅయ్యారు. ఇది చూచి రైతులు అధికంగా పంటలు పండించడానికి ముందుకొచ్చారు. సొమ్ము లెక్క చూచుకోకుండా భూములను దున్నుతున్నారు. ఈఋతువులో ఈ మాదిరి పంట నష్టాలను రైతులుభరించలేరు.

ప్రతిసంవత్సరం రైతులకు రిమిషన్ల క్రింద ప్రభుత్వం బడ్జటులో కొంతసొమ్ము ప్రత్యేకించడం అలవాటు. ఈసంవత్సరం కాంగ్రెస్ మంత్రులు పంటలు బాగావుండ గలవని అంచనావేసి బడ్జటులో ఈఅవకాశం లేకుండా చేశారు.

రాజేంద్రబాబు కేంద్ర శాసన సభలో ప్రసంగిస్తూ రైతుకు వ్యవసాయం బాగా లాభించకపోతే సాగు ఎందుకు పెరిగింది. అని ప్రశ్నించారు. వేరేదారిలేక గట్టినాగిట్టక పోయినా పరరభూములను పండించడానికి తిండిగింజలైనా దొరుకుతాయనే ఆశతో రైతు ఎగబడుతున్నాడని అయన ఊహించ లేనాలేదు. ఇట్టి అజ్ఞానం ప్రదర్శించడం ప్రజానాయకుల లక్షణంకాదు.

తక్షణ కర్తవ్యం

ఇంత పెద్దనష్టానికి గురైన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పాటు యివ్వాలి. కరణాలు తమ సహజధోరణిలో తయారుచేసే లెక్కలమీద ఆధారపడకుండా ప్రజాసంఘాల ద్వారా విచారణ చేయించి అవసరమయిన చోట్ల పూర్తి శిస్తు రిమిషన్ యివ్వాలి. ముందు కృషికి కావలసిన ధన సహాయం చేయాలి.

అధిక వర్షాలవల్ల, గత సంవత్సరం తుపానువల్ల కలిగిన నష్టంకంటే ఎక్కువ పంట నష్టమయింది. అవకాశమున్నచోట్ల కొత్తపంటలకు పూర్తి సహాయం చేయాలి. కృష్ణా, గోదావరిజిల్లాలలో దాళవా సాగు ఎక్కువ చేయించాలి.

ఈ వర్షాలవల్ల చెరువులన్నీ పూర్తిగా నిండినాయి. కొందరు జమీందార్లు చెరువుల నీరు బయటకుపంపి చెరువుగర్భాలు పాటలు పెడుతున్నారు. ప్రభుత్వం దీని నరికట్టి రెండవ పంటకు పొలాలకు నీరివ్వించాలి. చెరువులనీరు వృధాకాకుండా రైతులకు తోడురావాలి.

ఒక్క కంభంతాలూకాలో ఈకారు చెరువుక్రింద 13 వేల యకరాలు సాగు అవుతుంది. అక్కడ రైతులకు ఎరువుకావాలి నెల్లూరుజిల్లాలో చెరువులక్రింద రైతులకు కేసరిరకం విత్తనాలు కావాలి. వీటి కోసరం రైతుసంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

ప్రభుత్వం వెంటనే ఆయా అవసరాలు గమనించి వ్యవసాయశాఖద్వారా కావలసిన ఎరువులు, విత్తనాలు వెంటనే సరఫరా చేయాలి. అశ్రద్ధచూపే క్రిందిఉద్యోగులపై చర్య తీసికోవాలి.

పై చర్యలద్వారా ఆహారోత్పత్తికి ప్రభుత్వము పూనుకోకపోతే మన ప్రజలుముందు సంవత్సరం దారుణమైన కరువుపాలౌతారు.

అంతిమ స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీలు వీరోచితపాత్రను నిర్వహించాలి

(5 వ పేజీ తరువాయి)

నూతన సంవత్సరానికి శ్రీమతి మాదికొండ సూర్యావతిని అధ్యక్షురాలుగాను, శ్రీమతులు కాట్రగడ్డ హనుమాయమ్మ వెల్లంకి అన్నపూర్ణమ్మగార్లను కార్యదర్శులుగనూ ఎన్నుకొన్నారు. కార్యవర్గసభ్యులుగా డాక్టరు అచ్చమాంబ, చంద్ర సావిత్రి, కొండపల్లి కోటేశ్వరమ్మ, కొమర్రాజు పద్మావతి, యలమంచిలి విమల, టి. రాజమ్మ, మిక్కిలినేని వసుంధర, మాలెంపాటి శారదాంబ, మల్లవరపు అనసూయ, నాగళ్ళ రాజేశ్వరి, వానిరెడ్డి వరలక్ష్మీదేవమ్మ, కాకరాల తులశమ్మ, రాఘవయ్యల నాగభూషణం, గుత్తికొండ సీతారావమ్మగార్లను ఎన్నుకొన్నారు.

ఊరేగింపు

ప్రతినిధుల సమావేశానంతరం సుమారు 500 స్త్రీలతో గొప్ప ఊరేగింపు జరిగింది. స్త్రీలు పాటలుపాడుకుంటూ నినాదాలుయిస్తూ, దారులతీరి నడుస్తుంటే గ్రామప్రజలలో గొప్ప సంచలనం కలిగించింది

బహిరంగసభకు ఆరువేలమంది

రాత్రి 8 గంటలకు నూతన అధ్యక్షురాలు శ్రీమతి మాదికొండ సూర్యావతిగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. సుమారు ఆరువేలకుపైగా చుట్టుపట్ల గ్రామాల నుండి ప్రజలు హాజరయ్యారు.

డాక్టరు అచ్చమాంబగారు ఉపన్యసించుతూ సమాజంలో స్త్రీల దుస్థితిని గురించి విపులంగా చెప్పారు.

"పురుషులతోపాటు స్త్రీలకూడ సమాన హక్కులు కలిగి తగిన విజ్ఞాన వికాసాలు కలిగివుండేనాని, సమాజం సర్వతోముఖంగా అభివృద్ధి చెందదు. అప్పుడే స్త్రీ, పురుషులు సుఖప్రదమైన జీవితాన్ని నిర్మించగలుగుతారు. నేడు ప్రజా మంత్రివర్గాలు అధికారంలో ఉన్నాయి. గనుక మన సమావేశంలో ప్యాసు చేసిన తీర్మానాలన్నీ చట్టాలు అయ్యేందుకు మనం తీవ్రకృషిచెయ్యాలని" హెచ్చరించారు

తరువాత శ్రీమతి సూర్యావతి ఉపన్యసించుతూ దేశంలో చెలరేగే వివిధ ప్రజా పోరాటాలను సమీక్షచేస్తూ ఇలా చెప్పారు.

"రోజు రోజుకూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలలో అభివృద్ధి చెందుతున్న విప్లవ చైతన్యాన్ని, పోరాట శక్తిని అణచి మరి కొంత కాలం మన దేశాన్ని బానిసత్వంలో ఉంచి దోపిడీ చేయడానికి కొత్త ప్లానుతో బ్రిటిష్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇదే స్వతంత్రమని కాంగ్రెసు, లీగు నాయకులు భ్రమపడి తాత్కాలిక ప్రభుత్వంలో చేరి సామ్రాజ్యవాదులు అణచ సాహసించలేని ప్రజా ఉద్యమాలను ప్రజా మంత్రులుగా అణచ బూనుకొన్నారు. ప్రజా ఉద్యమములలో చీలికలు తెస్తున్నారు. ప్రజా వ్యతిరేకమైన కాంగ్రెసు - లీగు నాయకుల రాజీపద్ధతుల నుండి ప్రజలను మరల్చి, వివిధపోరాటాలను సమన్వయపరచి బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై ఓటమిలేని అంతిమ పోరాటము సాగిస్తాం. ఈ పవిత్ర పోరాటంలో మహిళలమైన మనం గర్వించదగ్గ వీరోచిత పాత్రను నిర్వహించి సుఖప్రదమైన నూతన సమాజనిర్మాణానికి పునాదులు వేద్దాం." అని సభికులను హెచ్చరించారు.

ఉపన్యాసాల అనంతరం శ్రీమతులు రాజమ్మ, సరోజినీ, రాధాకృష్ణమ్మగారలు సీతారామరాజు విప్లవచరిత్రను బుర్రకథగా చెప్పారు. మన్యంప్రజల విప్లవచరిత్ర సభికులలో కొత్త శక్తిని రేకెత్తించింది. బుర్రకథ దళానికి ప్రేక్షకులు ముఖ్యంగా స్త్రీలు 95 రూపాయలదాకా విరాళమిచ్చారు.

కొమిన్‌టాంగ్ ప్రభుత్వం సాగించే అంతర్యుద్ధం

ఒక్క కమ్యూనిస్టులమీదనే గాదు, ప్రజాతంత్ర శక్తులన్నిటిపైనా

చైనాలో గత నాల్గు నెలలనుండి అంతర్యుద్ధం చెలరేగుతోంది; 10 రాష్ట్రాలపైన 17 లక్షల సైన్యం దాడి సాగించుతూవుంది. అమెరికా నుండి కొమిన్‌టాంగ్ ప్రభుత్వం అప్పుతెచ్చుకొన్న వెయ్యి విమానాలు చైనా పల్లెలపై బాంబులు కురిపించు తున్నాయి.

ఒడంబడిక ఉల్లంఘన

కొమిన్‌టాంగ్, కమ్యూనిస్టు సైన్యాల మధ్య గత జనవరిలో యుద్ధ విరమణ సంధి జరిగింది. చైనాలోని రాజకీయ పార్టీలన్నిటితో గూడిన 'రాజకీయ సమాలోచనా సమితి' జనవరిలో ఒక నిర్ణయానికి వచ్చింది. జాతీయ ప్రభుత్వాన్ని పునర్నిర్మించాలని, సైన్యాన్ని పునర్నిర్మించాలనీ, నిశ్చయించింది. కాని ఈ నిశ్చయాలను కొమిన్‌టాంగ్ ప్రభుత్వం ఉల్లంఘించింది. చైనా ప్రజలకు పౌరసత్వ హక్కులను రాజకీయ హక్కులను ఇస్తామని చేసిన వాగ్దానాలన్నిటినీ భంగపరిచింది రాజకీయ పార్టీలపైని నిషేధం తొలగించుతామనీ, సెన్సార్‌షిప్ తొలగించుతామనీ, రాజకీయ ఖైదీల విడుదల చేస్తామనీ, కొమిన్‌టాంగ్ ప్రభుత్వము ఇచ్చినమాట తప్పింది.

ఇలా 'రాజకీయ సమాలోచనా సమితి' చేసిన నిర్ణయాలను జనవరి ఒడంబడికను కొమిన్‌టాంగ్ ప్రభుత్వం ఉల్లంఘించుటే గాక, అమెరికన్ సామ్రాజ్య ప్రభుత్వ సహాయంతో దేశంలో అంతర్యుద్ధాన్ని ప్రజ్వరిల్లచేసింది.

కార్మికులపై దాడి

పౌరహక్కులను రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి విదులు. ఐక్యతో ఏకీభవించని వారందరినీ అణచడానికి కొమిన్‌టాంగు ప్రభుత్వం పూనుకొంది. తన అధీనంలోవున్న జిల్లాలలో ప్రజాతంత్ర శక్తులపై దండయాత్ర ప్రారంభించింది. మే నెలలో చుంకింగులో చైనా కార్మిక సంఘ కార్యాలయాన్ని కొమిన్‌టాంగు పోలీసులు ధ్వంసం చేశారు. షాంగే మొదలయిన పట్టణాలలో కార్మిక సంఘాలను అణచివేశారు. చుంకింగ్ కార్మిక సంఘం కొమిన్‌టాంగుకు అనుకూలమని చాలకాలం పేరుపడ్డది అలాంటి కార్మికసంఘం యొక్క నాయకులనే కొమిన్‌టాంగు ప్రభుత్వం అరెస్టుచేసింది. షాంగే, చుంకింగు, కున్మింగు, చెంగ్‌టు, సియాంగు మొదలయిన పట్టణాలలో, అనేక మాసాలు, కొమిన్‌టాంగు పోలీసులు, కార్మికుల సమ్మెను అణచుతూ వచ్చారు.

ధరలునానాటికి పెరుగుతున్నాయి, కార్మికుల జీతాలు చాలటంలేదు. ఇట్టి పరిస్థితులలో కార్మికుల సమ్మెలు ప్రారంభించగానే ప్రభుత్వం సమ్మెల నిషేధించుచూ ఒక ప్రకటన చేసింది.

రైతుల తిరుగుబాట్లు

గత మార్చి-ఏప్రిల్ నెలల్లో, చెకియాంగ్ రాష్ట్రంలో రైతులు తిరుగుబాట్లు గావించారు. భారమైన పన్నులను, శావీలను ఎదిరించారు. అంతర్యుద్ధంలో పాల్గొనడానికి గాను తప్పనిసరిగా సైన్యంలో చేరాలనే నియమాన్నికూడా వీరు ఎదిరించారు. ఈ తిరుగుబాట్లను కొమిన్‌టాంగు సేనలు పోలీసులు కిరాతకంగా అణచివేశారు. కాండభయప్రయోగించి అణచివేశారు. క్వాంగ్‌సీ హూనాన్ రాష్ట్రంలో ఇపుడు 2 లక్షలమంది రైతులు తిరుగుబాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరిని అణచడానికి కొమిన్‌టాంగు ప్రభుత్వం యుద్ధరంగంలో గాక వెనకవున్న సైన్యాలను, పోలీసులను ఉపయోగించుతూవుంది.

20 ఏండ్ల కొమిన్‌టాంగ్ నిరంకుశ పరిపాలనగూర్చి "పవ్దా" విమర్శ

ఇదంతా ఏమి తెలియజేస్తుంది; కొమిన్‌టాంగు అభివృద్ధి నిరోధకశక్తులు ప్రారంభించిన ఈ అంతర్యుద్ధం, ఒక్క కమ్యూనిస్టులపైనేగాదు, చైనా ప్రజాతంత్రశక్తులన్నింటిపైన చైనా ప్రజాసామాన్య స్వాతంత్ర్యము అంతటిపైన అని, రుజువవుతోంది. అందుకనే కొందరు కొమిన్‌టాంగు సభ్యులు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించుతున్నారు. జనరల్ ఫెంగ్‌యూసియాంగ్ అమెరికా వెళుతూ వెళుతూ, ఆగస్టు 2 న జంగ్-కై-షేక్‌కు ఇలా ప్రాకాశని పత్రికలు ప్రకటించాయి.

"అంతర్యుద్ధం ఎంతకాలం దీర్ఘంగా సాగినప్పటికీ, ఎప్పటికో ఒకప్పుడు శాంతి నెలకొల్పవలసివస్తుంది. అంతర్యుద్ధం సాగించిన కొలదీ, తప్పులూ గందరగోళమూ హెచ్చుతాయిగనుక ఇపుడే దానిని మానివేయడం మంచిది. కొమిన్‌టాంగు జిల్లాలలో దారిద్ర్యం ఎంతో హెచ్చిపోయింది. అక్కడి ప్రజలను దరిద్రం నుండి సర్వవినాశనము నుండి రక్షించాలంటే జాతీయ శక్తులన్నిటినీ సమకూర్చాలి."

పత్రికా స్వాతంత్ర్యాన్ని భగ్నపరచుతున్నందుకూ, ప్రజల పౌరహక్కులను నాశనం చేస్తున్నందుకూ, కొమిన్‌టాంగ్ పరిపాలనలో లంచగొండితనం ప్రబలినందుకూ, ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం డబ్బు తినేరోగం పెంపొందినందుకూ, అతివాద కొమిన్‌టాంగు పక్షసభ్యులు తీవ్రంగా అసమ్మతితెలియజేస్తున్నారు. కొమిన్‌టాంగు అవలంబించే విదేశాంగ విధానం కూడ చైనాలో ప్రజాతంత్రవాదులలో పూర్తిగా అసంతృప్తిని కల్గించుతుంది. చైనానుండి అమెరికా సేనలు తొలగి పోవాలనే ఉద్యమం విస్తరించింది.

ప్రజా తంత్రవాదుల కార్యక్రమం

20 ఏండ్ల కొమిన్‌టాంగ్ పరిపాలనలో, ప్రజాతంత్ర పద్ధతులతో కొమిన్‌టాంగ్‌కు ఎట్టి సంబంధమూలేదని స్పష్టపడుతోంది ఇది గుర్తించే, దేశంలో నిజమైన జాతీయ రాజకీయ ఐక్యతకు పునాదులు వేయాలని, యుద్ధకాలంలో ప్రజా తంత్రవాదులు కోరారు. గత సంవత్సరం మే నెలలో, చైనా కమ్యూనిస్టు పార్టీ 7 వ కాంగ్రెసు రిపోర్టులో మా-సి-యాంగ్ సూచించిన ఐక్యతా కార్యక్రమం, ప్రజాతంత్ర కార్యక్రమం దేశమంతట బలపరిచింది. ఈ కార్యక్రమ అంశాలివి. అన్ని పార్టీలు గ్రూపులూ కలిసిన సంయుక్త కేంద్ర ప్రభుత్వం ఏర్పరచాలి. ప్రజాతంత్ర పద్ధతులపై ఎన్నుకోబడిన, జాతీయ అసెంబ్లీని సమావేశపరచి, ప్రజాతంత్ర రాజ్యాంగచట్టాన్ని తయారుచేయాలి. ప్రజలందరికీ సంపూర్ణమైన పౌరహక్కులను ప్రజాతంత్ర హక్కులను గ్యారంటీ చేయాలి. ప్రజల అభీష్టాన్ని అణచివేసేటటువంటి, ప్రజాహక్కులకు అడ్డంకులు కల్గించేటటువంటి, సాధనాలన్నిటినీ రద్దు చేయాలి. రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలి. అన్ని జాతులకు సమానహోదా అనే సూత్రాన్ని అమలు పరచాలి. చైనా రిపబ్లిక్‌ను ఫెడరల్ పద్ధతులపై ఏర్పరచాలి. స్థానిక స్వపరిపాలనా సూత్రాన్ని అమలు పరచాలి. ఆయా జిల్లా రాష్ట్రం, సరిహద్దుప్రాంతం మొదలయిన వాటికి తమ ప్రభుత్వశాఖలను ఎన్నుకొనే స్థానిక స్వపరిపాలన ఉండాలి. ప్రజావిప్లవ సైన్యాల అధీనంలో ఉన్న ప్రాంతాలలో అమలులోవున్న మాదిరి సాంఘిక, ఆర్థిక సంస్కరణలను కొనసాగించాలి. (ఆ సంస్కరణలివి: పంటలో 100 కి 30పాళ్ళు మగతాతీయడం, సంవత్సరానికి నూటికి 10 చొప్పున వడ్డీ. అని నిర్ణయించడం, అన్నిచోట్ల ఒకే రకమైన ప్రొగ్రెసివ్ టాక్సు (ఎక్కువ ఆదాయంవున్న వారిపై ఎక్కువ పన్ను) వేయడం, అక్రమమైన లెవీ పనూళ్ళు మాన్పించుట, కార్మికులకు కనీసపు జీతం, యజమానులకు కనీస లాభం గ్యారంటీ చేయుట ప్రభుత్వ పరిశ్రమలనూ, సహకార పరిశ్రమలనూ, వ్యక్తిగత పరిశ్రమలనూ కలిసి పనిచేయించుట. ఇందులో యజమానులకు కనీస లాభం గ్యారంటీ చేయుట. కార్మికుల దోపిడీతగ్గించి కనీస జీతం ఏర్పాటు చేయుట)

దాదాపు వలసదేశంలావున్న చైనాను, జమీందారీ చైనాను మార్చి, బూర్జువా ప్రజాస్వామిక దేశంగా మార్చాలన్న ఈ కనీస కార్యక్రమమే, అభివృద్ధి నిరోధక కొమిన్‌టాంగువర్గాలకు నచ్చలేదు. పైన చెప్పిన ఈ కార్యక్రమాన్ని ప్రజావిప్లవ సైన్యాల అధీనంలోనున్న ప్రాంతాలన్నిటిలోను ఇదివరలోనే అమలు పరచారు.

ఈపరిస్థితికి కారకులెవరు?

ఈపరిస్థితికి కారకులు, ముఖ్యమైన దోపిడీవర్గాలు మూడు అవి: పెద్ద పెద్ద భూస్వాములు (జమీందార్లు) ధనిక ఉద్యోగులు పెద్ద పెద్ద పెట్టుబడిదారులూ; సైనికాధికారులూ. వీరినే "సెంట్రల్ క్లబ్" ముఠా అనికూడా పిలుస్తారు. ఇంతేగాక ఈముఠాలకు కొన్ని గుత్తవ్యాపార సంస్థలతోకూడ సంబంధంవుంది. అందుచే ప్రభుత్వ ఆర్థిక విధానాన్ని తమచేతిలో పెట్టుకోడానికి, ప్రభుత్వాధులను ఉపయోగించుకోవానికి గాను వీరు ప్రభుత్వాన్ని పట్టుకు వ్రేలాడుతారు. దానిని వదలి పెట్టడం వీరికిష్టంలేదు;

పైనచెప్పిన ఈ రాజకీయ ముఠాలే నేడు కొమిన్‌టాంగు రాజకీయవిధానము నిర్ణయించుతున్నాయి. ఈవిధానం ఒక్క చైనా ప్రజల యొక్క ప్రజాతంత్రపక్షలేగాక, సన్-యట్-సేన్ నిజమైన అనుచరులు (కొమిన్‌టాంగు పక్షంలో ఇంకా ఉన్నారు) కూడ ఖండించుతున్నారు.

సన్-యట్-సేన్ సతి బ్రిటిష్ విలేఖరి గెల్డర్‌తో ఇలాఅంది: (మిగతా 19వ పేజీలో)

జంగ్-కై-షేక్ 'జాతీయ అసెంబ్లీ' తతంగం తన నిరంకుశత్వం సాగించడానికే

ఒకప్రక్క చైనాకమ్యూనిస్టు ప్రాంతంపై దండయాత్రకు అట్టలిస్తూ, మరొక ప్రక్క "జాతీయ అసెంబ్లీ" సమావేశమంటూ యీమధ్య జంగ్-కై-షేక్ ఒకతతంగంజరిపాడు. నాంకింగు నగరంనుండి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులందరూ యూనాన్ వెళ్ళిపోయారు. యూనాన్‌లో స్కూళ్ళు ఫ్యాక్టరీలు, విశ్వాలయాలు సురక్షిత స్థలాలకు చేర్చబడుతున్నాయి, ఆత్మ రక్షణకు కమ్యూనిస్టులు సర్వసిద్ధమవుతున్నట్లు వార్తలుకూడా వచ్చాయి

కొమిన్‌టాంగు చైనాకు రాజధాని నగరమైన నాంకింగ్‌లో, నవ ౼బరు 15 న జంగ్-కై-షేక్ "జాతీయ అసెంబ్లీ" అంటూ ఒక తతంగం నడిపాడు దానికి హాజరు కావలసిన 2 వేల ప్రతినిధులలో సగంపైగా మాత్రమే హాజరయ్యారు.

1927 నుండి ఒకే పార్టీ నియంతృత్వం చైనాలో సాగుతోంది. తమకు తామే నియమించుకొన్న కొమిన్‌టాంగు కేంద్ర కార్యనిర్వాహక సమితీసభ్యులూ జమీందార్లు, పెట్టుబడిదారులు సైనికాధికారులూ ఉన్నారు వీరంతా జంగ్-కై-షేక్ అధీనంలోని వారే. వీరే చైనా ప్రభుత్వాన్ని అధ్యక్షునీ నియమించుతూ వచ్చారు. ఈ నియంతృత్వానికి ప్రజాతంత్రపు 'ముసుగు' వేయాలని 1936లో జంగ్-కై-షేక్ తలిచాడు. తాను నియమించిన స్థానికాధికారులచే 'జాగ్రత్తగా' "జాతీయ అసెంబ్లీ"కి ప్రతినిధులను ఎన్నుకొమని ఉత్తరువులిచ్చాడు. ఈ అసెంబ్లీకి ఇదివరకే తయారుచేయబడిన 'రాజ్యాంగ' చట్టాన్ని ఆమోదించవలసివుంది. ఈ చట్టములో, పౌరసత్వహక్కులను ఎప్పుడయినా తొలగించడానికి అవకాశముంది. రెండు ఏళ్ళకు ఒక నెలపాటు శాసనసభ సమావేశమయినా చాలునని ఈచట్టంలోవుంది. అధికారాలన్నీ అధ్యక్షునికిఉంటాయి. జంగ్-కై-షేక్ నియంతృత్వాన్ని కొనసాగించడానికే ఈబూటకపు చట్టం తయారు చేయబడింది.

కాని యుద్ధం రావడంతో ఈచట్టం ప్రవేశపెట్టకుండా, 'జాతీయ అసెంబ్లీ' సమావేశపరచకుండా వాయిదా వేశారు.

అన్నిపార్టీలతోకూడిన 'రాజకీయ సమాలోచనసమితి' గతజనవరిలో రాజీకోసమని అంతర్యుద్ధం తప్పించాలని ఈక్రిందివాటికు అంగీకరించింది

'జాతీయ అసెంబ్లీకి' యుద్ధానికి పూర్వం ఉన్న కొమిన్‌టాంగు ప్రతినిధులలో 1000 మందిని అంగీకరించుట, తక్కిన వెయ్యి మందినీ ఇతర పార్టీలన్నిటికీ కలిపి ఇచ్చుట. రాజ్యాంగచట్టాన్ని అసెంబ్లీలో పెట్టేముందు, అన్నిపార్టీల కమిటీ ఒకసారి పూర్తిగా దానినే ఆలోచించి తగు మార్పు చేయాలి. మొదట జంగ్-కై-షేక్ దీనికి అంగీకరించాడు. కాని దానిని ఉల్లంఘించి చైనాప్రజలపై అంతర్యుద్ధానికి పూనుకొన్నాడు ఇంతేగాక డెమాక్రటిక్ లీగు నాయకుల హత్యకు పూనుకొన్నాడు. కమ్యూనిస్టులూ, డెమాక్రటిక్ లీగూ బహిష్కరించిన అసెంబ్లీలో ఈపద్య చాలా తతంగం జరిగింది. జంగ్-కై-షేకు తిరిగి అధ్యక్షునిగా అయాడు. కార్యనిర్వాహకవర్గం అంటూ ఒకటి ఎన్నుకొన్నారు. ఎంతో ఉదారులలాగా దానిలో కమ్యూనిస్టులకు డెమాక్రటిక్‌పార్టీకి కొన్నిస్థానాలు వదిలివేశాడు హత్యలతో డెమాక్రటిక్ పార్టీని అసెంబ్లీలో పాల్గొనేటట్లు చేయాలన్న జంగ్-కై-షేక్ యత్నం సాగలేదు. అసెంబ్లీబండారము బయటపడిపోయింది. అమెరికా సైనిక సాయంతోనే కొమిన్‌టాంగు బ్రతుకుతున్నదని ప్రపంచానికి స్పష్టమయింది. అమెరికా కొమిన్‌టాంగు ప్రభుత్వానికి యుద్ధం ముగిసాక, 400 కోట్ల డాలర్లసహాయం చేసింది. (ఈ మొత్తం అమెరికా తాము బ్రిటన్‌కు అప్పు పెట్టినంత సొమ్ము.)

పరాయిసేనలు ఎచ్చటా ఉండరాదని ప్రపంచప్రజావాంఛ

ఈ వాంఛను నెరవేర్చాలని మాలొటావ్



తోటి మిత్రరాజ్యాల్లో బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు తమ సేనలనుంచి. ఆ దేశాల అంతరంగిక పరిస్థితులను ఎలా అల్లకల్లోలం చేస్తున్నారో గ్రీసు, చైనా, ఈజిప్టు, ఇండొనేషియా, ఇండియాలు వేనోళ్ల చాటుతున్నాయి. ఇండియా ఈజిప్టు దేశాలగొంతుకల మీద తమ సేనలను కూర్చోబెట్టి రాయబారాల నాటకం సాగిస్తున్నారు గ్రీసు, చైనాలను అంతర్యుద్ధాలకు ఆహుతిచేస్తున్నారు. కీలకస్థానాల్లో ఉన్న అనేక ఇతర దేశాల్లో తమ సేనలను నిలిపి, ఆ విధంగా ప్రపంచంపై పెత్తనం సంపాదించాలని గుటకలు వేస్తున్నారు.

ఈ సామ్రాజ్యవాద పన్నాగం సుస్థిర శాంతికి ఎంత ప్రమాదకరమో సోవియటు గుర్తించింది. వెంటనే దీని నివారణకు పూనుకుంది. విదేశాల్లో పరాయి సేనల వివరాలను బయటపెట్టాలంటూ మిత్రరాజ్యసమితిలో తీర్మానం పెట్టింది.

దీనిపై చర్చసందర్భములో ఈ సమస్య ప్రాధాన్యత దీనివల్ల ఆయా దేశాల వైఖరి స్పష్టమయింది.

తప్పించుకోడానికి బ్రిటన్ అమెరికాల ఎత్తు

ఈ ప్రతిపాదన బ్రిటన్, అమెరికాలకు పిడుగు మొత్తినట్లయింది. విదేశాల్లోని తమ సేనల వివరాలే కాకుండా, మిత్రరాజ్యసమితి సభ్యులందరూ, తమ స్వదేశాల్లోని సేనల వివరాలనుకూడా తెలపాలని అమెరికా ప్రతినిధి అన్నారు. ఈ సూచనను బ్రిటిష్ ప్రతినిధి అందుకొని, మరికొంచెం సాగదీశారు. అసలీసమస్య మిలిటరీ బలాల తగ్గింపు సమస్యలతో ముడిపడివుంది. కాబట్టి, అదీ ఇదీ కలిసి చర్చించాలన్నారు. ఇతర దేశాలపై తాము సాగిస్తున్న మిలిటరీ ఒత్తిడి విషయాన్ని ఈవిధంగా పడుకు పెట్టాలని ఈ రెండు దేశాలూ చూశాయి. ఆస్ట్రేలియా, కనడా, హాలెండు, మొదలయిన వీటి కీలుబొమ్మలు వీటిని బలపరిచాయి.

వీరి అసలుఉద్దేశాన్ని మాలొటావ్ మొన్న 26వ తేదీని ఈ విధంగా బయటపెట్టారు.

"స్వదేశాల్లోని సేనల వివరాలుకూడా తెలుపవలసిందని అమెరికా, బ్రిటనులు పట్టుబడుతున్నాయి. అన్ని దేశాల ఆయుధ బలాల వివరాలు మిత్రరాజ్యసమితికి ఇవ్వాలనే సోవియటు అభిప్రాయంకూడా. కాని, మిలిటరీబలాల తగ్గింపు సమస్యను చర్చించేటప్పుడే ఈవిషయాన్ని తీసుకోవాలని సోవియటు అనుకుంటూంది.

ఆయుధాల వివరాలు చెప్పడానికి బ్రిటన్ అమెరికాలు సిద్ధమా?

"కావివిదేశాల్లో పరాయి సేనలసమస్యతో ఇవిముడిపడి ఉందని కొందరివాదన. యీ దృష్టితోనే సోవియటు ప్రతిపాదన సంకుచితంగా ఉందనీ, దానిని విస్తృతం చేయాలనీ బ్రిటిష్ ప్రతినిధిఅన్నారు. ఈవాదననే అంగీకరించినట్లయితే, సేనల వివరాలేకాకుండా ఆయుధాల వివరాలుకూడా తెలుపవలసి వుంటుంది. అంటే. ఎగిరే బాంబులు, అటం బాంబుల వివరాలుకూడా చెప్పాలన్నమాట. బ్రిటన్ అమెరికాల ఉద్దేశం ఇదేనా? ఇలాంటి వివరాలన్నీకూడా తెలపాలంటేసోవియటుకు అభ్యంతరం ఏమీలేదు. కాని, ఆ వివరాలను మిలిటరీబలాల తగ్గింపు విషయం ఆలోచించేటప్పుడు తీసుకుంటే బాగుంటుంది.

"ఈవిషయాన్నికూడా కలుపుకోడానికి ఇప్పుడు ప్రతిపాదనను విస్తృతం చేయడం అంటే అసలు సమస్యను మూలత్రోయడం అవుతుంది. విదేశాల్లో పరాయి సేనల సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యతఉంది. మిలిటరీ బలాల తగ్గింపు సమస్యతో దీనిని ముడిపెట్టి, అనవసరంగా వాయిదా వేయడం తగదు."

మాలొటావ్ చెప్పినట్లు స్వదేశాల్లోని సేనల వివరాలేకాకుండా, ఆయుధాల వివరాలనుకూడా చెప్పడానికి అంగీకరించము అని బ్రిటిష్ ప్రతినిధి స్పష్టంగా చెప్పారు. పట్టి సేనలనుగురించే సవరణ పెట్టారు. ఫ్రాన్సు, పోలెండు, జెకోస్లోవేకియా, స్వీడన్, యుగోస్లావియా మొదలైన దేశాలన్నీ వ్యతిరేకించేసరికి, ఈసమస్యను మిలిటరీ బలాల తగ్గింపు సమస్యకు ముడిపెట్టాలనే ప్రయత్నం మానుకొన్నారు.

పరాయి సేనల పాలబడ్డ దేశాల వైఖరి

సామ్రాజ్యవాద ప్రభుత్వాల, వాటితొత్తుల వైఖరి ఇలాగుంది. కాని, పరాయి సేనల పాలబడ్డ దేశాల వైఖరి దానికి పూర్తిగా భిన్నంగావుంది. ఈసమస్య ప్రాధాన్యతను అవి గుర్తించాయి. ఉదాహరణకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నారు.

"మొన్నటి యుద్ధంలో ఇండియా సేనలు ఆఫ్రికాలో అనేక రంగాల్లోనూ, ఇటలీలోనూ ఇరాన్, ఇరాక్, గ్రీసు రంగాల్లోనూ పాల్గొన్నాయి. ఈ పడమటి రంగాల్లోనేగాక ఆసియా రంగాల్లోకూడా శత్రువును ఓడించడానికి తోడ్పడ్డాయి.

"యుద్ధం ముగిసింది. ఇండియా సేనల్లో అధికభాగం ఇంటికి వచ్చేసింది. కాని కొన్ని రంగాల్లో ఇండియా సేనలింకా వున్నాయి. అక్కడ ఈ సేనలను వుపయోగించడం భారత దేశంలో ఎవ్వరికీ ఇష్టంలేదు. స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న ఇండొనీషియా ప్రజలపై ఒత్తిడి తేవడానిక్కూడా ఇండియా సేనలను ఉపయోగించారు. దీనిని భారత ప్రజలందరూ ఖండించారు. ఇరాక్ లో కూడా ఇండియా సైన్యం కొంతవుంది.

"సోవియటు ప్రతిపాదన ప్రకారం అన్నిదేశాలూ సేనల వివరాలివ్వడం చాల లాభదాయకం. ఆయుధాల తగ్గింపును అమలు జరపడానికికూడా ఇది ఉపయోగపడుతుంది"

ఈజిప్టు ప్రతినిధి. బ్రిటిష్ సేనల పాలబడి తన దేశం ఎలా నలిగిపోతూందో మనసులో పెట్టుకొని, సోవియటు ప్రతిపాదనకు ఒక సవరణ సూచించారు. "మిత్రరాజ్య సమితి సభ్యుల్లో, ఒకరిసేనలు మరొకరి దేశంలో ఉన్నట్లయితే. వాటిని, ఏమాత్రం ఆలస్యం లేకుండా, వెంటనే ఉపసంహరించాలి." అని ఈ సవరణ.

ఈ సవరణ పెట్టిన వెంటనే బ్రిటన్, అమెరికాలు ఈజిప్టు ప్రతినిధిపై ఒత్తిడి తెచ్చారు. ఆ సవరణను ఉపసంహరించుకొనేలా చేశారు.

చివరకు ఓటింగు జరిగేముందు, చర్చ అంతటికి జవాబిస్తూ మాలొటావ్ యిలా అన్నారు.

తమతమ దేశాల్లో పరాయి సేనల ఉనికి వల్ల బాధపడుతూన్నవారు ఈ సమస్యపట్ల ఎంత శ్రద్ధ చూపుతున్నారో ఈ చర్చలో స్పష్టమయింది. వారికి ఈ సమస్య వట్టి చర్చనీయాంశం మాత్రమేకాదనీ, దైనందిన జీవితసమస్య అని ఈజిప్టు ప్రతినిధి రుజావు చేశారు.

"ఈ సమస్యపై ఎంత తొందరగా అంగీకారం కుదుర్చుకో గలిగితే అంత త్వరగా ఈజిప్టు ప్రతిపాదనలో వ్యక్తమయినప్రపంచ ప్రజా వాంఛను నెరవేర్చ గలుగుతాము. మిత్రరాజ్య సమితి ఉన్నతాశయాలు అంత జయప్రదం కాగలవు. చిన్న పెద్ద భేదం లేకుండా మిత్రరాజ్యసమితి దేశాలన్నిటి మధ్య, సరిసమానత్వము పరస్పర గౌరవము అనే ప్రాతిపదికపై పరస్పర విశ్వాసాన్ని నెలకొల్పగలము. ఈ కారణంచేతనే విదేశాల్లో పరాయి సేనల సమస్యను మూలత్రోయడానికి (మిగతా 19వ పేజీలో)

మిలటరీ బలాల తగ్గింపు శాంతిభద్రతలకు అవసరం

మిత్రరాజ్యసమితిలో మాలొటావ్

మిలిటరీబలాల తగ్గింపునుగురించి సోవియటు పెట్టిన ప్రతిపాదనపై 28న చర్చ ప్రారంభమయింది. మిత్రరాజ్యసమితి మిలిటరీకమిటీసభ్యులుహాజరయారు. మాలొటావ్ చర్చను ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

"రెండవ ప్రపంచయుద్ధ అనుభవాలు మన ముందున్నాయి. ఇకమీదట ఎన్నడూ ఇలాంటి యుద్ధాలు జరుగకుండా ఉండేలా తీవ్రచర్యలు తీసుకోవలసిన అవశ్యకతను ఆ అనుభవాలు వేనోళ్ల చాటుతున్నాయి.

శాంతిస్థాపనకు అవకాశం

"అనేకదేశాల ఆర్థిక వ్యవస్థను ఆ యుద్ధం పూర్తిగా శిథిలంచేసింది. బూడిద ప్రోగులయిన పట్టణాలను, పల్లెలను పునర్నిర్మించుకోడానికి వాటికెంతో వ్యవధికావాలి. అవి తమ సర్వశక్తులను ఆసమస్యపైనే కేంద్రీకరించవలసిఉంటుంది. సోవియటు ఈ స్థితిలోనే ఉంది. వీటిని తిరిగి కల్లోలపరచకుండా ఉండడానికి దురాక్రమణదారులెక్కడా తలెత్తకుండా చేయడం అవసరం. ఇందుకు మిత్రరాజ్య విజయం గొప్ప అవకాశాన్ని కలిగించింది.

"ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, అన్ని దేశాల్లోనూ మిలిటరీ బలాల తగ్గింపు అమలు జరుపగలిగితే సుస్థిరశాంతి, భద్రతలను నెలకొల్పిన వారమవుతాము. అన్ని దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సత్సంబంధాలను స్థాపించినవారమవుతాము.

"ఈనాడు కొన్ని దేశాలు ఆయుధ నిర్మాణము విపరీతంగా సాగిస్తున్నాయి. దీనిని అరికట్టాలి. మన చర్చ మిలిటరీ బడ్జెటులను తగ్గించడానిక్కూడా అవకాశం కలిగించాలి.

యుద్ధావసరాలు తీరిపోయాయి

"తన ప్రతిష్ఠను స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి, శాంతికాముక దేశాలన్నిటియొక్క శ్రేయస్సుకోసమూ అవసరమైనప్పుడు సోవియటు బ్రహ్మాండమైన సైన్యాన్ని నిర్మించింది. ఫాసిస్టు దురాక్రమణ దాడులపై చావుదెబ్బతీయడానికి ఈసేనను ఉపయోగించింది.

"ఫాసిస్టు శక్తులు ఓడిపోయాయి. శాంతి నెలకొంది. యుద్ధపరిస్థితులు మరిలేవు. సోవియటు తనసేనలను తగ్గించింది. అన్ని దేశాల మధ్య శాంతి, సద్భావాలను కాంక్షించి సోవియటు ఈ ప్రతిపాదన చేస్తూంది.

"మొట్టమొదటి విషయం.అన్ని దేశాలూ తమ సేనలను తగ్గించుకోవాలి. రెండవది నౌకా, విమానబలాలను తగ్గించుకోవాలి. ఈవిషయంలో కొన్ని దేశాలు (అమెరికా) శాంతి పరిస్థితులకు అవసరమైనదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ నౌకావిమానబలాలు కలిగివున్నాయి. ఈ దేశాలు సోవియటును అనుసరించి. తమ మిలిటరీ బలాలనుతగ్గించుకుంటే చాలబాగుంటుంది

అటంఆయుధాలను నిషేధించాలి

ఈ సమస్య సైనికులసంఖ్య, నావికుల సంఖ్యలకు చెందినది మాత్రమే కాదు. మిలిటరీ సాధనాలు యుద్ధవిరామాలకుకూడా చెందినవి. ఈసందర్భంలో అటం ఆయుధాల విషయం ప్రధానమయినది. అటం ఆయుధాల ఉత్పత్తిని, ప్రయోగాన్ని ఖచ్చితంగా నిషేధించాలని మా ప్రతిపాదన స్పష్టం చేస్తూంది.

"ఆయుధాల తగ్గింపు అటం ఆయుధాల నిషేధమూ అమలుజరుగుతున్నాయో లేదో చూడ్డానికి భద్రతాసంఘ ఆధ్వర్యాన ప్రత్యేక పరిశీలక సంఘాలను స్థాపించాలని సోవియటు సూచిస్తోంది. అటంశక్తిని మిలిటరీ అవసరాలకు ఉపయోగించకుండా చూడ్డానికి ఒక కంట్రోల్ కమిషన్ను ఏర్పరచాలి.

"విషవాయు ప్రయోగాన్ని లోగడ నిషేధించి ఉండకపోతే మొన్నటి యుద్ధంలో ఇంకెంత ఘోరాలు జరిగివుండేవో ఊహించండి. విషవాయు ప్రయోగాన్ని నిషేధించడం మంచిదయినప్పుడు, అటం ఆయుధాల ప్రయోగాన్ని నిషేధించడం కూడా మంచిదేనని అంగీకరించాలి," అని మాలొటావ్ అన్నారు.

ఇరాన్‌లో సుల్తానే ప్రజాతంత్ర విరుద్ధ చర్యలు

తెరవెనుక బ్రిటన్

ఇరాన్ లో అజర్ బైజాన్ రాష్ట్రం స్వపరిపాలనాధికారంకోసం పోరాడుతున్న రోజులవి. దేశంలోని ప్రజాతంత్ర పక్షాలన్నీ అజర్ బైజాన్ కోరికలు న్యాయమైనవని గుర్తించాయి. అప్పటి అభివృద్ధినిరోధక ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చాయి. ఆప్రభుత్వం కూలిపోయింది. అభివృద్ధికర నినాదాలతో సుల్తానే అధికారంలోకి వచ్చారు. అజర్ బైజాన్ ప్రజా సైన్యాన్ని, పోలీసు దళాన్ని కూడా గుర్తించి అవి అజర్ బైజాన్ లోనే పనిచేయడానికి అంగీకరించారు.

అంతేకాకుండా ఉత్తర ఇరాన్ లో సోవియటు - ఇరాన్ జాయింట్ స్టాక్ నూనె పరిశ్రమను స్థాపించడానిక్కూడా అంగీకరించారు. ఎన్నికల అనంతరం కొత్తగా ఏర్పడే పార్లమెంటు దీనికి అనుమతిఇవ్వగానే పరిశ్రమను స్థాపించవచ్చునన్నారు.

కాని, ఇటీవల జరిగిన ఘటనలను చూస్తే సుల్తానే ఈ పై ఎత్తులన్నీ, ఎన్నికల్లో విజయం సంపాదించడానికి, తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి సాధనాలుగా మాత్రమే ఉద్దేశించారని స్పష్టమవుతూంది.

పై ఒడంబడికలు కుదుర్చుకున్నతర్వాత సుల్తానే 'డెమాక్రటిక్ పార్టీ' అని ఒక పార్టీని స్థాపించారు, దానిచేత ప్రజాతంత్ర నినాదాలను పలికించారు. కాని, ఇరాన్ లోని 'టూడేపార్టీ' 'అజర్ బైజాన్ డెమాక్రటిక్ పార్టీ' ఖుర్ద్ ప్రజాపార్టీ మొదలైన నిజమైన ప్రజాతంత్ర పక్షాలన్నీ కలిసి దీనిని ప్రతిఘటించడానికి నిశ్చయించాయి. తానెంత ప్రజాతంత్ర బురఖా తొడిగినప్పటికీ ఎన్నికల్లో పరాజయం తప్పదని సుల్తానే గ్రహించారు.

బ్రిటన్ లౌక్యం

సరిగా ఇదె సమయంలో బ్రిటన్, దక్షిణ ఇరాన్ లో తన చేతికింద ఉన్న ఖుజిస్తాన్ కొండజాతులచేత తిరుగుబాటు నాటకం ఆడించింది.

బ్రిటిషు సామ్రాజ్యవాదులూ, ఇరాన్ లోని అభివృద్ధినిరోధకులూ దీనిని అవకాశంగాతీసుకొని సుల్తానేను తమ బుట్టలో వేసుకోడానికి పన్నాగం ప్రారంభించారు. ఉన్న అధికారం నిలబెట్టుకొనడం ఎలాగా అని చూస్తున్న సుల్తానేకు ఇదొక పెద్ద అండ దొరికినట్లయింది.

సుల్తానే అంతర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడు

అభివృద్ధి నిరోధకులు చెప్పినట్లు టూడే పార్టీవారిని మంత్రివర్గంలోనుంచి తొలగించారు. ఎన్నికలను తనిఖీచేయడానికి అనే మిషతో ఇంతవరకు అజర్ బైజాన్ సేనల కిందఉన్న ప్రాంతాల్లోకి తన సేనలను పంపుతున్నారు. అక్కడ ప్రజాపక్ష అనుచరులపై స్త్రీ శిశు భేదం లేకుండా దారుణమైన హత్యాకాండ సాగిస్తున్నారు. ఇదంతా ఇరాన్ లోని బ్రిటిష్‌రాయబారి సలహాపైనే జరుగుతూంది.

ఇప్పుడు అజర్ బైజాన్ లోకే తన సేనలను పంపుతానంటున్నారు. తన సేనలకు అడ్డు తగిలితే అజర్ బైజాన్ లో జరిగే ఎన్నికలను గుర్తించనని 29వ తేదీని ఒక ప్రకటన చేశారు. అంతేకాకుండా తన సేనలను అడ్డగిస్తే అంతర్యుద్ధానికైనా సిద్ధపడతానని అజర్ బైజాన్ గవర్నరుకు తంతిపంపారు.

కాని, స్వపరిపాలన హక్కును సాధించిన అజర్ బైజాన్ ఈ బెదిరింపులకు జడిసిపోదు. లోగడ సుల్తానే చేసిన వాగ్దానాలన్నీ వట్టి బూటకమని తేలిపోయిందని అజర్ బైజాన్ గవర్నరు జాఫర్ ప్రకటన చేశారు. కాబట్టి టెహరాన్ ప్రభుత్వంతో జరిగిన ఒడంబడికలకు అజర్ బైజాన్ కట్టుబడి ఉండనక్కర లేదని ప్రకటించారు. టెహరాన్ సేనలు అజర్ బైజాన్ లో అడుగుపెట్టడానికి హక్కు లేదని స్పష్టం చేశారు. ఖుర్దిస్తాన్ నాయకులు కూడా ఇదేవైఖరి అవలంబించారు.

సోవియటుకు లేని, అమెరికా సౌకర్యాలు

సోవియటుపట్లకూడా సుల్తానే వైఖరి పూర్తిగా మార్చుకొన్నారు. ఇరాన్ లో తన సేనల అజమాయిషీ కింద ఎన్నికలు జరుగవలసిందే అని. ఆ ఎన్నికల అనంతరం ఏర్పడిన పార్లమెంటు ఆమోదిస్తేనే సోవియటు నూనె పరిశ్రమకు సౌకర్యాలు కలిగించడం జరుగుతుందనీ సుల్తానే మొన్న సోవియటు రాయబారితో చెప్పారు.

సోవియటు రాయబారితో ఇలా అన్న సుల్తానే, అమెరికావారు దక్షిణ ఇరాన్ లో నూనె పరిశ్రమలను స్థాపించుకోడానికి ఏలాంటి అభ్యంతరం చెప్పకుండా అనుమతి ఇచ్చారు.

(17వ పేజీ తరువాయి) చైనా కమ్యూనిస్టులు మొట్టమొదట చైనావారు అన్నది నిజంకాదా? అభ్యుదయకాముకులయిన వారితో, కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాన్ని సాగించుట లేదా? ఈ ప్రశ్నకు సమాధానం అవును అని వేరే చెప్పనక్కరలేదు. ఇది అందరికీ స్పష్టమైన విషయమే. సన్-యెట్-సేన్ బ్రతికి ఉంటే, కమ్యూనిస్టుల శక్తి సామర్థ్యాలను గుర్తించి వారితో సహకరించేవాడు ప్రభుత్వంలో ఉచిత స్థానం వారికి ఇచ్చేవాడు. అభ్యుదయ కాముక వ్యక్తులందరి అభిప్రాయమూ ఇదే ఇదిన్యాయమూ సహజంకూడా.

ఈ అభ్యుదయ శక్తుల అభిప్రాయాన్ని కొమిన్‌టాంగు అనుసరించి వున్నట్లయితే చైనాలో అమెరికాసేనలు కొమిన్‌టాంగు పాలసీని నిర్ణయించుతూండిపోయినట్లయితే చైనాలో అంతర్యుద్ధం ఉండేదికాదు. చైనా ప్రజలకు అవసరమయిన శాంతి, నిజమైన ప్రజాతంత్ర పునరుజ్జీవనమూ, ఏర్పడి వుండేది. — ('టాస్' నుండి)

(18వ పేజీ తరువాయి) వీల్లేదు. ఈ సమస్యను గుర్తించి ఈజిప్టుప్రతినిధిసూచించినట్లు తగిన చర్య తీసుకుంటే మిత్రరాజ్యసమితి నిర్ణయాలు వట్టిమాటలు మాత్రమే కావను నమ్మకం ప్రజల్లో కలుగుతుంది. చిన్న రాజ్యాలపట్ల పెద్దరాజ్యాల గౌరవభావం నిజంగానే పెరుగుతూందనే విశ్వాసం కల్గుతుంది"

తరువాత వోటింగులో స్వదేశ సేనల వివరాలుకూడా తెలపాలన్న బ్రిటిషు ప్రతిపాదన సంఖ్యాబలంతో నెగ్గింది. డిసెంబరు 15 నాటికే ఈ వివరాలన్నీ తెలపాలని అమెరికా పెట్టిన సవరణకూడా నెగ్గింది. ఈరెండు సవరణలతో మాలొటావ్ తీర్మానం ఆమోదింపబడింది. మిలిటరీ బలాల తగ్గింపు సమస్యతో పూర్తిగా ముడిపెట్టి దీనిని మూలత్రోయాలని చూచిన సామ్రాజ్యవాదుల పన్నాగం భగ్నమయింది.

ఈజిప్టు స్వాతంత్ర్యానికి సిద్కీ-పాషా ద్రోహం

ప్రతిఘటిస్తూ ప్రజల పోరాటం

ఈజిప్టులో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తాబేదార్లకు, స్వాతంత్ర్యకాముకులకు మధ్య తీవ్రపోరాటం సాగుతూంది.

ఇటీవల జరిగిన ఈజిప్టు - బ్రిటన్ రాయబారాల్లో ఒక ముసాయిదా ఒడంబడిక తయారయింది. ఈజిప్టు కేదో స్వాతంత్ర్యం ఇచ్చేస్తున్నట్లు నటిస్తూ, నిజానికి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలనే దృష్టితో బ్రిటిష్ ప్రభుత్వం తయారుచేసిన ముసాయిదా ఇది. ఈజిప్టు సరిహద్దుదేశాలలో (అంటే, ఈజిప్టు ప్రక్కను, బ్రిటన్ అధీనంలోఉన్న ఏ ఇతర దేశంలోనైనా సరేనన్నమాట) యుద్ధప్రమాదం కలిగినప్పుడుగాని, యుద్ధం వచ్చినప్పుడుగాని, భద్రతాసంఘం కలిగించుకొనేలోగానే తగుచర్యలు తీసుకోడానికి బ్రిటన్, ఈజిప్టులు రెండూ అంగీకరించాలని ఈ ముసాయిదాలో ఒక ముఖ్యషరతు.

ఈ షరతును అంగీకరింపజాలమని బ్రిటన్ తో రాయబారాలు జరుపుతూన్న ఈజిప్టు రాయబారవర్గంలోని 12 మందిలో ఏడుగురు ఖచ్చితంగా తెలిపారు. ఈజిప్టు తిరిగి బ్రిటిష్ మిలిటరీ కేంద్రంకావడానికి ఇది దారితీస్తుందని వీరు వివరించారు. ఈజిప్టును బ్రిటన్ పూర్తిగా ఖాళీచేయాలనీ, అందుకు బ్రిటన్ అంటున్నట్లు మూడేళ్ళ వ్యవధి అనవసరమనీ వీరు తెలిపారు. అంతేకాదు, సూడాన్ను ఈజిప్టులో కలపాలని ఈజిప్టు ప్రజలు కోరుతున్నారు. కాని తమకిందనే ఉంచుకోవాలని బ్రిటన్ ఉద్దేశం. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బంటు సిద్కీ-పాషా సూడాన్ మాకు అక్కరలేదని బ్రిటన్ కు హామీఇచ్చారు. ఈ చర్యనుకూడా పై ఏడుగురూ ఖండించారు.

రాయబారవర్గంలోఅధికసంఖ్యాకులు ఇలా ఎదురుతిరిగేసరికి ఈజిప్టు రాయబారవర్గాన్ని రద్దుచేశాడు. బ్రిటన్ తో రాయబారాలు సాగించడానికీ ఒడంబడికపై సంతకం చేయించడానికీ, పార్లమెంటు సభలో తన అనుకూలురచేత సిద్కీ-పాషాకు సర్వాధికారాలు ఇప్పించారు. ఈ సందర్భంలో 62 మంది ప్రతిపక్షసభ్యులు సభను విడిచి వెళ్ళిపోయారు. ఈ ఒడంబడికపై సంతకం చేయకపోతే, ఈజిప్టు సోవియటు ప్రాబల్యం కిందికి పోకుండా ఆపగల రక్షణ లేకుండా పోతుందని సిద్కీ-పాషా ప్రచారంచేస్తున్నాడు సోవియటును, కమ్యూనిజాన్ని పెనుభూతాలుగా చూపి, బెదిరించి ఈజిప్టును బ్రిటన్ పాదాలకింద శాశ్వతంగా పడవేయజూస్తున్నాడు.

స్వాతంత్ర్య వాంఛా ప్రదర్శన విద్యార్థుల దీక్ష

కాని. స్వాతంత్ర్య కాముకులయినఈజిప్టు ప్రజలు సిద్కీ-పాషా ద్రోహాన్ని సహించక నిరాకరిస్తున్నారు. ముఖ్యంగా ఈజిప్టు విద్యార్థులు ఈస్వాతంత్ర్యపోరాటానికి అగ్రదళంగా నిలబడ్డారు. బ్రిటన్ తో రాయబారాలు తెంచుకోవలసిందనీ, పూర్తి స్వాతంత్ర్యాన్ని సాధించాలనీ వీరి ముఖ్యనినాదాలు.

ఇప్పటికీ, వారం పదిరోజుల నుండి ఈజిప్టు విద్యార్థులు స్వాతంత్ర్య ప్రదర్శనలు చేస్తున్నారు. సిద్కీ-పాషా మొదట తన పోలీసు బలంతో ఈ ప్రదర్శనలను అణచివేయగలననుకున్నాడు. విద్యార్థులు పోలీసులపై ఎదురుదెబ్బ తీశారు. అనేక ఘర్షణల్లో విద్యార్థులు, పోలీసులు చాలమంది గాయపడ్డారు. పోలీసులు టియర్‌గ్యాస్ బాంబులను కూడా విద్యార్థులపై ప్రయోగించారు. ప్రదర్శనల్లో ప్రముఖులను అరెస్టుచేశారు.

ఎంతచేసినా విద్యార్థులు చలించలేదు. ఈజిప్టు ప్రజాద్రోహి సిద్కీ-పాషా, ఈ ప్రదర్శనలపైకి చివరకు తన సైనికదళాలను ఉసికొల్పాడు. కానిస్వాతంత్ర్యవాంఛాప్రదర్శనలు వెల్లువలుగాసాగుతున్నాయి కైరో యూనివర్సిటీ అధికారులు కూడా ఈ ప్రదర్శనం పట్ల సానుభూతి సూచకంగా తమ పదవులకు రాజీనామా నిచ్చి, ప్రదర్శనల్లో చేరుతున్నారు. అలెగ్జాండ్రియాలో కూడా తీవ్ర ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇది చూచి సిద్కీ-పాషా కైరో, అలెగ్జాండ్రియాల్లోని యూనివర్సిటీలను మూసివేయించారు.

దేశవ్యాపిత సమ్మెకు వాఫ్డ్‌పార్టీ పిలుపు

ఈజిప్టులో ప్రప్రధాన జాతీయపక్షమయిన వాఫ్డ్‌పార్టీ ఈ పోరాటాన్ని సరికొత్త స్థాయికి తీసుకుపో నిశ్చయించింది. సిద్కీ-పాషా ద్రోహాన్ని ఖండిస్తూ దేశవ్యాపిత సమ్మెకు త్వరలోనే పిలుపునిస్తాము. సిద్ధంగా ఉండమని ఈజిప్టుప్రజలకు ఒక సందేశమిచ్చింది. తగిన ఏర్పాట్లు చేయడానికి అన్ని రాష్ట్రాలకు నాయకులు వెళ్ళారు. అంతేకాకుండా, బ్రిటిష్ ముసాయిదా ఒడంబడికను ఈజిప్టుపై రుద్దకుండా విజ్ఞప్తి చేయడానికి వాఫ్డ్ నాయకులు నిశ్చయించారు.

ఈజిప్టులో బ్రిటన్ ప్రవర్తన శాంతికాముకులకు ఆందోళన కలిగిస్తున్నదని ఇజ్వెస్తియా


ఈజిప్టులో బ్రిటన్ అనుసరిస్తున్న విధానాన్ని బట్టబయలుచేస్తూ 'ఇజ్వెస్తియా' పత్రిక ఒక వ్యాసం ప్రకటించింది. ఈ విధానం పడమటిఆసియా దేశాలన్నిటిలోను తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది.

"ఒకవైపు తమ సేనలు నిష్క్రమిస్తున్నాయంటూనే బ్రిటన్ ఈజిప్టులో తన సైనిక బలాన్ని రెండులక్షలకు పెంచింది. మిలిటరీ కీలకస్థానాల్లో బ్రిటిష్‌వారు జర్మన్ యుద్ధఖైదీలచేత కోటలను, బారికేడ్లను కట్టిస్తున్నారు. సూయజ్ కాలువవద్ద కొత్త మిలిటరీ ప్రధాన కార్యాలయాలను నిర్మిస్తున్నారు.

"బ్రిటన్ లాగానే ఈజిప్టు మిత్రరాజ్యసమితి సభ్యులు అయినా, ఈజిప్టు స్వాతంత్ర్యాన్ని గురించి బ్రిటన్ రాయబారాలు జరుపుతూందట. ఈ సంప్రతింపుల్లో సరిసమానహోదా ఏకోశానా లేదన్నది ఈజిప్టు ప్రజలు గుర్తించారు. బ్రిటిష్ లేబరు ప్రభుత్వం అంటున్న మాటలకూ, చేస్తున్న చేష్టలకూ ఎక్కడా సామ్యంలేదని ఈజిప్టు పత్రికలు ఖండిస్తున్నాయి.

"బ్రిటిష్ ప్రభుత్వ ప్రవర్తన శాంతికాముకులకు ఆందోళన కలిగిస్తున్నదంటే సహజమే" అని ఈ వ్యాసం తెలిపింది.

ప్రకాశంగారి 5 గజాల బట్టలరేషన్ అమలు జరుగుతే—



★

గంపలగూడెం తూర్పువంటి ఎస్టేటులో ఎదురోపాము రైతుల భూమిని
జమీందారు ఆక్రమించుకోడానికి బనాయించిన కేసుసందర్భంలో
కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు
(ఎమ్. ఎల్. ఎ.)
రైతులతో సంప్రదిస్తున్నదృశ్యము

★





★

మోదుకూరు గ్రామ (తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా) రైతుకూలీలు కమ్యూనిస్టుపార్టీనిధికి వరికోతలు కోస్తున్న దృశ్యం.

★

Edited. Printed & Published
by Katragadda Rajagopalrao
at the Prajasakti Press,
Mogalrajapuram, Bezwada.
Consulting Editor :
M. Chandrasekhar Rao

END OF ISSUE